Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 89 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ ఆదివారం 30-3-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

# మయన్మార్ లో భూవిలయంలో 1600 మృతులు

-కూలిన భవనాల శిథిలాల్లో నుంచి మరిన్ని మృతదేహాల వెలికితీత

-3408 మంది గాయపడినట్లు సైనిక ప్రభుత్వం వెల్లడి

-ఇంకా జాడ తెలియని 30 మంది



బ్యాంకాక్: మయన్మార్‌లో 7.7 తీవ్రతతో సంభవించిన శక్తిమంతమైన భూకంపంలో మృతుల సంఖ్య శనివారం వెయ్యి దాటింది. దేశంలోని రెండవ పెద్ద నగరం మాండలే సమీపంలో భూకంపం సంభవించినప్పుడు కుప్పకూలిన పెక్కు భవనాల శిథిలాల్లో నుంచి మరిన్ని మృతదేహాలను వెలికితీశారు. 1600 మంది మృతి చెందారని, మరి 3408 మంది గాయపడ్డారని, మరి 30 మంది వ్యక్తుల జాడ ఇంకా తెలియరాలేదని దేశంలోని మిలిటరీ సారథ్యంలోని ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలియజేసింది. మృతుల సంఖ్య ఇంకా పెరగవచ్చునని, 'సమగ్ర వివరాలను ఇప్పటికీ సేకరిస్తున్నాం' అని ప్రభుత్వం ఆ ప్రకటనలో తెలిపింది. ఒకప్పుడు బర్మా అయిన మయన్మార్‌లో సుదీర్ఘ కాలంగా, రక్తపాతంతో కూడిన అంతర్యుద్ధం సాగుతోంది.ఆ యుద్ధం ఇప్పటికే భారీ ఎత్తున మానవతావాద సంక్షోభానికి దారి తీసింది. దేశవ్యాప్తంగా ప్రయాణం సంక్లిష్టంగా, ప్రమాదకరంగా మారుతోంది. దీనితో సహాయ కార్యక్రమాల నిర్వహణ కష్టంగా ఉన్నది. మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం ఉంది. భూకంపం శుక్రవారం మధ్యాహ్నం సంభవించింది. భూకంపం ప్రధాన కేంద్రం మాండలేకు దూరంలో లేదు. ఆతరువాత 6.4 తీవ్రతతో భూకంపంతో సహా పలు భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. అనేక ప్రాంతాల్లో భవనాలు నేలమట్టం అయ్యాయి. రోడ్లు దెబ్బ తిన్నాయి. వంతెనలు కూలిపోయాయి. ఒక డ్యామ్ పేలిపోయింది. రాజధాని నేపిదాలో దెబ్బ తిన్న రోడ్ల మరమ్మతు పనుల్లో సిబ్బంది శనివారం నిమగ్నమయ్యారు. నగరంలో అధిక భాగంలో విద్యుత్, ఫోన్, ఇంటర్నెట్ సర్వీసులు ఇంకా పునరుద్ధరణ కాలేదు. భూకంపం అనేక భవనాలను నేలమట్టం చేసింది. వాటిలో ప్రభుత్వ ఉద్యోగుల నివసిస్తున్న పలు ఇళ్లు కూడా ఉన్నాయి.

అయితే, నగరంలో ఒక సెక్షన్‌ను అధికారులు శనివారం ఇతరులకు అందుబాటులో లేకుండా చేశారు.పొరుగున ఉన్న థాయిలాండ్‌లో భూకంపం సుమారు కోటి 70 లక్షల జనాభా గల గ్రేటర్ బ్యాంకాక్ ప్రాంతాన్ని, దేశంలోని ఇతర ప్రాంతాలను కుదిపివేసింది. ఇంత వరకు ఆరు మృతదేహాలు లభ్యమయ్యాయని, 26 మంది గాయపడ్డారని, 47 మంది జాడ ఇంకా తెలియరాలేదని, వారిలో చాలా మంది రాజధానిలోని పాపులర్ చతుచాక్ మార్కెట్ సమీపంలోని ఒక నిర్మాణ ప్రదేశం నుంచి గల్లంతయ్యారని బ్యాంకాక్ నగర అధికారులు వెల్లడించారు. టన్నుల కొద్దీ శిథిలాల తరలింపు కోసం శనివారం మరిన్ని భారీ యంత్రాలను తీసుకువచ్చారు. అయితే జాడ తెలియకుండాపోయినవారిపై కుటుంబ సభ్యులు, మిత్రుల్లో ఆశలు సన్నగిల్లుతున్నాయి. 'వారు బతికి బయటపడాలని ప్రార్థిస్తున్నాను.

కానీ నేను ఇక్కడికి వచ్చి. శిథిలాల కుప్పలు చూసినప్పుడు వారు ఎలా ఉండవచ్చు? ఏ మూల ఉన్నారు? వారు ఇంకా సజీవంగా ఉన్నారా? అని అనిపిస్తోంది. మొత్తం ఆరుగురూ సజీవంగా ఉండాలని ఇప్పటికీ ప్రార్థిస్తున్నాను' అని 45 ఏళ్ల నరుమో తోంగ్లెక్ విలపిస్తూ చెప్పింది. మయన్మార్‌కు చెందిన తన భాగస్వామి, ఆ ప్రదేశంలో పని చేసిన ఐదుగురు స్నేహితుల గురించిన వార్త కోసం ఆమె నిరీక్షిస్తోంది. భూకంపానికి దాదాపు ఒక గంట ముందు ఒక ఫోన్ కాల్ వచ్చినప్పటి నుంచి తన కుమార్తె కన్లయానీ నుంచి తాను ఏమీ వినలేదని వేన్‌ఫెట్ పాంటా తెలిపారు. కన్లయానీ శుక్రవారం ఆ భవనంపై ఎత్తులో పని చేస్తూ ఉందని ఆమెతో ఒక స్నేహితురాలు చెప్పింది. 'నా కుమార్తె క్షేమంగా ఉండాలని, ఆమె బతికి బయటపడాలని,ఆమె ఆసుపత్రిలో ఉందని

మిగతా 2లో



# నెత్తురోడిన బస్తర్

సుక్మా, బీజాపూర్ జిల్లాల్లో రెండు భారీ ఎన్‌కౌంటర్లు, 18 మంది మావోయిస్టుల మృతి

-మృతుల్లో 11 మంది మహిళా మావోయిస్టులు, ఇద్దరు జవాన్లకు గాయాలు

-మావోలు నదిలో అమర్చిన ఐఈడి బాంబు పేలుడు ఘటన, ఒక మహిళ మృతి, మరొక మహిళకు తీవ్ర గాయాలు

-వచ్చే ఏడాది మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలిస్తాం, ఎక్స్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా

చర్ల: చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బస్తర్ ప్రాంతం వరుస ఎదురుకాల్పులతో నెత్తురోడింది. సుక్మా, దంతేవాడ జిల్లాల సరిహద్దులోని ఉపంపల్లి అడవుల్లో శనివారం ఉదయం జరిగిన భారీ ఎదురుకాల్పుల్లో 16 మంది మావోయిస్టు లు మృతి చెందారు. ఇద్దరు జవాన్లు గాయపడ్డా రు. మృతి చెందిన వారిలో 11 మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. సుక్మా జిల్లా అడవుల్లో భారీ ఎత్తున మావోయిస్టులు ఉన్నారని నిఘా వర్గాల పక్కా సమాచారంతో డిఆర్‌జి, సిఆర్‌పిఎఫ్ సంయుక్త బృందాలను అటవీ ప్రాంతాలకు ఆపరేషన్ కోసం పంపించారు. ఈ క్రమంలో ఉపంపల్లి అడవుల్లో ఉదయం 8 గంటల నుంచి బలగాలు, మావోయిస్టుల మధ్య బీకర ఎదురుకాల్పులు జరిగాయి.ఈ కాల్పుల అనంతరం సె ర్చింగ్ ఆపరేషన్ నిర్వహించగా

మిగతా 2లో

# భూములు కోల్పోయిన వారికి ఇంటికి రెండు ఉద్యోగాలు



మీ కుటుంబంలో ఉద్యోగాలు ఇచ్చి మీ కళ్లల్లో ఆనందం చూడాలన్నదే నా తాపత్రయం

పరిశ్రమలు మన దగ్గర లేకపోవడం వల్లే మన ప్రాంత ప్రజలు వలసలు వెళుతున్నారు

వచ్చే ఐదేళ్లలో మరో రూ. పదివేల కోట్లతో కొడంగల్‌ను అద్దంలా తీర్చిదిద్దుతా

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ జిల్లా సన్నాహక సమావేశంలో సిఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: భూములు కోల్పోయిన వారి కుటుంబాలకు అక్కడ ఏర్పాటు చేసే కంపెనీల్లో ఇంటికి రెండు ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తనదని పరిశ్రమలు మన దగ్గర లేకపోవడం వల్లే మన

మిగతా 2లో



# హిమాచల్‌లో విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం

-హిమాచల్‌ప్రదేశ్‌తో ఒప్పందం కుదుర్చుకున్న రాష్ట్ర ప్రభుత్వం

-22 జల విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి సంసిద్ధత

-హిమాచల్ సిఎం సుఖ్విందర్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి సమక్షంలో ఒప్పందం

మిగతా 2లో







తీపి చేదు కలిసిందే జీవితం
కష్టం సుఖం తెలిసిందే
జీవితం మీ జీవితంలో ఈ
ఉగాది ఆనందోత్సాహాల
పోయిస్తుందని
మనస్ఫూర్తిగా కోరుకుంటూ
మీకు మీ కుటుంబ సభ్యులకు శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉగాది
శుభాకాంక్షలు
మీ సత్యమేవ జయతే మేనేజింగ్ డైరెక్టర్ అండ్ ఎడిటర్ జె.భాస్కర్

# పార్లమెంట్‌లో చర్చలను అడ్డుకుంటున్న కేంద్రం



వయనాడ్ (కేరళ) : కేంద్రం పార్లమెంట్‌లో ప్రజాస్వామ్య ప్రక్రియను కించపరుస్తున్నదని, సరైన చర్చలను అడ్డుకుంటున్నదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా శనివారం ఆరోపించారు. ప్రియాంక గాంధీ వయనాడ్‌లో విలేకరులతో మాట్లాడుతూ, ఏవిధంగానైనా చర్చలను నివారించడమే కేంద్ర ప్రభుత్వ దృక్పథం అని, అందుకు అది వివిధ వ్యూహాలు అనుసరిస్తోందని విమర్శించారు. 'గత కొన్ని పార్లమెంట్ సెషన్లలో నేను గమనించిన వారి విధానం ఏమిటంటే ప్రతిపక్ష నిరసన వ్యక్తం చేయబోతున్నదని వారు భావించిన ఏదైనా అంశాన్ని రేకెత్తించడం ద్వారా, ప్రతిపక్ష నాయకుడని మాట్లాడినివ్వకపోవడం ద్వారా ఏవిధంగానైనా చర్చలను నిరోధించడం' అని ఆమె ఆరోపించారు.పార్లమెంట్‌లో ప్రజాస్వామ్య ప్రక్రియ సమర్థంగా పని చేయకుండా కేంద్రర అడ్డుకుంటున్నదని కూడా ప్రియాంక ఆరోపించారు.

# పిడుగుపాటు మృతుల కుటుంబాలకు రూ. 6 లక్షలు



హైదరాబాద్: రాష్ట్రంలోని వివిధ జిల్లాలో గత ఐదేళ్లలో పిడుగుపాటు, అగ్నిప్రమాదాల కారణంగా మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని విడుదల చేసింది. ఈ మేరకు ఆయా జిల్లా కలెక్టర్లకు సమాచారం పంపించి బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సాయం అందేలా విపత్తు నిర్వహణ విభాగం ఆదేశాలు జారీ చేసింది. పిడుగు పాటుతో మృతి చెందిన ఒక్కో కుటుంబానికి ఆరు లక్షల రూపాయల చొప్పున అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు నాలుగు లక్షల చొప్పున నష్టపరిహారం అందిస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.బాధిత కుటుంబాలకు ఈ పరిహారం త్వరితగతిన అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆరుగురికి, నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఆరుగురికి, కొమరం భీం జిల్లాలో నలుగురికి, హనుమకొండ జిల్లాలో ముగ్గురికి, నారా యణపేట్, జోగులాంబ, మహబూబాబాద్, మెదక్ జిల్లాలో ఇద్దరికి, రాజన్న సిరిసిల్ల జిల్లా, జనగాం, యాదాద్రి, పెద్దపల్లి, వరంగల్ , ఆదిలాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్గొండ, కామారెడ్డి, నిర్మల్ , సూర్యాపేట జిల్లాలో ఒక్కొక్కరికి ఈ నష్టపరిహారం మంజూరయ్యిందని ఆయన తెలిపారు.

# మయన్మార్ లో భూవిలయంలో 1600 మృతులు

ప్రార్థిస్తున్నాను' అని ఆమె తెలిపింది. కన్లయానీ తండ్రి ఆమె పక్కనే కూర్చుని ఉన్నారు. దేశంలోని చాలా ప్రావిన్స్‌లలో భూకంపం, తదనంతర ప్రకంపనల ప్రభావం కనిపించిందని థాయి అధికారులు తెలిపారు. ఉత్తరాన అనేక ప్రదేశాల్లో నివాస భవనాలు, ఆసుపత్రులు, చియాంగ్ మైతో సహా ఆలయాలు దెబ్బ తిన్నట్లు సమాచారం వచ్చింది. అయితే, మృతుల గురించిన సమాచారం బ్యాంకాక్ నుంచే వచ్చింది.

మయన్మార్ మిలిటరీకి ఆయుధాలు సరఫరా చేసిన అతిపెద్ద దేశాలు చైనా, రష్యా. ఆ రెండు దేశాలు మానవతావాద సహాయంతో ముందుకు వచ్చిన దేశాల్లో ముందు ఉన్నాయి. వైద్య కిట్లు, జనరేటర్లతో పాటు 135 మందికి పైగా రక్షక, సహాయక సిబ్బందిని, నిపుణులను తాను పంపినట్లు చైనా వెల్లడించింది. తాను 120 రక్షక, సహాయక సిబ్బందిని, సప్లయిలను పంపినట్లు రష్యా అత్యవసర మంత్రిత్వశాఖ తెలియజేసింది. భారత్ కూడా అన్వేషక, సహాయక బృందాన్ని, వైద్య బృందాన్ని పంపింది. తాము ఆదివారం 50 మందిని పంపుతామని మలేషియా తెలిపింది. కాగా, అంతర్జాతీయ సంస్థల ద్వారా తాను 2 మిలియన్ డాలర్ల విలువ చేస్తే మానవతావాద సహాయం అందజేస్తానని దక్షిణ కొరియా ప్రకటించగా, యుఎన్ సహాయ కార్యక్రమాలు ప్రారంభించేందుకు 5 మిలియన్ డాలర్లు కేటాయించింది. యుఎస్ సహాయం అందజేయబోతున్నదని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం వెల్లడించారు. అయితే, విదేశాలకు సాయంలో ట్రంప్ ప్రభుత్వం బాగా కోతలు పెట్టిన దృష్ట్యా ఆయన హామీ గురించి కొందరు నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు.

న్యూఢిల్లీ: ప్రధాని మోడీ శనివారం మయన్మార్ మిలిటరీ ప్రభుత్వాధినేత మిన్ ఆంగ్ హ్లాయింగ్‌తో మాట్లాడారు. మయన్మార్‌లో భారీ భూకంపం కలిగించిన విపత్తును అధిగమించడంలో ఆ దేశం పట్ల భారత్ సంఘీభావంతో ఉన్నదని తెలియజేశారు. 'మయన్మార్ సీనియర్ జనరల్ మిన్ ఆంగ్ హ్లాయింగ్‌తో మాట్లాడాను. బీ భత్సకర భూకంపం వల్ల ప్రాణాలు కోల్పోయిన వారి పట్ల మా ప్రగాఢ సంతాపం తెలియజేశాను. సన్నిహిత మిత్రదేశంగా, పొరుగు దేశంగా భారత్ ఈ సంక్లిష్ట సమయంలో మయన్మార్ ప్రజల పట్ల సంఘీభావం వ్య క్తం చేస్తోంది' అని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. 'ఆపరేషన్ బ్రహ్మ' పథకంలో భాగంగా బాధిత ప్రాంతాలకు భారత్ విపత్తు సహాయ వస్తువులు, మానవతావాద సహాయం, అన్వేషక, సహాయ బృందాలను పంపుతోంది' అని మోడీ తెలిపారు. ఆ పథకం కింద మయన్మార్‌కు 15 టన్నుల సహాయ వస్తువులను ఇప్పటికే పంపడమైంది.

భూకంప మృతుల్లో భారతీయులెవరూ లేరు: కేంద్రం

మయన్మార్ భూకంప విలయంలో ఇప్పటికే మృతుల సంఖ్య వెయ్యి దాటినట్టు మయన్మార్ ప్రభుత్వం వెల్లడించింది. గాయపడిన వారి సంఖ్య 2 వేలకు పైగా ఉన్నట్టు పేర్కొంది. అయితే ఇప్పటివరకు మృతుల్లో భారతీయులు ఎవరూ లేరని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. మయన్మార్‌కు అత్యవసర సామగ్రి, సహాయక సిబ్బందిని పంపిస్తున్నట్టు తెలిపింది.

# నెత్తురోడిన బస్తర్

16 మంది మా వోయిస్టుల మృతదేహాలను భద్రత బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఆ ప్రాంతం నుంచి ఏకే 47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, 303 రైఫిళ్లతో పాటు డిజైన్ లాంచ, బిజిఎల్ లాంచర్లు, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నా యి. ఈ ఎదురుకాల్పుల్లో ఎస్‌జెడ్‌సి (స్పెషల్ జోనల్ కమిటీ) సభ్యుడు జగదీశ్ అలియాస్ బుద్ర హతమయ్యాడు. ఇతని తలపై రూ.25 లక్ష లు రివార్డు ఉన్నట్లు ఎస్‌పి కిరణ్ చవాన్ వెల్లడించారు. మృతదేహాలను 10 కిలోమీటర్ల మేర భద్ర త బలగాలు మోసుకొచ్చాయి.

ఎదురుకాల్పుల ఘటనను బస్తర్ ఐజి సుందర్ రాజ్ పి ధృవీకరించారు. ఇదిలావుండగా, బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందగా ఇద్దరు జవాన్లకు గాయాలయ్యాయి. సంఘటన స్థలం నుంచి స్వాధీనం చేసుకున్న మావోయిస్టు మృతదేహాలను గుర్తించే ప్రక్రియ కొనసాగుతున్నట్లు దంతేవాడ డిఐజి కమలోచన్ కశ్యప్ వెల్లడించారు. కాగా, సుక్మా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఎక్స్‌లో ట్వీట్ చేశారు. వచ్చే యేడాది మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలిస్తామని పునరుద్ఘాటించారు.

భైరంగఢ్ పోలీస్ స్టేషన్ పరిధి, ఉసుపరి గ్రామంలోని నదిలో ఐఇడి భద్రాతా బలగాలను లక్ష్యం గా మావోయిస్టులు అమర్చిన బాంబు పేలిన ఘటనలో గ్రామానికి చెందిన ఒక మహిళ మృతి చెందగా, మరొకరికి తీవ్రంగా గాయాలయ్యాయి. క్షతగాత్రురాలిని చికిత్స కోసం భైరంగఢ్ తరలించారు.

# హిమాచల్‌లో విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం

హైదరాబాద్: ఇతర రాష్ట్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటుతో తెలంగాణ రాష్ట్రం కొత్త చరిత్ర సృష్టించింది. బిల్ ఓన్ ఆపరేట్ ట్రాన్స్ ఫర్ విధానంలో ఉత్తర భారత దేశంలోని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో 22 జల విద్యుత్ ప్రా జెక్టల నిర్మాణానికి సిద్ధమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం సిమ్లాలో తెలంగాణ ప్రభు త్వం, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుక్కు, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో ఈ అవగాహన ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ విద్యుత్ సంస్థలు, హిమాచల్ ప్రదేశ్ లోని రెండు ప్రధాన హైడ్రో పవర్ ప్రాజెక్టులైన సెలి (400 మెగావాట్లు) మియార్ (120 మెగావాట్లు) అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా పొందే విద్యుత్ తెలంగాణ రాష్ట్ర క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ ప్రకారం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడనుంది. 'తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాల మధ్య విద్యుత్ ఉత్పత్తి పై అవగాహన ఒప్పందంలో సెలి (400 మెగావాట్లు), మియార్ (120 మెగావాట్లు, జల విద్యుత్ ప్రాజెక్టుల అభివృద్ధిలో తెలంగాణ భాగస్వామ్యం ఉంటుంది. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ 2025 ప్రకారం 2030 నాటికి 20,000 మెగావాట్లు, 2035 నాటికి 40,000 మెగావాట్లు పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యం లక్ష్యంగా నిర్ణయించారు. హిమాచల్‌లో సంవత్సరానికి 9-10 నెలలు హైడ్రో పవర్ ఉత్పత్తికి అనుకూల వాతావరణం ఉంది. ప్రాజెక్టులను తెలంగాణ జెన్కో నామినేషన్ పద్ధతిలో చేపడుతుంది. ఇది అంతర్రాష్ట్ర విద్యుత్ సహకారానికి గొప్ప ఉదాహరణ. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ తె లంగాణ ప్రభుత్వ విధానం విద్యుత్ భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా సాగుతోందన్నారు. పునరుత్పాదక ఇంధన రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టేందుకు మా కృషి సాగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్‌ను దృష్టిలో పె ట్టుకొని, విద్యుత్ వనరుల విస్తరణకు, తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో 520 మెగావాట్ల హైడల్ విద్యుత్ ఒప్పందం చేసుకోవడం గొప్ప ముందడుగు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ప్రతిపాదిత ప్రాజెక్టులు సెలి (400 మెగావాట్లు), మేయర్ (120 మెగావాట్లు)స్వచ్ఛమైన, ఆర్థికంగా మేలైన, విశ్వసనీయమైన విద్యుత్తును పొందడంలో ఉపకరిస్తాయని డిప్యూ టీ సీఎం అభివర్ణించారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సం దీప్ కుమార్ సుల్తానియా,ఎసచ్చిదానంద, హిమాచల్ ప్రదేశ్ ఎనర్జీ డైరెక్టర్ రాకేష్ ప్రజాపతి, హిమాచల్ ప్రదేశ్ స్పెషల్ సెక్రటరీ ఎనర్జీ అరిందం చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన వారికి ఇంటికి రెండు ఉద్యోగాలు

ప్రాంత ప్రజలు వలసలు వెళుతున్నారని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇక్కడకు పరిశ్రమలు వస్తే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, మీ కుటుంబంలో ఉద్యోగాలు ఇచ్చి మీ కళ్లల్లో ఆనందం చూడాలన్నదే నా తాపత్రయమని ఆయన తెలిపారు. కొడంగల్‌లోని సిఎం రేవంత్ నివాసంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ జిల్లా సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఐదేళ్లలో మరో పదివేల కోట్ల రూపాయలతో కొడంగల్‌ను అద్దంలా తీర్చిదిద్దాలన్నది తన కోరిక అని, మీకంటే నాకు ఎవరూ ఎక్కువ కాదని, నాయకుడిగా మీ ప్రేమ నాకు చాలని, డీజిల్‌కు పైసలు వసూలు చేసినవాళ్లు ఇవాళ కొడంగల్ అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధిని అడ్డుకుంటే అందరం మునుగిపోతామని కొడంగల్ భూముల విలువ ఎకరానికి కోటి పెరగాలంటే ఇక్కడ అభివృద్ధి జరగాలని, అభివృద్ధికి అడ్డుపడి ఆపాలని చూసే ఇంటి దొంగలను కొడంగల్ ప్రజలు వదలరని సిఎం రేవంత్ అన్నారు.

అసెంబ్లీకి వస్తే వినాల్సి వస్తుందని, వింటే పడాల్సి వస్తుందని కెసిఆర్ రావడం లేదని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ నుంచి వచ్చిన వాళ్లకు ఓనమాలు కూడా రాదని, చెప్పినా నేర్చుకోరని ఆయన ఎద్దేవా చేశారు. సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్లకు ఉండాల్సిన అధికారం కొడంగల్‌కు పోయిం దని, అందుకే వాళ్లకు దుఃఖమని, అందుకే కొడంగల్ ను దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నారని సిఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్రమంతా తిరిగి రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత తాను తీసుకుంటానని సిఎం రేవంత్ అన్నారు. కొడంగల్‌కు కంచె వేసుకొని కాపాడుకునే బాధ్యత తమ కార్యకర్తలు తీసుకుంటారని సిఎం రేవంత్ పేర్కొన్నారు. పదేళ్లు ముఖ్యమంత్రి కుర్చీ కొడంగల్‌కే ఉంటుందని, పదేళ్లలో కొడంగల్ ను గొప్పగా అభివృద్ధి చేసుకుందామని ఆయన తెలిపారు. ఇక్కడ కొంతమందిని రెచ్చగొట్టి చిచ్చు పెట్టాలని, భూసేకరణను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కేంద్రహెూంమంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించేలా మాట్లాడారని, మహాత్మాగాంధీని చంపిన వారిని ప్రోత్సహించేలా అమిత్ షా వ్యాఖ్యలు ఉన్నాయని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అందించడం వల్లే దేశంలో సామాజిక పరి వర్తన జరిగిందని, ప్రజలు కనిపించని దేవుడిగా అంబేద్కర్‌ను కొలుస్తున్నారని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టుకొని ఆయన్ను ఆరాధిస్తున్నారన్నారు. అలాంటి మహనీయుడిపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ప్రతి చోట సమావేశాలు నిర్వహించి అంబేద్కర్ స్ఫూర్తిని చాటుతున్నామన్నారు. ముఖ్యమంత్రిగా తనకు ఈ బలం, ఈ శక్తి మీరిచ్చిందేనని ఆయన తెలిపారు. కొడంగల్ నివాసంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ జిల్లా సన్నాహక సమావేశం. హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ ముఖ్యనాయకులు.

అంతకుముందు కొడంగల్‌లో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. కొడంగల్ ప్రజలు తనకు తెలంగాణను పరిపాలించే శక్తినిచ్చారన్నారు. కొందరికి వాళ్ల కుర్చీ పోయిందని దుఃఖం ఉండొచ్చని, వాళ్లను పట్టించుకోవద్దని, తానేం చేస్తానో, ఏం చేయనో మీకంటే ఎక్కువగా ఎవరికీ తెలియదని ఆయన అన్నారు. వక్ఫ్ బిల్లు అంశాన్ని అక్బరుద్దీన్ కంటే మొదటగా లేవనెత్తింది తానేనని, ఆనాటి నుంచి ఇప్పటివరకు ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని ఆయన పేర్కొన్నారు. కొడంగల్‌లో ముస్లింల అభివృద్ధికి ఎమ్మెల్యే నిధుల నుంచి 25 శాతం మంజూరుచేశామని ఆయన తెలిపారు. ఒక్క సంతకంతో కొడంగల్ కు అన్నీ వస్తాయని, మీరు వెళ్లి ఎవరినో అడగాల్సిన పని లేదని, చిట్టీ రాసిస్తే చాలు నేను కొడంగల్‌కు వచ్చి అన్నీ పూర్తి చేయిస్తానని సిఎం రేవంత్‌రెడ్డి హామీనిచ్చారు.

# మయన్మార్ భూకంపానికి కారణం అదేనా.? అందుకే ఇంత విధ్వంసమా.?

భూకంపాలకు భూమ్మీద తేలియాడుతున్నట్టుగా ఉండే 'టెక్టానిక్' ఫలకాల కదలికలే కారణమని ఎవరిని అడిగినా చెబుతారు. తుఫాన్లు, వరదలు, వర్షాభావ పరిస్థితులు సహా ప్రకృతికి సంబంధించి ఎన్నో విషయాలను ముందుగానే పసిగట్టే పరిజ్ఞానం మానవాళికి సొంతమైనప్పటికీ.. భూకంపాల విషయంలో ముందుగా పసిగట్టే పరిజ్ఞానం ఇంకా పూర్తిగా అభివృద్ధి చెందలేదు. %భూకంపాలకు భూమ్మీద తేలియాడుతున్నట్టుగా ఉండే 'టెక్టానిక్' ఫలకాల కదలికలే కారణమని ఎవరిని అడిగినా చెబుతారు. తుఫాన్లు, వరదలు, వర్షాభావ పరిస్థితులు సహా ప్రకృతికి సంబంధించి ఎన్నో విషయాలను ముందుగానే పసిగట్టే పరిజ్ఞానం మానవాళికి సొంతమైనప్పటికీ.. భూకంపాల విషయంలో ముందుగా పసిగట్టే పరిజ్ఞానం ఇంకా పూర్తిగా అభివృద్ధి చెందలేదు. భూగోళాన్ని పరిశీలిస్తే.. లోపలి నుంచి పొరలు పొరలుగా ఉంటుంది. మొత్తం భూగోళానికి మధ్యలో ఇన్నర్ కోర్ 1,300 కి.మీ వ్యాసార్థంతో ఉండగా, దానిపై ఔటర్ కోర్ 2,250 కి.మీ వ్యాసార్థాన్ని కలిగి ఉంటుంది. ఇక్కడ 4,000 %-% 9,000 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉంటుంది. ఇనుము, నికెల్ వంటి ఖనిజాలు చిక్కని ద్రవరూపంలో ఉంటాయి. ఈ కోర్ మీద ఉండేదే మ్యాంటిల్. ఇది కరిగి ద్రవరూపంలో ఉన్న రాళ్లు, ఇతర పదార్థాలను కలిపి 'మాగ్మా'గా పిలుస్తారు. ఇది 2,900 కి.మీ మందంతో భూమి లోపలి పొరలు 'కోర్'పై విస్తరించి ఉంటుంది. దీనిపై పరుచుకుని ఉండి పైకి కనిపించేదే క్రస్ట్. ఈ క్రస్ట్ 0-60 కి.మీ మందంతో భూమిపై విస్తరించి ఉంటుంది. ఎక్కడైతే ఈ పొర మందం తక్కువగా ఉంటుందో అక్కణ్నుంచి లోపలి పొరలో ఉండే మాగ్మా బయటికి తన్నుకొస్తూ అగ్నిపర్వతాలను ఏర్పరుస్తాయి. అయితే ఈ క్రస్ట్ భూమి లోపలి పొరల్లో చిక్కటి ద్రవరూపంలో ఉన్న 'మ్యాంటిల్'పై తేలియాడుతూ ఉంటుంది. ఆ క్రస్ట్‌ను పలు టెక్టానిక్ ప్లేట్లుగా విభజించవచ్చు. అంటే టెక్టానిక్ ప్లేట్లు అన్నీ కలిపితే భూమి పైపొర క్రస్ట్ అని అర్థం చేసుకోవచ్చు. భూ పరిభ్రమణాలు, భూ గురుత్వాకర్షణతో పాటు సౌర కుటుంబం, ఇతర విశ్వంలోని గురుత్వాకర్షణ బలాల ప్రభావంతో భూమి పైపొరగా టెక్టానిక్ ప్లేట్ల కదలికలకు కారణమవుతుంటాయి. మిలియన్ల సంవత్సరాల క్రితం భూగోళంపై భూమి, సముద్రం ఇప్పుడున్నట్టుగా లేవు. అప్పట్లో భూభాగమంతా ఒకేచోట కలసిపోయి ఉండగా, సముద్రమంతా మిగతా ప్రాంతమంతా పరచుకుని ఉండేది. టెక్టానిక్ ప్లేట్ల కదలికల్లో భాగంగా ఆఫ్రికా ఖండానికి సమీపాన ఉన్న భారత టెక్టానిక్ ప్లేట్ ఉత్తరదిశగా కదులుతూ వచ్చి యురేషియన్ (యూరప్‌ంఆసియా) టెక్టానిక్ ప్లేట్‌కు ఢీకొట్టింది. ఢీకొట్టే క్రమంలో యురేషియన్ టెక్టానిక్ ప్లేట్ కిందికి ఇండియన్ టెక్టానిక్ ప్లేట్ చొచ్చుకుపోతోంది. ఆ కారణంగానే రెండు టెక్టానిక్ ప్లేట్లు కలిసిన ప్రాంతం నానాటికీ పైకి లేస్తూ హిమాలయాలు ఏర్పడ్డాయి. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతూనే ఉంది. అందుకే హిమాలయాలు ఏటా 8 సెం.మీ ఎత్తు పెరుగుతూ పోతున్నాయి. భారీ భూకంపాలకు కూడా కారణమవుతున్నాయి. పశ్చిమాన ఇరాన్ %-% అఫ్ఘనిస్తాన్ నుంచి తూర్పున మయన్మార్ వరకు విస్తరించిన హిందూకుష్, కారకోరం, హిమాలయన్ రేంజ్ పర్వత ప్రాంతాల్లో తరచుగా భూకంపాలు సంభవించేందుకు ఈ టెక్టానిక్ ప్లేట్ కదలికలే కారణమవుతున్నాయి. టెక్టానిక్ ప్లేట్లు భూగోళం అంతటా ఒకేలా కదలడం లేదు. ఇండియన్ %-% యురేషియన్ టెక్టానిక్ ప్లేట్ల విషయంలో ఒకదాని కిందకు మరొకటి చొచ్చుకుపోతుండగా.. కొన్ని చోట్ల దూరంగా జరిగిపోతున్న టెక్టానిక్ ప్లేట్లు కూడా ఉన్నాయి. ఆఫ్రికా ఖండంలో తూర్పు భాగం ఒక టెక్టానిక్ ప్లేట్ పరిధిలో ఉండగా, మిగతా భాగం మరో టెక్టానిక్ ప్లేట్ మీద ఉంది. ఈ రెండూ దూరమవుతూ మధ్యలో సముద్రాన్ని సృష్టించబోతున్నాయి. ఇది జరిగేందుకు కొన్ని మిలియన్ల సంవత్సరాలు పట్టొచ్చని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఉత్తర అమెరికా ఖండంలో పశ్చిమాన కాలిఫోర్నియా ఒక టెక్టానిక్ ప్లేట్‌పై ఉండగా, మిగతా ప్రాంతం మరో టెక్టానిక్ ప్లేట్‌పై ఉంది. ఈ రెండు టెక్టానిక్ ప్లేట్ల కదలిక మరో రకంగా ఉంది. ఒక ప్లేట్ పైకి ఉత్తరదిశగా కదులుతుండగా.. మరో ప్లేట్ దక్షిణ దిశగా కిందికి కదులుతోంది. దీంతో ఇక్కడ ప్లేట్ల మధ్య ఘర్షణ ఏర్పడి భూకంపాలకు ఆస్కారం కల్గిస్తున్నాయి. ఈ అంశంపై హాలీవుడ్ సినిమాలు కూడా వచ్చాయి. ఈ టెక్టానిక్ ప్లేట్లు కలిసిన ప్రాంతాలను "ఫాల్ట్ లైన్" అంటారు. అలాంటి ఫాల్ట్ లైన్స్ ప్రపంచవ్యాప్తంగా చాలానే ఉన్నాయి. వాటిలో ఒకటి మయన్మార్ దేశం మీదుగా 1,200 కి.మీ పొడవునా ఉంది. సగైంగ్ ఫాల్ట్ (%ఖుస్త్రుఱఅస్త ఫీుబశ్రీ%) గా పిలిచే ఆ భూకంప రేఖ తాజాగా జరిగిన భారీ భూకంపానికి కారణమైంది. ఈ ఫాల్ట్ ఇండియన్ ప్లేట్, యురేషియన్ ప్లేట్ మధ్య సరిహద్దుగా ఉంది. తాజాగా ఏర్పడ్డ భూకంపాలు "స్ట్రైక్-స్లిప్" రకానికి చెందినవి.

## అమృత్ భారత్ స్టేషన్ పథకంశా%

## మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్ ఆధునీకరణ

## పనులు 70 శాతం పూర్తి

/ హైదరాబాద్ : అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద సుమారు రూ. 27.61 కోట్ల వ్యయంతో చేపట్టిన మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు 70 శాతం పూర్తయ్యాయి. మల్కాజ్ గిరి రైల్వే స్టేషన్ లో జరుగుతున్న ఆధునీకరణ పనులను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ శనివారం తనిఖీ చేశారు. ఈ తనఖీల్లో జిఎంతో పాటు హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్, ఇతర సీనియర్ రైల్వే అధికారులు పాల్గొన్నారు. ప్రయాణీకులకు ఆధునిక సౌకర్యాలను అందించడానికి చేపట్టిన ఆధునీకరణ పనులు వేగంగా చేపట్టి .ఈ సంవత్సరంలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

కొనసాగుతున్న ఆధునీకరణ పనులు, స్టేషన్ మూడు భాగం , 12 మీటర్ల వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జి (ఎఫ్ ఓబి ) నిర్మాణం, లిఫ్టలు , ఎస్కలేటర్ల ఏర్పాటు వంటి పనులను జిఎం సమీక్షించారు, వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్ స్టాల్‌ను కూడా సందర్శించి, అక్కడ అమ్ముతున్న వివిధ ఉత్పత్తుల గురించి విక్రేతతో సంభాషించారు. ప్రయాణీకుల సజావుగా రాకపోకలు జరుపడానికి హైదరాబాద్ డివిజన్ అధికారులు చేపట్టిన సమగ్ర చర్యలను జిఎం సమీక్షించారు . స్టేషన్ లో గణనీయమైన మౌలిక సదుపాయాల మార్పులతో కూడిన ఆధునీకరణ పనుల దృష్ట్యా తగిన భద్రత, ప్రయాణీకులకు ఇబ్బందులు కల్గకుండా తగు చర్యలు చేపట్టాలని జిఎం అధికారులకు సూచించారు. స్టేషన్ భవనం ముఖభాగానికి తగిన మార్పులు, ప్రవేశ ద్వారం ఏర్పాటు, ప్రయాణీకుల సౌలభ్యం కోసం 12 మీటర్ల వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జి (ఎఫ్ ఓబి ) నిర్మాణం, 3 లిఫ్టులు, 3 ఎస్కలేటర్లు ఏర్పాటు, ప్లాట్ ఫారమ్ ఉపరితల మెరుగుదల, అదనపు కవర్ ఏర్పాటు, ఇప్పటికే ఉన్న టాయిలెట్లకు మెరుగుదల, దివ్యాంగజన సౌకర్యాలతో సహా కొత్త టాయిలెట్ బ్లాక్‌ల నిర్మాణం, వెయిటింగ్ హాల్‌కు మెరుగుదల, సర్క్యులేటింగ్ ప్రాంతంలో ల్యాండ్‌స్కేపింగ్, సజావుగా ట్రాఫిక్ ప్రవాహానికి సర్క్యులేటింగ్ ఏరియా, స్టేషన్ ప్రాంతంలో కళ , సంస్కృతిని చిత్రీకరించడం, ప్రయాణీకులకు అనుకూలమైన సంకేతాలను అందించడం, రైలు సూచిక బోర్డులు, కోచ్ సూచిక బోర్డులు ఏర్పాటు పనులు జిఎం సమీక్షించారు.

## మయన్మార్‌లో ఎందుకు ఇన్ని భూకంపాలు సంభవిస్తాయి?



భారీ భూకంపంతో మయన్మార్, థాయిలాండ్ విలవిల్లాడిపోయింది. వరుస భూకంపాల తీవ్రతతో మరణించినవారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. భూకంప దృశ్యాలు హృదయవిదారకంగా ఉన్నాయి. పలుచోట్ల కుప్పకూలిన భవనాలు, నిర్మాణాల కింద చిక్కినవారు హాహాకారాలు చేస్తున్నారు. శిథిలాల నడుమ తమవారి కోసం కన్నీటి మధ్యే జనం వెదుక్కుంటున్న దృశ్యాలు కంటతడి పెట్టిస్తున్నాయి. భారీ భూకంపంతో మయన్మార్, థాయిలాండ్ విలవిల్లాడిపోయింది. వరుస భూకంపాల తీవ్రతతో మరణించినవారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. భూకంప దృశ్యాలు హృదయవిదారకంగా ఉన్నాయి. పలుచోట్ల కుప్పకూలిన భవనాలు, నిర్మాణాల కింద చిక్కినవారు హాహాకారాలు చేస్తున్నారు. శిథిలాల నడుమ తమవారి కోసం కన్నీటి మధ్యే జనం వెదుక్కుంటున్న దృశ్యాలు కంటతడి పెట్టిస్తున్నాయి.

శుక్రవారం (మార్చి 28) మయన్మార్‌లో భూమి ఎంతగా కంపించిందంటే వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. దేశంలోని అనేక ప్రాంతాలు భూకంపం బారిన పడ్డాయి. మృతుల సంఖ్య వెయ్యి దాటింది. తీవ్రంగా గాయపడిన వారి సంఖ్య కూడా రెండున్నర వేలు. వందలాది మంది ప్రాణాలు ఇంకా గల్లంతయ్యాయి. అటువంటి పరిస్థితిలో, మరణాల సంఖ్య 10,000 దాటవచ్చనే భయం ఉంది. మయన్మార్‌తో పాటు థాయిలాండ్ భూమి కంపించింది. అయితే, అక్కడ పెద్దగా ప్రాణనష్టం జరగలేదు. థాయిలాండ్‌లో 10 మంది మరణించినట్లు సమాచారం. ఈ భూకంపం రాజధాని బ్యాంకాక్‌లో తీవ్ర నష్టాన్ని కలిగించింది. ఆకాశహర్మ్యాలు వణుకుతున్నట్లు కనిపించాయి. దీనివల్ల అవి బలహీనంగా మారుతాయనే భయం పెరిగింది. నిర్మాణంలో ఉన్న ఒక పెద్ద భవనం కుప్పకూలిపోయింది.

అయితే, మయన్మార్‌లో సహాయ, రక్షణ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. చుట్టూ చెల్లాచెదురుగా ఉన్న శిథిలాల నుండి మృతదేహాలు బయటకు వస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు సహాయ సామగ్రిని పంపుతున్నాయి. భారత ప్రభుత్వం 15 టన్నుల సహాయ సామగ్రిని పంపింది. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ భూకంపం వచ్చిన వెంటనే, మయన్మార్‌లో వరుసగా అనేక ప్రకంపనలు సంభవిస్తున్నాయి. అమెరికా జియోలాజికల్ సర్వే ప్రకారం, శు క్రవారం(మార్చి 28) నాడు మయన్మార్‌లో మొత్తం 15 భూకంపాలు సంభవించాయి. మొదటి భూకంపం 7.7 తీవ్రతతో సంభవించింది. దీని వల్ల సంభవించిన విధ్వంసం అంతా ఇంతకాదు. దీని తరువాత కూడా, తక్కువ, అధిక తీవ్రత కలిగిన భూకంపాలు సంభవిస్తూనే ఉన్నాయి. ఒక భూకంపం 6.4 తీవ్రతతో కూడా వచ్చింది. అటువంటి పరిస్థితిలో, మయన్మార్ ప్రజలు ప్రస్తుతం భయం నీడలో జీవిస్తున్నారు. అయితే, మయన్మార్‌లో ఇన్ని భూకంపాలు సంభవించడం ఇదే మొదటిసారి కాదు. ఇక్కడ భూకంపాలకు చాలా కాలంగా చరిత్ర ఉంది. మయన్మార్ రెండు టెక్టోనిక్ ప్లేట్ల మధ్య సరిహద్దులో ఉంది. దీనిని సాగింగ్ ప్రాంతం అంటారు. ప్రపంచంలో అత్యంత భూకంప చురుగ్గా ఉండే దేశాలలో మయన్మార్ ఒకటి. అయితే, సాగింగ్ ప్రాంతంలో భారీ, అతి భారీ విధ్వంసకర భూకంపాలు చాలా అరుదని ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్న మాట. యూనివర్శిటీ కాలేజ్ లండన్‌లో ప్రొఫెసర్, భూకంప శాస్త్రవేత్త జోవన్నా ఫౌర్ వాకర్ ఈ భూకంపాలపై తాజాగా స్పందించారు. "ఇండియా ప్లేట్, యురేషియా ప్లేట్ వేర్వేరు దిశల్లో కదులుతున్నాయి. ఒకటి ఉత్తరం వైపు, మరొకటి దక్షిణం వైపు. ఇది మయన్మార్ మధ్య నుండి వెళుతుంది. ప్లేట్లు ఒకదానికొకటి అడ్డంగా వేర్వేరు వేగంతో కదులుతాయి. దీని వలన "స్ట్రైక్-స్లిప్" భూకంపాలు సంభవిస్తాయి. ఇవి సాధారణంగా సుమత్రా వంటి ప్రాంతాలలో కంటే తక్కువ శక్తివంతమైనవి. ఇక్కడ ఒక ప్లేట్ మరొకటి కిందకు జారిపోతుంది. అందుకే భూకంపాల తీవ్ర ఉంటుంది." శాస్త్రవేత్త జోవన్నా ఫౌర్ వాకర్ అన్నారు.

భూకంపం లోతు తక్కువగా ఉండటం వలన నష్టం మరింత తీవ్రంగా ఉంటుందని బ్రిటిష్ భూవిజ్ఞాన శాస్త్రవేత్త రోజర్ ముస్సన్ అన్నారు. మయన్మార్‌లో భూకంప కేంద్రం కేవలం 10 కి.మీ లోతులో ఉంది. అందుకే నష్టం ఎక్కువగా ఉంది. 'భూకంప కేంద్రం నిస్సార లోతులో ఉండటం వల్ల, షాక్ తరంగాలు భూకంప కేంద్రం నుండి ఉపరితలం వరకు ప్రయాణించినప్పుడు నాశనం తప్పదు' అని ఆయన అన్నారు. అటువంటి పరిస్థితిలో, భవనాలు ప్రకంపనల పూర్తి శక్తిని భరించాల్సి ఉంటుంది. మయన్మార్‌లో ఇదే జరిగింది.




జీవితమనే పుస్తకంలో గతమనే నిన్నటి పేజీని ఊహకైనా అందని
రేపటి పేజీని పదిలంగా దాచిపెడుతూ వచ్చెను జయనామ
సంవత్సరం కాంతివంతంగా
కొత్త ఆశలను జిగురింపు చేస్తూ ఊపిరిని నింపుతూ కొత్త
సంవత్సరం వచ్చెను నిత్య నూతనంగా.....
అనురాగ ఆప్యాయతలను అలంకరించుకొని కులమత వర్గ
అసమానతలను తొలగించుకొని...
స్నేహభావాన్ని పెంపొందించుకుని మనసారా.... ఆహ్వానిద్దాం
ఉగాదిని చిరునవ్వుతో వెలిగే చిరు దివ్వగా...
కొండాపూర్ మండల ప్రజలందరికీ FINO PAYMENTES
BANK కొండాపూర్ బ్రాంచ్ తరపున ఖాతాదారులకు
కస్టమర్లకు ప్రజలకు నాయకులకు అధికారులకు రైతులకు ప్రతి
ఒక్కరికి క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు....

# గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్

## ముగింపు పోటీలలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్







సత్యమేవజయతేబినారాయణఖేడ్ శేరిలింగంపల్లి లోని గచ్చిబౌలి స్టేడియంలో గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్" పోటీల ముగింపు కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ పలువురు ప్రముఖులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని కరాటేలో గెలుపొందిన వారికీ మెడల్స్, అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ యాదవ్ తెలంగాణ కరాటే అసోసియేషన్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు

# నల్లవాగు గురుకులంలో విద్యార్థి మృతి

## పట్ల నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు ఆగ్రహం

సత్యమేవజయతేబినారాయణఖేడ్సిర్గాపూర్ మండలం నల్లవాగు గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న శంకరంపేట్ (ఆ) మండలం చీలపల్లి గ్రామానికి చెందిన దార నిఖిల్ మృతి చెందడంతో విద్యార్థి మృతికి పాఠశాల సిబ్బంది కారణం అని వారి తల్లిదండ్రులు దార సుధాకర్ (వికలాంగులు) మరియు వారి బంధువులు పాఠశాల బయట ఆందోళన చేస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి అక్కడికి చేరుకొని, విద్యార్థికి గత కొద్ది రోజులుగా జ్వరం వస్తున్నా, ప్రభుత్వము, పాఠశాల సిబ్బంది మరియు ప్రిన్సిపల్ నిర్లక్ష్యం వల్ల ఇన్ఫర్మేషన్ ఇవ్వకపోవడం వల్లనే విద్యార్థి మృతి చెందినట్లు వారి తల్లిదండ్రులు విన్నవించారు. మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి చీఫ్ సూపరింటెండెంట్ తో ఫోన్లో మాట్లాడి, ఈ మృతికి కారణమైన ప్రిన్సిపాల్ మరియు సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఆ విద్యార్థిని కుటుంబ సభ్యులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగం మరియు ₹10 లక్షలు ఆర్థిక సాయం ఇప్పించి వారిని ఆదుకోవాలని కోరారు. విద్యార్థిని అంత్యక్రియలకు ప్రభుత్వం నుండి 50 వేల రూపాయల ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందింపజేసిన మాజీ ఎమ్మెల్యే

మీ కుటుంబానికి న్యాయం జరిగే వరకు మీతో పాటు ఉండి ప్రభుత్వంపై పోరాటం చేస్తానని కుటుంబ సభ్యులకు భరోసాను కల్పించారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు సీఐ శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మార్వో ఉమాశంకర్,ఎస్సైలు వెంకట్ రెడ్డి, సాయిలు,మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు సంజీవరావు పాటిల్,రామ్ సింగ్,మాజీ సర్పంచులు గోపాల్ రెడ్డి, రవీందర్ నాయక్, విజయ్, సల్మాన్,ఎంబీఆర్ యువసేన తాలూకా అధ్యక్షులు కిరణ్ రావు పాటిల్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ రమేష్,యువత అధ్యక్షులు నర్సా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# లింగాపూర్ గ్రామాన్ని సందర్శించిన జిల్లా

## పంచాయతీరాజ్ అధికారి సాయిబాబా





సత్యమేవ జయతే/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని లింగాపూర్ గ్రామాన్ని జిల్లా పంచాయతీరాజ్ అధికారి సాయిబాబా శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 100% ఇంటి పన్ను వసూలు చేయడం అభినందనీయమన్నారు. ఎండకాలంలో మంచినీటి సరపరలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చూసుకోవాలన్నారు. గ్రామంలో ఉన్నటువంటి మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ దోమలు లేకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. తడి పొడి చెత్త వేరు చేసే డంపింగ్ యార్డ్ లో వేసేవిధంగా చూడాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు. గ్రామంలో ఉన్నటువంటి నర్సరీని సందర్శించి మొక్కలను పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీలో రికార్డును పరిశీలించి ఎప్పటికప్పుడు రికార్డులను నమోదు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ యూసుఫ్ అలీ, పంచాయతీ కార్యదర్శి అశోక్,తదితరులు పాల్గొన్నారు

# సిఎంఆర్ఎఫ్ చెక్కులను పలువురి లబ్ధిదారులకు అందించిన

## నారాయణఖేడ్ ఎమ్మెల్యే





సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఈరోజు 1.నారాయణఖేడ్ మండల కేంద్రానికి చెందిన మూడ విఠల్ గారి సిఎంఆర్ఎఫ్ చెక్కు రూపాయలు 30000 రూ మరియు గోస్కే శ్రీనివాస్ గారి సిఎంఆర్ఎఫ్ చెక్కు రూపాయలు 12000రూ 2. మనూర్ మండల పరిధిలోని బెల్లాపూర్ గ్రామానికి చెందిన మేకల దత్తు రెడ్డి సిఎంఆర్ఎఫ్ చెక్కు రూపాయలు 12000 మరియు తుమ్నూర్ గ్రామానికి చెందిన లలిత గారి సిఎంఆర్ఎఫ్ చెక్కు రూపాయలు 11000 రూ 3. శంకరంపేట్ మండల పరిధిలోని గొట్టి ముక్కుల మాజీ సర్పంచ్ రుద్ర గంగారం సిఎంఆర్ఎఫ్ చెక్కు 32000 రూ మరియు 52000రూ4. సిర్గాపూర్ మండల గ్రామానికి చెందిన లలిత సిఎంఆర్ఎఫ్ చెక్కు రూపాయలు 17000 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు బోజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మాజీ సర్పంచ్ స్వప్న శంకరయ్య స్వామి ,లక్ష్మణ్ రెడ్డి,వెంకన్న, శంకర్ నాయక్, పెరిమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# శనీశ్వర స్వామివారిని దర్శించుకున్న

## నారాయణఖేడ్ శాసనసభ్యులు



సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ మండల పరిధిలోని పంచగామ గ్రామం లో ప్రసిద్ధి చెందిన దేవాలయం శనీశ్వర ఆలయంలో శనివారం అమావాస్య సందర్భంగా శనీశ్వర స్వామి వారికి అభిషేకం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అనంతరం ఎమ్మెల్యేకి ఆలయ అర్చకులు మరియు శ్రీ కాశీనాథ్ బాబా గారు సన్మానించి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు నారాయణఖేడ్ నియోజకవర్గం లోని పలు గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# భూమిలేని నిరుపేద కూలీలకు తక్షణమే ప్రభుత్వం 3 ఎకరాలు భూమి ఇవ్వాలి



సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాల
జోగులాంబ గద్వాల : అన్ని తెలంగాణ చౌరస్తా నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు నినాదాలు డిమాండ్లతో ర్యాలీ మరియు సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మార్చి 29 అతర్జాతీయ భూమిలేన్న వయవసాయ కూలీల పోరాటం దినం నిర్వహించడం జరిగింది.
తెలింగాణ వయవసాయ వృత్రిదారుల యూన్నయన్ ఆధ్వరయింలో ఐజ మండలంలో ఉన్న పలు గ్రామాల నుండి వచ్చిన కులీలు చెట్కతన్య కారయకామాలు నిర్వహించడం జరిగింది మహిళలు ఎదుర్ కుంటున్న పలు సమసయలపై చర్చించడం జరిగింది.
వయవసాయ వృత్రిదారుల యూన్నయన్ జోగులాంబ గద్వాల జిల్లా మహిళా కార్యదర్శి శ్రీ లావణ్య గారు మాటాలడుతూ%ూ..
%మహిళా చట్టా లు కాగితాలకు, ఉపన్యా సకలకు పరిమితం చేయకుండా పటిష్టంగా నిబద్ద తతో అమలు చేసినప్పు డే మహిళా హక్కులు సాద్యమౌతంది. మరియు ముఖ్యగా గ్రామీణ మహిళలకు ఆహార భద్ర తా, ఆరోగ్యా భద్రత పూరిస్థాయిలో సమకూరినప్పునాడే పై సమసా లన్నీ పరిష్కారం రమౌతాయి అనడం జరిగింది ఈరోజు ఐజ మండలం తాహీల్దార్ గారి ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఇచ్చిన డిమాండ్ల మెమొరాణ పత్రం చేరే విధంగా సమర్పించడం జరిగింది .
ఈ కార్యక్రమంలో జి నరసింహులు జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి 54 మంది కూలీలు మరియు గ్రామీణ ఉపాధి పథకము ఏపీఓ లాలు నాయక్ మండల అభివృద్ధి అధికారి గౌరవ శ్రీ వెంకటయ్య గారు ఐజ మండల టివివియూ అధ్యక్షురాలు గోవిందమ్మ గ్రామ సంఘం లీడర్లు జయమ్మ , ప్రశాంతి రజిత, వివిధ గ్రామ సంఘాల సభ్యులు ఉపాధి హామీ కూలీలు వ్యవసాయ అనుబంధ రంగాల్లో పనిచేసే మహిళ కూలీలు శివరాజు ఏసన్న ,ఉరుకుంద చారి మద్దిలేటి తదితరులు హాజరు కావడం జరిగింది.

# పాగుంట వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న రమ్య ఇండస్ట్రీస్ అధినేత, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి





### అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన బండ్ల రాజశేఖర్ రెడ్డి

సత్యమేవ జయతి//జోగులాంబ గద్వాల జిల్లా: గద్వాల నియోజకవర్గం, కేటి దొడ్డి మండలంలోని శనివారం రోజు అమావాస్య సందర్భంగా పాగుంట శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రమ్య ఇండస్ట్రీస్ అధినేత కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా బండ్ల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి అమావాస్యకు శ్రీశ్రీశ్రీ పాగుంట వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేస్తానని శనివారం రోజు అమావాస్య సందర్భంగా దేవాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశానని అదేవిధంగా భక్తులకు 3000 లడ్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు పాగుంట లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారుఅలాగే జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలందరికీ మరియు రైతన్నలకు 2025 ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ రైతన్నలు ఈ ఏడాది పంటలు బాగా పండించి రైతన్న కుటుంబాల్లో ఆనందం నింపాలని పాగుంట వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు రైతన్న కుటుంబాలపై ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు

# రెండు లక్షల రుణమాఫీ చేస్తా అని రైతులను నిండా ముంచిన రేవంత్ రెడ్డి సర్కార్

సత్యమేవ జయతే – ఆలంపూర్

ఆలంపూర్ : అలంపూర్ నియోజకవర్గం ఐజ మండలంలోని సింధూనూర్ గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎదుట రెండు లక్షల రుణమాఫీ చేయాలి అని వరంగల్ డిక్లరేషన్ హామీ పత్రాలతో నిరసన తెలిపిన రైతులు.

మద్దతు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా నాయకులు కురువ పల్లయ్య

ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహేశ్వర్ రెడ్డి, భీమేశ్వర్ రెడ్డి, రవి రెడ్డి, త్రివిక్రమ్ రెడ్డి, రంగన్న గౌడ్ గార్లను మర్యాదపూర్వం కలిసి రైతుల సమస్యలను చర్చించడం జరిగింది.

బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ..

వరంగల్ డిక్లరేషన్ లో మేము వచ్చిన వెంటనే ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తామన్న హామీ ఏమైంది అని డిమాండ్ చేశారు.

ఆనాడు రైతులకు అలివి గాని హామీలు ఇచ్చి గద్దెనెక్కి ఈనాడు రైతులను నిండముస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్.

ఈనాడు రైతులకు ఇచ్చిన హామీలను మాట తప్పి రైతుల కళ్ళలో నుంచి కన్నీళ్లు కారిపిస్తున్న దుర్మార్గమైన ప్రభుత్వం.

ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు.

కాంగ్రెస్ అంటేనే కరువు, కుట్ర, నయవంచన, మోసం, దగా.

ఆనాడు ఎకరాకు 15000 ఇస్తానని, ఈనాడు సిగ్గు లేకుండా నా చేతకాదు నేను ఎకరాకి 12,000 ఇస్తానని, ఆ ఇచ్చే 12,000 కూడా ఈరోజు రైతు భరోసా కింద ఐదు ఎకరాల లోపు ఉన్నారు



రైతులకు కూడా వేయలేని పరిస్థితి.

భూమిలేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12,000 ఇస్తానని మోసం

కౌలు రైతులకు 15000 ఇస్తానని మోసం.

ఇచ్చిన ఆరు గ్యారంటీలలో అర గ్యారెంటీ కూడా అమలు చేయలేని చేతగాని దద్దమ్మ ప్రభుత్వం.

పక్క 420 హామీలు ఇచ్చి పక్క 420 గా నిలిచిన రేవంత్ రెడ్డి.

ఇంతవరకు ఇందిరమ్మ ఇండ్లు గతి లేదు రేషన్ కార్డులు గతి లేదు పింఛన్లు గతి లేదు నిరుద్యోగులకు మోసం ఉద్యోగులకు మోసం రైతులకు మోసం. మొత్తం అందరికీ పంగనామాలు పెట్టి కేవలం తన పదవి కోసం ఢిల్లీకి మూటలు మోస్తున్నాడు తప్ప రాష్ట్రానికి ఒరుగపెట్టింది పెట్టింది ఏమీ లేదు.

ప్రజా పాలన కాదు ఇది రాబందుల పాలన, నిర్బంధాల పాలన ఖబర్దార్ రేవంత్ రెడ్డి నీవిచ్చిన హామీలను మెదలు వంచైనా మా బిఆర్ఎస్ పార్టీ అమలు చేయిస్తుంది అని డిమాండ్ చేస్తూ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రైతులు దేవేంద్ర రెడ్డి, కుర్వ తిమ్మప్ప, ఉప్పరి దేవేంద్ర, తులసి గౌడ్, కుమ్మరి జమ్మన్న, నడిపి రామన్న, చాకలి రంగన్న, మెడికల్ రాజు, నడిపేన్న, ఉరుకుందమ్మ, పర్వతమ్మ, కోటి, బోయ వీరేష్, నరసింహులు, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్టిఫికెట్ల జారీలో జాప్యం.. గడువు పొడిగింపు అవసరం: సిపిఐ

వనపర్తి : యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఎమ్మార్వో ఆఫీసుల్లో ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్ల జారీలో జాప్యం, పండగ సెలవుల కారణంగా గడువును పొడిగించాలని సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్ కోరారు. శనివారం సిపిఐ ఆఫీసులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. యువత స్వయం ఉపాధికి యువ వికాస పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టడం హర్షనియమన్నారు. అయితే దరఖాస్తుకు చివరి గడువు ఏప్రిల్ 5వ తేదీ పెట్టారన్నారు. యువ వికాస పథకానికి దరఖాస్తు చేసే అభ్యర్థులు, రేషన్ కార్డ్ లేదా ఆదాయం సర్టిఫికెట్ జత చేయాలని ప్రభుత్వం నిబంధన పెట్టిందన్నారు. కొత్త రేషన్ కార్డులను ఇవ్వని కారణంగా చాలామంది అభ్యర్థులకు రేషన్ కార్డులు లేవన్నారు. ఆదాయం సర్టిఫికెట్ ఎమ్మార్వో ఆఫీస్ నుంచి తీసుకోవాలని, సాంకేతిక కారణం వల్ల వనపర్తి ఎమ్మార్వో ఆఫీస్ లలో ప్రభుత్వ సైట్ పనిచేయక సకాలంలో సర్టిఫికెట్లు ఇవ్వటం లేదన్నారు. వనపర్తి ఎమ్మార్వో ఆఫీస్ లో గత మూడు రోజులుగా సైట్ పనిచేయక వెయ్యి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయన్నారు. తాసిల్దార్ ను సంప్రదిస్తే రాష్ట్రవ్యాప్తంగా సైట్ సమస్య ఉందని చెబుతున్నారన్నారు. ఇన్కమ్ క్యాస్ట్ సర్టిఫికెట్ల జారీలో ఆలస్యం జరుగుతోందన్నారు. అంతేగాక మార్చి 30న ఉగాది పండుగ, మార్చి 31న రంజాన్ పండుగ ఆఫీసులకు సెలవులు అన్నారు. ఈ కారణం వల్ల ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్లు గడువులోగా తీసుకునే పరిస్థితి కనిపించక నిరుద్యోగులు



ఆందోళన చెందుతున్నారు. అందువల్ల దరఖాస్తు గడువును ఏప్రిల్ 15 వరకు పొడిగించాలన్నారు. దరఖాస్తు చేసుకునే ఆసక్తి ఉన్న అందరికీ అవకాశం కల్పించాలన్నారు. అంతేగాక యువ వికాస పథకంలో కొన్ని వ్యాపారాలను చేర్చ లేదన్నారు. కుండల తయారీ, తట్టలు పొరకల తయారీ తదితర వ్యాపారాలు వికాస పథకం స్కీం లో పెట్టలేదని, పెట్టాలన్నారు. గతంలో కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసిన కొందరికి రుణాలు రాలేదన్నారు. కానీ వారి పేర్లు ఆన్లైన్లో ఉన్నాయని, దరఖాస్తు చేసుకునేందుకు వెళితే ఆన్లైన్ యాక్సెప్ట్ చేయడం లేదని, సమస్య పరిష్కరించాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, గోపాలకృష్ణ, పృథ్వీ నాదం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశి, ప్రసాద్, సిపిఐ సీనియర్ సీనియర్ నేత చిన్న కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్ అయినా వదిలిపెట్టం.. పోలీసు అధికారులకు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ స్ట్రాంగ్ వార్నింగ్

సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో చట్టాన్ని అతిక్రమించి అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్న పోలీసు అధికారులకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. రాబోయే రోజుల్లో తీవ్రమైన పరిణామాలు ఉంటాయని తెలిపారు. రిటైర్డ్ అయినా, ట్రాన్స్‌ఫర్ అయినా వదిలిపెట్టమని హెచ్చరించారు. ఈ విషయాన్ని సిద్దిపేట పోలీస్ కమిషనర్ కూడా గుర్తుపెట్టుకోవాలని అన్నారు.

సిద్దిపేటలో చేయని నేరానికి సోషల్‌మీడియా యాక్టివిస్ట్ మీద కేసు పెట్టారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కానీ హరీశ్‌రావు, కేటీఆర్‌ను పెట్రోలు పోసి చంపుతామన్న మైనంపల్లి హనుమంతరావు మీద ఇంతవరకు ఎఫ్ఐఆర్ బుక్ చేయలేదని చెప్పారు. కేసు నమోదు చేయాలని మేం రిక్వెస్ట్ చేసినప్పటికీ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌తో లీగల్ నోటీసులు పంపించి, ఇది సివిల్ కేసు అని చెప్పారని గుర్తుచేశారు. ఒక మనిషిని మరో మనిషి పెట్రోలు పోసి చంపుతామంటే సివిల్ కేసు ఎలా అవుతుందని ప్రశ్నించారు. గాంధీ భవన్‌లో కేసుల స్క్రిప్ట్ తయారు చేస్తున్నారని, పోలీసు అధికారులు వాటిని యదాతథంగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తున్నారని విమర్శించారు.

నకిరేకల్‌లో పదో తరగతి ప్రశ్నపత్రం లీకేజీ కేసులో బీఆర్ఎస్



వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మూడు కేసులు ఎలా పెడతారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. ఒక్క కేసులో ఒక్క ఎఫ్ఐఆర్‌నే నమోదు చేయాలని కోర్టు తీర్పులు అనేకం ఉన్నాయని గుర్తుచేశారు. పోలీసు అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి భయపడాల్సిన అవసరం లేదని ధైర్యంచెప్పారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక నిజాయతీ గల అధికారులను గుర్తించి ప్రోత్సహిస్తామని చెప్పారు. తమకు ఎలాంటి ఫేవర్ చేయాల్సిన అవసరం లేదని, నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తే చాలని స్పష్టం చేశారు.

# చురుకుగా సాగుతున్న సిసి రోడ్డు పనులు మాజీ ఎంపీపీ విజయ్ కుమార్





సత్యమేవ జయతే // జోగులాంబ గద్వాల గట్టు మండలంలోని దాదాపు అన్ని గ్రామాలలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సిసి రోడ్డు పనులు నాలుగు కోట్ల నాలుగు లక్షల పనులు గౌరవ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో మంజూరైనటువంటి నాలుగు కోట్ల నాలుగు లక్షల పనులు చురుగ్గా సాగుతున్నాయని ఇప్పటికే దాదాపు అన్ని గ్రామాల్లో రోడ్డు పనులు పూర్తయినావని మిగిలిన పనులు కూడా ఈ రెండు మూడు రోజులు అన్ని పనులు పూర్తి అవుతాయని మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ తెలిపారు. గ్రామాలలో సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మించడం వల్ల గ్రామాలు మంచిగా అభివృద్ధి చెందుతాయని మంచి చూడడానికి మంచి వాతావరణము ఉంటుందని గ్రామాల్లో పారిశుధ్యం నీటుగా ఉంటుందని కనుక గ్రామాల్లో గ్రామ రూపురేఖలే మారిపోయి అభివృద్ధి బాట పడతాయని విజయకుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఘట్టు మండలంలోని గ్రామాలకు ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయించిన గౌరవ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారికి జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ గారికి మరియు పంచాయతీరాజ్ ఇంజనీర్స్ కు గట్టు మండల ప్రజల తరఫున ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు

# కాంగ్రెస్, బీజేపీపై ఎందుకు కేసులు పెట్టడంలేదు.. సైబర్ సెక్యూరిటీ బ్యూరోపై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సీరియస్



సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : సైబర్ పెట్రోలింగ్ పేరుతో తెలంగాణ భవన్‌పైనే దృష్టి కేంద్రీకరించారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. నిజంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సైబర్ పెట్రోలింగ్ చేస్తున్నదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ సోషల్‌మీడియా అకౌంట్ల మీద ఒక్క కేసు కూడా ఎందుకు పెట్టడం లేదని నిలదీశారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరోకి కేవలం బీఆర్ఎస్ సోషల్‌మీడియా అకౌంట్లే కనిపిస్తున్నాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మార్ఫింగ్ ఫొటోలను పోస్టు చేస్తున్నారని, కాంగ్రెస్ సోషల్‌మీడియా అకౌంట్ల నుంచి దారుణంగా ట్రోల్ చేస్తున్నారని తెలిపారు. రేవంత్ సైన్యం పేరిట కేటీఆర్‌పై దారుణమైన పోస్టులు పెడితే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఎన్ని దారుణమైన పోస్టులు పెడుతున్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని అడిగారు.

గౌతమ్, దిలీప్ కొణతం, మన్నె క్రిశాంక్ సోషల్‌మీడియా పోస్టుల్లో ఎలాంటి అసభ్యత ఉండదని.. అయినా వారిపై కేసులు ఎలా నమోదు చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నిలదీశారు. దిలీప్ కొణతం, జర్నలిస్టు రేవతిపై వ్యవస్థీకృత నేరాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నారని, వారంతా ఏం తప్పు చేశారని ప్రశ్నించారు. సోషల్‌మీడియాలో ప్రజల బాధను పోస్టు చేస్తే.. అది ఆర్గనైజ్డ్ క్రైమ్ ఎలా అవుతుందని నిలదీశారు. ఇవాళ తెలంగాణలో ఆర్గనైజ్డ్ క్రైమ్ చేస్తున్నది కాంగ్రెస్, బీజేపీలు అని, వాటి మీద కేసులు పెట్టాలని సూచించారు. వాటిపై బీఆర్ఎస్ నేతలు ఎన్ని ఫిర్యాదులు చేసినా పోలీసులు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు ఎలా పనిచేయాలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ వివరించారు. సైబర్ పెట్రోలింగ్‌ను సెక్రటేరియట్‌లో చేయాలని.. అప్పుడే తెలంగాణ ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. సెక్రటేరియట్‌లో అన్ని హెచ్ఓడీలకు ఈ–ఆఫీస్ అనే ఒక పోర్టల్ ఉంటుందని.. సైబర్ సెక్యూరిటీ బ్యూరో బోర్డుకు నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే ఈ–ఆఫీసు మీద పెట్రోలింగ్ చేయాలని సవాలు విసిరారు. అక్కడ అవినీతి గురించి తెలుస్తుందని.. అప్పుడు ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు. ఈ–ఆఫీసులో ఎక్కడ అవినీతి జరుగుతుందనే దానిపై తన దగ్గర ఆధారాలు ఉన్నాయని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు వస్తే ఆధారాలను ఇస్తానని చెప్పారు. సెక్రటేరియట్‌లో రేవంత్ అన్నదమ్ముళ్లు చెబితే కానీ, ఫైళ్లు కదలడం లేదని అన్నారు. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్‌ను యథేచ్ఛగా వసూలు చేస్తున్నారని అన్నారు.

# నాగర్ కర్నూల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. ఐపీఎస్ అధికారి సహా ఇద్దరు మృతి



సత్యమేవ జయతే – నాగర్ కర్నూల్ నాగర్ కర్నూల్ : నాగర్ కర్నూల్ జిల్లా అమ్రబాద్ మండలంలోని పగవరపల్లి–దోమలపెంట మధ్య రోడ్డు ప్రమాదం జరిగింది. ఇన్నోవా కారు, బస్సు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మహారాష్ట్రకు చెందిన ఇద్దరు వ్యక్తులు మృతిచెందారు. వారిలో ఒకరు మహారాష్ట్రకు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారిగా గుర్తించారు.

సీనియర్ ఐపీఎస్ అధికారి, డీసీపీ సుధాకర్ పాతరే మరో వ్యక్తితో కలిసి శ్రీశైలం వెళ్తుండగా ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. మరో వ్యక్తి సుధాకర్ పాతరే తోడల్లుడు భగవత్ ఖొడాకేగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. డీసీపీ సుధాకర్ పాతరే మహారాష్ట్ర పోలీసు శాఖలో వివిధ హోదాల్లో పనిచేశారు. ఈయన 2011 బ్యాచ్‌కు చెందిన మహారాష్ట్ర క్యాడర్ ఐపీఎస్ అధికారి.

సత్యమేవ జయతే
ఆదివారం 30 మార్చి 2025

### టీచర్లే ఏఐ బోధకులు.. గణితంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పాఠాలు

**- 1- 5 తరగతుల పాఠ్యపుస్తకాల్లో స్వల్పమార్పులు**

**- 2,3 తేదీల్లో టీచర్లకు శిక్షణ**



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) సరికొత్త సాంకేతిక విప్లవం. ఇలాంటి ఏఐ పాఠాలను విద్యాశాఖ సర్కారు బడుల్లోని విద్యార్థులకు పరిచయం చేయనున్నది. సంబంధించిన పాఠాలను టీచర్ల చేత చెప్పించనున్నది. ఏప్రిల్ 2, 3 తేదీల్లో టీచర్లకు ఏఐపై శిక్షణ ఇవ్వనున్నది. రాష్ట్రంలో 1-5 తరగతుల్లో ఏఐని బోధించాలని విద్యాశాఖ నిర్ణయించింది. గణితంలో ఏఐ పాఠాలను అంతర్భాగం చేయనున్నది. పాఠ్యపుస్తకాలను స్వల్పంగా మారుస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని 513 పాఠశాలల్లో పైలట్ పద్ధతిలో ఏఐ బోధనను ప్రవేశపెట్టారు. 2025-26 విద్యాసంవత్సరంవరకు దశలవారీగా అన్ని పాఠశాలలకు విస్తరించనున్నారు. ఏప్రిల్ 2న వర్చువల్, ఏప్రిల్ 3న టీచర్లకు వ్యక్తిగత శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. పాఠశాల విద్యలో ఏఐని ప్రవేశపెట్టడంలో కలెక్టర్లు భాగస్వామ్యం కావాలని ప్రభుత్వం ఆదేశించింది. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా అన్ని జిల్లాల కలెక్టర్లకు లేఖలు రాశారు.

యాక్షన్ ప్లాన్..

- 1, 2 తరగతుల్లోని విద్యార్థులకు కంప్యూటర్ నేర్పిస్తారు. కంప్యూటర్ ప్రాథమిక జ్ఞానంపై అవగాహన కల్పిస్తారు.
- 4, 5 తరగతుల్లోని వారికి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రాథమిక అంశాలను పరిచయం చేస్తారు.
- ఏప్రిల్ 3, 4 తేదీల్లో రాష్ట్రంలోని 100 ప్రాథమిక పాఠశాలల టీచర్లు, రిసోర్స్‌పర్సన్లకు శిక్షణ ఇస్తారు.
- ఏప్రిల్ 21, 22న సంబంధిత పాఠశాలల్లో ఏఐ అభ్యాస సెషన్లను నిర్వహిస్తారు.
- జూన్ 1 వరకు 50 కంటే ఎక్కువ ఎన్‌రోల్‌మెంట్ పాఠశాలలకు ఐదు కంప్యూటర్లు, బ్రాడ్‌బాండ్ కనెక్షన్ సౌకర్యం కల్పిస్తారు. పాఠశాల్లో ఏఐ బోధన, అభ్యాసాలు చేయిస్తారు.

## కొత్త బావి కోసం బిజెపి నాయకుల ఒకరోజు నిరాహార దీక్ష



సత్యమేవ జయతే //జోగులాంబ గద్వాలద్వాల పట్టణం లోని అనంత ఫంక్షన్ హాల్ కు అనుకోని ఉన్న పురాతన బావిని పూడ్చి వేయడం దారుణం అని అందుకు గాను మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె. అరుణమ్మ గారి అదేను సారం పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ఆధ్వర్యంలో కొత్త బావి దగ్గర ఒక్క రోజు దీక్ష చేసిన బిజెపి నాయకులు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు టి.రామాంజనేయులు హాజరై మాట్లాడుతూ..

గద్వాలలో ఉన్న బావులను డీకే అరుణమ్మ హయం లో మున్సిపాలిటీ దగ్గర ఉన్న లింగమ్మ,చొక్కమ్మ బావులను పునరుద్ధరించి అభివృద్ధిలోకి తెస్తూ,ఆ బావులను గద్వాల జాతరలో బ్రహ్మోత్సవాలకు ఉపయోగించడం జరిగింది..

ఇక్కడున్న అధికారులకు పిర్యాదు చేస్తున్న వాటిపై స్పందించకపోగా కబ్జా దారులకు అండగా నిలవడం తో ఆక్రమార్కులకు ఆడిందే ఆట పాడిందే పాటగా మారిపోయింది. తెలిపారు

అక్కడున్న కొత్త బావిని పూడ్చుడానికి టిప్పర్ లతో మట్టిని తరలించి దాదాపు 90% బావిని పూడ్చివేసిన కూడా అధికారులు అటు కన్నెత్తి చూడడం లేదంటే డబ్బులు చేతులు మారుతున్నట్టు కనిపిస్తుంది..

జిల్లా కలెక్టర్ గారు తక్షణమే స్పందించి ఆక్రమణ కు కబ్జాకు గురైన స్థలాన్ని కాపాడి ఆ అక్రమ కబ్జా దారులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని,ఆ బావిని పూడ్చుడానికి మట్టిని తరలించిన వ్యక్తులపై కేసులు చేస్తూ,మట్టిని తరలించిన టిప్పర్ లను సీజ్ చెయ్యాలని కోరుతున్నాము..

పురావస్తు శాఖ వారితో మాట్లాడి ఇక్కడున్న పురాతనమైన కట్టడాలపై విచారణ చేయించి వాటికి సంబంధించిన నిధులతో ఇక్కడి పురాతన కట్టడాలను పునరిద్ధరించాలని కోరుతున్నాము.

ఇప్పుడేమో ఇక్కడి నాయకుల అధికార పార్టీ నాయకుల అండదండలు తో కోట్ల రూపాయల విలువ చేసే స్థలాలను కబ్జా చేయడమే కాకుండా ప్రజలకు ఉపయోగపడే బావులను కనుమరుగు చేస్తున్నారు.కబ్జా దారులు బావితో పాటు ఆ బావికి సంబంధించిన దాదాపు 1 ఎకరా పైగా కూడా స్థలాన్ని కబ్జా చేసి ఉండొచ్చు అనే అనుమానం కలుగుతోంది,దీనిపై కూడ రెవిన్యూ అధికారులు ఆ సర్వే నంబర్ పై సర్వే చేసి ఆక్రమణకు గురి అయిన బావిని దానికి సంబంధించిన స్థలాన్ని కాపాడి గద్వాల మున్సిపాలిటికి అప్పగించాలని జిల్లా బీజేపీ పార్టీ డిమాండ్ చేస్తుంది..

అనంతరం బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకట రాములు మాట్లాడి నిమ్మ రసం ఇచ్చి దీక్ష ను వీరమింప చేసారు...ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రజక నరసింహ, %ఎన% రెడ్డి,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్,ఐటీ సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మలిమ్ ఇసాక్,బిజెపి సీనియర్ నాయకులు ఢిల్లీవాల క్రిష్ణ ,డబ్బిలేటి నరసింహ,మధు గౌడ్,వాసు ,శంకర్ గద్వాల మండల అధ్యక్షుడు శ్రీనివాసులు తదితరులు ఉన్నారు..

### వాతావరణాన్ని కాపాడుకునేందుకు మొక్కల పెంపకం ఎంతో అవసరం



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : జెక్ కాలనీ రెసిడెన్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం కాలనీ పరిసరాల్లో హరితహారం నిర్వహించారు. ఫెడరేషన్ అధ్యక్షులు డాక్టర్ మల్లు ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకులు లింగంపల్లి నర్సింగరావు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు మొక్కల పెంపకం ఎంతో అవసరమని అన్నారు.

చెట్లను నరకడం వల్ల అనేక అనర్థాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా వాతావరణం కలుషితమవుతూ అనేక రోగాలు వస్తున్నాయని పేర్కొన్నారు. జెక్ కాలనీలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడం ద్వారా ఆహ్లాదకర వాతావరణాన్ని పెంపొందించేందుకు ఫెడరేషన్ చేస్తున్న కృషిని లింగంపల్లి నర్సింగరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ప్రతినిధులు వెంకట్, సోమ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి తప్ప.. తెలంగాణలో 3.5 కోట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారంట.. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ధ్వజం




సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. రాష్ట్రంలోని రాజ్యాంగ వ్యవస్థలన్నింటినీ రేవంత్ రెడ్డి ధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల హక్కులను కాపాడాల్సిన ముఖ్యమంత్రే వాటిని హరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఇప్పుడు రేవంత్ రెడ్డే బాధితుడు, ఫిర్యాదుదారుడు, పోలీసాఫీసర్, ఇన్వెస్టిగేటర్, మెజిస్ట్రేట్, జైలు వార్డెన్, సూపరింటెండెంట్, దళారి అన్ని పాత్రలు ఆయనే పోషిస్తున్నాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో మూడున్నర కోట్ల మంది ప్రజలు సంతోషంగా ఉన్నారంట.. రేవంత్ రెడ్డి ఒక్కడే బాధితుడంట అని విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డి తీరును బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ లోపల, బయట గణాంకాలతో సహా ఎండగట్టిందని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. బీఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షంగా పోరాడటాన్ని రేవంత్ రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. సోషల్‌మీడియాలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిని సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. మార్చి 15, 16వ తేదీల్లో 15 కేసులు పెట్టారని అన్నారు. ట్విట్టర్(ఎక్స్)లో రీట్వీట్ చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలపై సెక్షన్ 67 ఐటీ యాక్ట్ కింద కేసులు పెడుతున్నారని తెలిపారు. సెక్షన్ 67 ఐటీ యాక్ట్ అనేది ఎవరినైనా అశ్లీలంగా అగౌరవపరిస్తే పెడతారని.. కానీ బీఆర్ఎస్ కార్యకర్తల మీద మాత్రం విచ్చలవిడిగా ఈ యాక్ట్‌తో కేసులు పెడుతున్నారని తెలిపారు.

కేసీఆర్ హయాంలో 2023లో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పడిందని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలను కాపాడాలనే మంచి ఉద్దేశంతో ఆ బ్యూరోను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. గొప్ప దార్శనికతతో కేసీఆర్ దాన్ని స్థాపించారని.. కానీ రేవంత్ రెడ్డి మాత్రం హోం మంత్రిగా ఆ సైబర్ సెక్యూరిటీ బ్యూరోను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. డిజిటల్ మోసాల నుంచి ప్రజలను రక్షించాల్సిన ఆ బ్యూరోను బీఆర్ఎస్ సోషల్‌మీడియాపై సీఎం రేవంత్ రెడ్డి ప్రయోగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు కొందరు రేవంత్ రెడ్డి తొత్తులుగా పనిచేస్తూ, కాపీ పేస్ట్ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు.

# రిటైర్డ్ ఉద్యోగులను పంపిస్తారా?

**రిటైర్డ్ ఉద్యోగులను పంపిస్తారా?**

**ృఅధికారులు, ఉద్యోగులపై ప్రభుత్వ వైఖరిలో అస్పష్టత**

**- అనుకూల అధికారులను కొనసాగించేందుకు ప్రణాళిక**

**- ఎక్స్‌టెన్షన్‌పై ఉన్న అధికారుల తొలగింపు ఉత్తదేనా?**

**- సీఎస్ ఆదేశాలు ప్రచార ఆర్భాటమేనా?**



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : ప్రభుత్వంలో వివిధ పద్ధతుల్లో కొనసాగుతున్న విశ్రాంత ఉద్యోగుల తొలగింపుపై సీఎస్ శాంతికుమారి ప్రకటన చేశారు. కానీ ఉత్తర్వులు ఉత్తముచ్చటేనని ప్రభుత్వవర్గాల్లో నే చర్చ జరుగుతున్నది. ఎక్స్‌టెన్షన్ ఇస్తే చిక్కు లు వస్తాయని గుర్తించి, అందరినీ తొలగించి, ఆ తర్వాత అనుకూల అధికారులను తిరిగి తీసుకొచ్చేందుకు ప్రభుత్వంలోని కొందరు ప్లాన్ చేస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులోనే వెసులుబాటు ఇచ్చారని సచివాలయవర్గాల్లో చర్చ నడుస్తున్నది. ఉత్తర్వులు సంగతేంటి?ప్రభుత్వంలో పదవీ విరమణ తర్వాత కూడా 6,729 మంది అధికారులు, ఉద్యోగులు ఎక్స్‌టెన్షన్‌పై కొనసాగుతున్నారు. వివిధ శాఖలు, ప్రభుత్వ బోర్డులు, కార్పొరేషన్లు, ఏజెన్సీలలో ఎక్స్‌టెన్షన్, రీఅపాయింట్‌మెంట్, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతుల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో ఐఏఎస్ అధికారుల నుంచి అటెండర్ల వరకు ఉన్నారు. వీరందరినీ ఈ నెల 31లోగా తొలగించాలని సీఎస్ శాంతికుమారి ఇటీవల అన్నిశాఖలకు ఉత్తర్వులు జారీచేశారు. ఆది, సోమవారం సెలవు దినాలు కావడంతో ప్రభుత్వం విధించిన గడువుకు నేటితో ముగియనుంది. కానీ ప్రభుత్వ ఉత్తర్వులోనే చిన్న మినహాయింపు ఇచ్చారు. ఏదైనా శాఖలో విశ్రాంత అధికారి లేదా ఉద్యోగి సేవలు అత్యవసరం అనుకుంటే అందుకు ఆ శాఖ అధిపతి జస్టిఫికేషన్ ఇస్తే ఆ వివరణను పరిశీలించి సదరు అధికారి/ ఉద్యోగిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలా? వద్దా? అనే నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటున్నదని ఉత్తర్వులోనే స్పష్టంచేశారు. ఈ ఒక్క వెసులుబాటు ద్వారా కాంగ్రెస్ సర్కారు తమకు అనుకూల అధికారులను మళ్లీ యథాస్థానంలో కూర్చోబెట్టే అవకాశమున్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.వ ం ం త్ర ు ల వ ద్ద విశ్రాంత అధికారులు, ఉద్యోగులకు టెర్మినేషన్ నుంచి మినహాయింపు లభించే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తున్నది. గనులశాఖ నుంచి సుశీల్ కుమార్, మెట్రోరైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, మూసీరివర్ ఫ్రంట్ /వాటర్ బోర్డు నుంచి సత్యనారాయణ, అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులును యథాస్థానాల్లో కొనసాగించే అవకాశాలు ఉన్నట్టు సమాచారం. వివిధ శాఖల్లో కొనసాగుతున్న చాలా మంది రిటైర్డ్ అధికారులకు లక్షల్లో వేతనాలు చెల్లిస్తున్నారు. అలా ఒక్కరికి చెల్లించే వేతనంతో నలుగురు కొత్త ఉద్యోగులను ఆ శాఖలోకి ఎలాంటి ఆర్థికభారం లేకుండా తీసుకునే అవకాశాలు ఉన్నాయని నిరుద్యోగులు చెప్తున్నారు. ప్రభుత్వం నిజాయతీగా వ్యవహరించి, విశ్రాంత ఉద్యోగులు అందరినీ తొలగించి యువతకు కొత్త ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించాలని నిరుద్యోగ జేఏసీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## నల్లవాగు గురుకుల పాఠశాలలో నిఖిల్ అనే విద్యార్థి మృతి చెందిన విషయం తెలుసుకొని గురుకులానికి వెళ్లి మృతికి గల కారణాలను తెలుసుకున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే





సత్యమేవజయతేబినారాయణఖేడ్

సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు గురుకుల పాఠశాలలో శంకరంపేట్ మండలం చీలపల్లి గ్రామానికి చెందిన నిఖిల్ అనే విద్యార్థి ఆకస్మిక మరణ వార్త విన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి హుటాహుటిన పాఠశాలకు వెళ్లి మృతికి గల కారణాలను పాఠశాల యొక్క ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసుకున్నారు పాఠశాల ప్రిన్సిపాల్ చెప్పింది వాస్తవమో కాదు అని నిఖిల్ యొక్క తరగతి మిత్రులను కూడా ఎమ్మెల్యే పిలిచి నిఖిల్ తరగతి క్లాస్ రూమ్ లో మరియు ఆటలు ఆడే సమయంలో తన యొక్క ఆరోగ్యం ఎలా ఉంటుంది అని నిఖిల్ యొక్క మిత్రులకు ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు దానికి వారి మిత్రులు క్లాస్ రూమ్ లో మాత్రం నిఖిల్ యాక్టివ్ గా మరియు ఆరోగ్యంగా ఉండేవారని వారి మిత్రులు ఎమ్మెల్యేకి చెప్పడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే సిర్గాపూర్ మండల వైద్యాధికారి నిర్లక్ష్యం ఉంది అని ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ఎమ్మెల్యే సంగారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓ మేడంకి ఫోన్ చేసి గురుకులలో మరియు ప్రతి పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని స్థానిక వైద్యాధికారులు ప్రతి నెల పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల యొక్క ఆరోగ్య విషయాలను తెలుసుకోవాలని మరియు ఇలాంటి సంఘటన ఇంకెప్పుడు పునరావృతం కావద్దని డిఎంహెచ్ఓకి మరియు పాఠశాల ప్రిన్సిపాల్ కి ఎమ్మెల్యే సూచించారు మరియు నిఖిల్ కుటుంబానికి మా ప్రభుత్వ అండగా ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజీరెడ్డి,మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి, రమేష్ చౌహాన్ కాంగ్రెస్ నాయకులు, దేవదాస్,జైరాజ్, శ్యామ్ ప్రసాద్ ముదిరాజ్ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



## సౌదీలో కనిపించిన నెలవంక మన దేశంలో మార్చి 31న సోమవారం రంజాన్ పండుగ

సత్యమేవజయతేబితెలంగాణ సౌదీ అరేబియాలో చంద్రుడు దర్శనమిచ్చాడు.దీంతో ఆ దేశంలో రేపు (మార్చి 30) ఈద్-ఉల్-ఫితర్ జరుపుకోనున్నారు. ఉ.6.30 గంటలకు అక్కడి మసీద్ అల్ హరామ్లో ఈద్ ప్రార్థనలు జరుగుతాయి.ఆ తర్వాతి రోజు అంటే మార్చి 31న ఇండియాలో రంజాన్ పండుగను సెలబ్రేట్ చేసుకోనున్నారు. ఇండోనేషియా,బంగ్లాదేశ్, మలేషియా, బ్రూనై మరియు ఆస్ట్రేలియా కూడా మార్చి 31న రంజాన్ ఈద్-ఉల్-ఫితర్ పండుగ జరుపుకోనున్నారు.

# నెల గడిచేదెట్ల?.. అడుగంటిన జలాశయాలు..











నెల గడిచేదెట్ల?.. అడుగంటిన జలాశయాలు.. పొట్ట దశలో వరి పొలాలు
- కృష్ణా బేసిన్‌లో పరిస్థితి మరీ దారుణం
- గోదావరి బేసిన్‌లో తాగునీటికే లభ్యత
- మధ్యతరహా ప్రాజెక్టులదీ అదే పరిస్థితి
- రాష్ట్రమంతా పడిపోయిన భూగర్భజలం
- సాగునీరు అందక ఎండుతున్న పంటలు
- అయినా దృష్టిసారించని రేవంత్ సర్కార్

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : రాష్ట్రంలో చాలాచోట్ల వరి చేలు పొట్టదశలో ఉన్నాయి. నీటిని ఎక్కు వ మోతాదులో అందించాల్సిన సమయం ఇది. లేదంటే తాలుగా మారి, దిగుబడి తగ్గిపోయే ప్రమాదముంటుంది. ఎక్కువ మోతాదు సంగతేమో కానీ, చుక్క నీటిని కూడా అందించలేని సంకట పరిస్థితి ఎదు రైంది. ప్రధాన ప్రాజెక్టుల్లో నీటినిల్వలు అప్పుడే అడుగంటిపోయాయి. సాగర్, శ్రీశైలం, ఎస్సారెస్పీ తదితర మేజర్ ప్రాజెక్టులే కాదు, మీడియం, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు డెడ్‌స్టోరేజీకి చేరుకున్నాయి. మరో నెల వరకు సాగునీటిని అందించాల్సి ఉంది. అయితే ఈ పరిస్థితికి రాష్ట్రసర్కారు ప్రణాళిక వైఫల్యమేనని స్పష్టంగా తేలిపోయింది. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా సాధారణం కన్నా 21 శాతం అధిక వర్షపాతం కురిసినా, ప్రాజెక్టులన్నీ పొంగిపొర్లినా రాష్ట్రంలోని ప్రధాన ప్రాజెక్టులన్నీ వేసవి ప్రారంభంలోనే అడుగంటడంతో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. వేసవి తీవ్రత పెరిగితే పరిస్థితి మరింత దుర్భరంగా మారేలా ఉన్నది. వేసవి ప్రారంభంలోనే ప్రధాన రిజర్వాయర్లలో నీటి నిల్వలు పడిపోయాయంటే పరిస్థితి ఎంత త్రీవంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ ఎండుతుండగా, అదే సమయంలో పొరుగున్న ఉన్న రాష్ట్రాల్లోని జలాశయాలన్నీ నిండుగా కళాకళలాడుతుండటం గమనార్హం. కొరవడిన ప్రణాళిక బీఆర్ఎస్ సర్కారు సాగు, తాగునీటి ఎద్దడి లేకుండా ఒక ప్రణాళికబద్ధంగా ముందుకు సాగేది. పదేండ్లపాటు ప్రత్యేక వ్యూహాలను అమలు చేస్తూ వచ్చింది. తద్వారా రెండు పంటలకు సాగునీటి భరోసా లభించింది. యాసంగిలోనూ రంది లేకుండా పంటలు పండించుకునే పరిస్థితి ఉండేది. రాష్ట్రంలోని వేలాది చెరువులను అక్కడి మేజర్, మీడియం ప్రాజెక్టులకు బీఆర్ఎస్ సర్కారు అనుసంధానం చేయడమే అందుకు కారణం. ఇక ప్రధాన గోదావరిలో ఎగువ నుంచి ప్రవాహాలు తగ్గిన వెంటనే ఆయా ప్రధాన ప్రాజెక్టుల నుంచి జలాలను చెరువులకు మళ్లించేది. ఇలా ఏటా అక్టోబర్ లేదా డిసెంబర్‌లో చెరువులు, చెక్‌డ్యామ్‌లను క్రమం తప్పకుండా నింపుతూ ఉండేది. ఫలితంగా భూగర్భజలాలు పడిపోకుండా ఉండేవి. అదేవిధంగా 24 గంటల పాటు కరెంటు ఇవ్వడం వల్ల బోర్ల ద్వారా పంటలు పండేవి. చిన్న లిఫ్టులు కూడా సమర్థంగా వినియోగించుకునే అవకాశం ఏర్పడింది. కానీ, కాంగ్రెస్ సర్కారు ఈ ఏడాది అలాంటి పనులేవీ చేయలేదు.

మరోవైపు క్షేత్రస్థాయి పరిస్థితులకు విరుద్ధంగా ప్రచారం కోసం అంచనాలను రూపొందించి ప్రకటనలు జారీచేసింది. మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో 354 టీఎంసీలతో 42 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరివ్వాలని రాష్ట్రస్థాయి సమగ్ర నీటి ప్రణాళిక, నిర్వహణ కమిటీ (ఎస్‌సీఐఈఏఎం) లెక్కతేల్చింది. వరితోపాటు, ఇతర పంటల సాగుకు ప్రారంభంలో నీటి అవసరాలు తక్కువగానే ఉంటాయి. అయితే పంటలు ఎదిగే దశలో నీటి పరిమాణం ఎక్కువ అవసరమని, ఆ దశ వచ్చేనాటికి నీటినిల్వలు సరిపోయే పరిస్థితి లేదని ఆనాడే క్షేత్రస్థాయి అధికారులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుతం అందుబాటులో లేనందున ఎస్సారెస్పీ స్టేజీతోపాటు, ఎల్‌ఎండీ దిగువకు, రంగనాయకసాగర్ ఆయకట్టుకు నీరివ్వలేమని తేల్చిచెప్పారు. అదీగాక చాలాచోట్ల ప్రాజెక్టులకు సంబంధించిన ప్రధాన కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలు, మైనర్ కాలువల్లో పూడిక పేరుకుపోయి ఉందని, కంపచెట్లు విపరీతంగా పెరిగాయని తెలిపారు. ఆయా కాలువల్లో డిజైన్ సామర్థ్యం మేరకు సాగునీరు ప్రవహించని దుస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు.

నీటి రవాణా నష్టాలు కూడా ఎక్కువ మొత్తంలో ఉంటాయని, కొన్ని చోట్ల పూర్తిస్థాయి సామర్థ్యం మేరకు నీటిని విడుదల చేసినా కాలువల చివరి ఆయకట్టుకు ఇప్పుడే నీరందని దుస్థితి నెలకొంటుందని నొక్కిచెప్పారు. కాలువల పొడవునా రైతులు మోటర్లను ఏర్పాటు చేసి ఎక్కడికక్కడ నీటిని వినియోగిస్తున్నారని, వెరసి దిగువకు నిర్దేశించిన మొత్తం కంటే తక్కువగానే నీళ్లు వెళ్తున్నాయని సర్కారుకు వివరించారు. అయినప్పటికీ అవేవీ పట్టించుకోకుండా ప్రభుత్వం తైబందీని ఖరారు చేసింది. కాళేశ్వరం లేకున్నా నీరిచ్చామనే ప్రచారం చేసుకుంది. ఆ తర్వాత ప్రణాళికలను గాలికొదిలేసింది. చెరువులు, చెక్‌డ్యామ్‌లను నింపకపోవడం వల్ల ప్రస్తుతం భూగర్భజలాలు పడిపోతున్నాయి. వెరసి నాడు అధికారులు చేసిన హెచ్చరికలే నేడు నిజమవుతున్నాయి. లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండిపోతుండగా, రైతాంగం ఆగమాగమవుతున్నది. మరో నెల రోజుల పాటు సాగునీరు ఇవ్వాల్సి ఉన్నా, ఇప్పటికే ప్రాజెక్టులు డెడ్‌స్టోరేజీకి చేరుకున్నాయి. ఇది ప్రభుత్వ ప్రణాళిక రాహిత్యమేనని సుస్పష్టంగా అర్థమవుతున్నది.

మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో..

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల్లోనూ ఈ ఏడాది అదే పరిస్థితి నెలకొన్నది. వేసవి ప్రారంభంలోనే అడుగంటిపోతున్నాయి. రామప్ప, లక్నవరం, పాకాల, మత్తడివాగు, నీల్వాయి, కిన్నెరసాని, పాలేరు, పాలెం, కోటిపల్లి, వైరా, లంకాసాగర్, మూసీ, శనిగరం, రామడుగు, మల్లూరు, గుండ్లవాగు, బయ్యారం, స్వర్ణ తదితర ప్రధాన మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు వేసవికి ముందే అడుగంటాయి. అనేక ప్రాజెక్టులు ఇప్పటికే డెడ్‌స్టోరేజీకి చేరుకున్నాయి. ఇక మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో చెరువులు, చెక్‌డ్యామ్‌ల్లోనూ ప్రస్తుతం 25 శాతం మేర కూడా నీటినిల్వలు అందుబాటులో లేవని అధికారులే వెల్లడిస్తున్నారంటే రాష్ట్రంలో ఈ ఏడాది నీటి ఎద్దడి పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ప్రాజెక్టులు అడుగంటిపోవడం, కాలువల ద్వారా ఈ సారి ఆశించిన మేర నీటిసరఫరా లేని కారణంగా నిరుడితో పోలిస్తే ఈ ఏడాది వేసవికి ముందే భూగర్భజలాలు తగ్గిపోయాయి.

ఈసారి అటు పంటల సాగుకు, ఇటు గృహవినియోగానికి సైతం పూర్తిగా బోర్లపైనే ఆధారపడాల్సిన పరిస్థితి. దీంతో భూగర్భజలాలు లోలోతుకు పడిపోతున్నాయి. నిరుడు ఫిబ్రవరి నాటికే 1.36 మీటర్ల మేర లోతుకు భూగర్భజలాలు తగ్గిపోయాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలు మినహా మిగతా అన్ని జిల్లాల్లో భూగర్భజలాలు పడిపోతున్నాయి. భూగర్భజలమట్టం నిరుడు ఇదే సమయానికి 7.34 మీటర్లు ఉండగా, ప్రస్తుతం 8.70 మీటర్లుగా నమోదైనట్టు భూగర్భజల శాఖ నివేదిక వెల్లడిస్తున్నది. అంతేకాదు 2014-2024 మధ్యకాలంతో పోల్చి చూసినా కూడా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 21 శాతం మేరకు భూగర్భజలమట్టం తగ్గిపోవడం గమనార్హం. ఇప్పటికే బోర్లు వట్టిపోతుండగా, బావులు ఎండిపోతుండగా, ఎండలు తీవ్రమయ్యే కొద్దీ మరింత లోతుకు పడిపోయే అవకాశమున్నదని నీటిరంగ నిపుణులు వివరిస్తున్నారు. వెరసి తాగునీటికి సైతం తండ్లాట తప్పదని తెలుపుతున్నారు.

తెలంగాణ ఎండగా.. పొరుగున నిండుగా

రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిశాయి. కృష్ణా బేసిన్‌లో ఆల్మట్టి మొదలు దిగువన ప్రకాశం బరాజ్ వరకు అన్ని ప్రాజెక్టులు పొంగిపొర్లాయి. ఈ ఏడాది 844 టీఎంసీల మేరకు జలాలు సముద్రంలో కలిశాయి. అంటే ఎంత భారీగా వరదలు వచ్చాయో అర్థం చేసుకోవచ్చు. గత నవంబర్ వరకు వరద ప్రవాహాలు స్థిరంగా కొనసాగాయి. సముద్రంలో కలిసిన జలాలు పోగా దాదాపు ఇరు రాష్ట్రాలకు కలిపి 1,010పైగా టీఎంసీలు ఈ ఏడాది వినియోగానికి అందుబాటులోకి వచ్చాయి. 3 నెలల క్రితం వరకు రిజర్వాయర్లు నిండుగానే ఉన్నాయి. కానీ, ఏపీ యథేచ్ఛగా జలాలను మళ్లించడం, తెలంగాణ ఏ దశలోనూ నిలువరించకుండా అచేతనంగా చూస్తూ ఉండడంతో పరిస్థితి ఒక్కసారిగా గాడితప్పింది.

ప్రస్తుతం ఆ రెండు రిజర్వాయర్లలో నిల్వలు సాధారణం కన్నా కనిష్ఠానికి పడిపోవడం అందుకు నిదర్శనం. సాగర్, శ్రీశైలం రిజర్వాయర్లు ఇప్పటికే డెడ్‌స్టోరేజీకి చేరువయ్యాయి. రెండు రిజర్వాయర్లలో కలిపి 40 టీఎంసీలు కూడా అందుబాటులో లేని దుస్థితి. గోదావరి బేసిన్‌లోనూ సమృద్ధిగా వర్షాలు కురవడంతో భారీగా వరదలు వచ్చాయి. 100 రోజులకు పైగా వరద ప్రవాహాలు కొనసాగాయి. ఈ ఏడాది మొత్తంగా దాదాపు 4,150 టీఎంసీలు సముద్రంలో కలిశాయి. అక్టోబర్ 29వ తేదీ వరకు వరద ప్రవాహాలు కొనసాగాయి. అయినప్పటికీ బేసిన్‌లోని ప్రాజెక్టుల్లోనూ ప్రస్తుతం కరువు పరిస్థితులు నెలకొన్నాయి. ఎస్సారెస్పీ ఆయకట్టు సై తం ఎండుతున్నది. గోదావరి బేసిన్‌లోనూ నీటిఎద్దడి పరిస్థితులు నెలకొనడానికి ప్రధాన కారణం ప్రభుత్వం సరైన సమయంలో మేల్కొనకపోవడమేనని అర్థమవుతున్నది. నీటి నిర్వహణను పూర్తిగా విస్మరించిందని తేటతెల్లమవుతున్నది.

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు

పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం: 80.50

టీఎంసీలుడిసెంబర్ నాటికి: 80.50 టీఎంసీలు



ప్రస్తుత నీటిమట్టం: 19.01 టీఎంసీలు

3 నెలల్లోనే 61.49 టీఎంసీలు ఖాళీ

ప్రస్తుతం ఎస్సారెస్పీ స్టేజీ -1 కింద 7,99,472 ఎకరాలు, గుత్ప, అలీసాగర్, సరస్వతీ, లక్ష్మీ కెనాల్ కింద కలిపి దాదాపు 9 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. తైబందీ ప్రకారం ఏప్రిల్ 8వ తేదీ వరకు కాలువలకు నీళ్లను విడుదల చేయాల్సి ఉంది. అందుకు దాదాపుగా ట్రాన్స్‌మిషన్ నష్టాలను కలుపుకొని మరో 12 టీఎంసీల కంటే ఎక్కువ జలాలు అవసరమని అంచనా.

ని జ ా ం ౖ ా ్ ం ౯

పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం: 17.80 టీఎంసీలు

డిసెంబర్ నాటికి: 17.60 టీఎంసీలు

ప్రస్తుత నీటిమట్టం: 6.87 టీఎంసీలు

మూడు నెలల్లో 10.73 టీఎంసీలు ఖాళీ

ప్రాజెక్టు కింద ఈ యాసంగి సీజన్‌లో 1,24,254 ఎకరాలకు సాగునీరు అందించాలి. ఏప్రిల్ 12వ తేదీ వరకు కాలువలకు నీళ్లను విడుదల చేస్తామని సర్కారు ప్రకటించింది. ట్రాన్స్‌మిషన్ నష్టాలను కలుపుకొని మరో 2 టీఎంసీల జలాలు అవసరం. సాగునీరు అందిస్తే తాగునీరు అందించలేని దుస్థితి.

ఎ ల ్ల ం ఎ ్ లి ్ల

పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం: 20.18 టీఎంసీలు

డిసెంబర్ నాటికి: 20.18 టీఎంసీలు

ప్రస్తుత నీటిమట్టం: 10 టీఎంసీలు

మూడు నెలల్లో 10.18 టీఎంసీలు ఖాళీ

ప్రస్తుతం ప్రాజెక్టు కింద ఎల్లంపల్లి, గూడెం లిఫ్ట్ కలిపి 60 వేల ఎకరాల ఆయకట్టు సాగవుతున్నది. ఏప్రిల్ 12వ తేదీ వరకు కాలువలకు నీళ్లను విడుదల చేయాల్సి ఉంది. కానీ, ఈ మేరకు జలాలు అందుబాటులో లేవు. డెడ్ స్టోరేజీపోగా మిగిలిన జలాలు విద్యుత్తు ఉత్పత్తి, ఎరువుల ఫ్యాక్టరీ, హైదరాబాద్‌కు, మిషన్ భగీరథ తాగునీటి అవసరాలకే సరిపోని దుస్థితి.

ా ా ం ్ జ న ా ్ ం ౯

పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం: 312.05 టీఎంసీలు

డిసెంబర్ నాటికి: 306.70 టీఎంసీలు

ప్రస్తుత నీటిమట్టం: 145.20 టీఎంసీలు

మూడు నెలల్లో 161.5 టీఎంసీలు ఖాళీ

ప్రాజెక్టు ద్వారా ఏఎమ్మార్పీ 2.38 లక్షల ఎకరాలు, సాగర్ ఎడమ కాలువ కింద 6.38 లక్షల ఎకరాలు మొత్తంగా 8.76 లక్షల ఆయకట్టు సాగులో ఉన్నది. తైబందీ ప్రకారం ఏప్రిల్ 23వరకు కాలువలకు నీళ్లను విడుదల చేయాల్సి ఉంది. మరో 2 తడుల వరకు నీటిని అందించాలి. అందుకు ట్రాన్స్‌మిషన్ నష్టాలతో 20 టీఎంసీలకుపైగా జలాలు అవసరం. ప్రస్తుతం డెడ్ స్టోరేజీ మీద అందుబాటులో ఉన్నది 17 టీఎంసీలే. ఇంకా హైదరాబాద్, నాగార్జునసాగర్, హుజూర్‌నగర్, మిర్యాలగూడ, కోదాడ, నల్లగొండ, వైరా, ఖమ్మం, పాలేరు, సత్తుపల్లి నియోజకవర్గాల్లో తాగునీటి అవసరాలు తీర్చాలి ఉంది. అదీగాక ఏపీ



ఇప్పటికీ జలాలను తరలిస్తున్నది.

శ్రీశైలం రిజర్వాయర్

పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం: 215.81 టీఎంసీలు

డిసెంబర్ నాటికి: 206.81 టీఎంసీలు

ప్రస్తుత నీటిమట్టం: 46.36 టీఎంసీలు

మూడు నెలల్లో 160.45 టీఎంసీలు ఖాళీ

ప్రాజెక్టు ద్వారా తెలంగాణలో కల్వకుర్తి కింద 2.80 లక్షల ఆయకట్టు సాగవుతున్నది. ఏప్రిల్ 23వ తేదీ వరకు కాలువలకు నీళ్లను విడుదల చేయాల్సి ఉంది. అందుకు దాదాపుగా ట్రాన్స్‌మిషన్ నష్టాలను కలుపుకొని మరో రెండు తడులుకు 8 టీఎంసీల జలాలు అవసరం. ప్రస్తుతం డెడ్‌స్టోరేజీ వరకు అందుబాటులో ఉన్నదే 18 టీఎంసీలు. ఇందులో ఏపీ వాటా కూడా ఉన్నది. అవిగాక ఉమ్మడి మహబూబ్‌నగర్‌తోపాటు, మరో రెండు జిల్లాల తాగునీటి అవసరాలను తీర్చాల్సి ఉంది.

లోయర్ మానేరు డ్యామ్

పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం: 24.07 టీఎంసీలు

డిసెంబర్ నాటికి: 23.50 టీఎంసీలు

ప్రస్తుత నీటిమట్టం: 7.05 టీఎంసీలు

మూడు నెలల్లో 16.45 టీఎంసీలు ఖాళీ

ప్రస్తుతం ప్రాజెక్టు ద్వారా ఎస్సారెస్పీ స్టేజీ-1 కింద 3.61 లక్షల ఎకరాలు, స్టేజీ- 2 కింద 3.36 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. తైబందీ ప్రకారం ఏప్రిల్ 8 వరకు కాలువలకు నీళ్లను విడుదల చేయాలి. అందుకు ట్రాన్స్‌మిషన్ నష్టాలతో మరో 18 టీఎంసీల కంటే ఎక్కువ జలాలు అవసరం. ప్రస్తుతం డెడ్‌స్టోరేజీ 5 టీఎంసీలు పోగా మిగిలేది 2 టీఎంసీలే. కరీంనగర్ పట్టణ ప్రజల దాహార్తినీ తీర్చాల్సి ఉంది.

శ్రీరాజరాజేశ్వర జలాశయం (మధ్యమానేరు)

పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం: 25.50 టీఎంసీలు

డిసెంబర్ నాటికి: 23.87 టీఎంసీలు

ప్రస్తుత నీటిమట్టం: 7.12 టీఎంసీలు

మూడు నెలల్లో 16.75 టీఎంసీలు ఖాళీ

ప్రస్తుతం ప్రాజెక్టు కింద 53 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఎల్‌ఎండీ దిగువ ఆయకట్టుకు జలాలను సరఫరా చేయాల్సి ఉంది. తైబందీ ప్రకారం ఏప్రిల్ 12వ తేదీ వరకు కాలువలకు నీళ్లను విడుదల చేయాల్సి ఉంది. అందుకు ట్రాన్స్‌మిషన్ నష్టాలను కలుపుకొని మరో 2 టీఎంసీల జలాలు అవసరం. కానీ ఆ పరిస్థితి లేదు.

జూ ం ా ల

పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం: 9.66 టీఎంసీలు

డిసెంబర్ నాటికి: 9.66 టీఎంసీలు

ప్రస్తుత నీటిమట్టం: 3.69 టీఎంసీలు

మూడు నెలల్లో 5.97 టీఎంసీలు ఖాళీ

రిజర్వాయర్ నుంచి భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, జూరాల కలిపి యాసంగిలో 1.20 ఎకరాలు సాగునీరందించాలి. ఏప్రిల్ 23వరకు కాలువలకు నీళ్లను విడుదల చేస్తామని సర్కారు చెప్పింది. ట్రాన్స్‌మిషన్ నష్టాలను కలుపుకొని మరో టీఎంసీ జలాలు అవసరం. డెడ్‌స్టోరేజీ పోగా అర టీఎంసీ జలాలు కూడా అందుబాటులో లేవు. అదీగాక ప్రాజెక్టు నుంచి మిషన్ భగీరథ నీళ్లు అందించాల్సి ఉంది.

సత్యమేవ జయతే



# ఎండకాలంలో సర్దీ.. రాష్ట్రంలో వారం రోజులుగా పెరుగుతున్న వైరల్ జ్వరం కేసులు



**దవాఖానలకు భారీగా పోటెత్తుతున్న వ్యాధి బాధితులు**

**- కలుషిత ఆహారం, పానీయాలతో బ్యాక్టీరియా వ్యాప్తి**

**- యాత్రలు చేసేవాళ్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి**

**- బయట ఆహారం తినకపోవడమే మంచిది: వైద్యులు**

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : రాష్ట్రంలో ఎక్కడ చూసినా చాలామందిలో దగ్గు, జలుబు, జ్వరం, గొంతునొప్పితో బాధపడుతున్నవారు కనిపిస్తున్నారు. అస్వస్థతతో రోగులు దవాఖానల బాట పడుతున్నారు. సాధారణంగా వాన, చలికాలాల్లో వైరల్ ఫీవర్స్ విజృంభిస్తాయి. కానీ ఇప్పుడు ఎండాకాలంలోనూ కొన్ని రకాల బ్యాక్టీరియాల కారణంగా ఫీవర్ కేసులు నమోదవుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజులుగా వైరల్ జ్వరం కేసులు పెరుగుతున్నాయి. ప్రధానమైన దవాఖానలతో పాటు బస్తీ దవాఖానలు, పీహెచ్‌సీలు, ఏరియా దవాఖానలకు కోల్డ్ ఎలర్జీతో రోగుల తాకిడీ ఎక్కువయింది.

పొంచి ఉన్న కలరా ముప్పు?

వేసవిలో బ్యాక్టీరియా వేగంగా వృద్ధి చెందుతుంది. ఆహార పదార్థాలు ఎక్కువసేపు నిల్వ ఉండవు. ఉదయం వండిన ఆహార పదార్థాలు మధ్యాహ్నానికే పాడవుతాయి. ఆహారంలోని బ్యాక్టీరియా అధిక ఉష్ణోగ్రతలతో వేగంగా వృద్ధి చెందుతుంది. నిల్వ చేసిన, కలుషిత ఆహారం వల్ల టైఫాయిడ్, కలరా, హెపటైటిస్-ఎ, హెపటైటిస్-ఇ (కామెర్లు) తదితర వ్యాధులు సోకే ప్రమాదం ఉంటుంది. వేసవిలో కలుషిత ఆహార పదార్థాలు, కలుషిత నీటి వల్ల కలరా బారినపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. సకాలంలో సరైన వైద్యం అందించకపోతే అది ప్రాణాలకే ప్రమాదకరం. అత్యధికంగా విరేచనాలు కావడం వల్ల శరీరంలో నుంచి నీరు, లవణాలు బయటకు పోవడంతో డీహైడ్రేషన్‌కు గురవుతారు. రోగిలో బీపీ పడిపోతుంది. కిడ్నీలు, గుండె పనితీరు దెబ్బతింటుంది. రోగులు ప్రాణపాయ స్థితికి చేరుకుంటారని వైద్యులు చెప్తున్నారు.

కోల్డ్ ఎలర్జీకి కారణమయ్యే ఆహారాలు

కలుషితమైన చల్లని పానీయాలు

కలుషిత ఐస్‌క్యూబ్స్, ఐస్‌క్రీమ్స్, పళ్ల రసాలు, షర్బత్‌లు

ఫ్రిడ్జ్‌లో పెట్టి, తిరిగి వేడి చేసిన ఆహారం, నిల్వ ఉంచిన పదార్థాలు కోల్డ్ ఎలర్జీ లక్షణాలు

జలుబు, సుదీర్ఘకాలం దగ్గు, జ్వరం, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులు,

నీరసం, వాంతులు, విరేచనాలు, రైస్ వాటర్ స్టూల్(తెల్లటి విరేచనాలు).కలుషిత ఆహారంతో కోల్డ్ అలర్జీ వేసవి సెలవులు కావడంతో చాలామంది వివిధ యాత్రలకు వెళ్లి వస్తుంటారు. ఇలాంటి సమయంలో కొత్త ప్రాంతాల్లో ఆహారం పట్ల జాగ్రత్తలు అవసరం. కలుషిత ఆహారం, నీరు కారణంగా ఎలర్జీకి గురయ్యే ప్రమాదముంటుంది. జ్వరం, దగ్గు, జలుబు, గొంతునొప్పి లక్షణాలతో దవాఖానకు వచ్చే వారి సంఖ్య పెరిగింది. వారిలో ఇటీవల యాత్రలు చేసినవాళ్లే ఎక్కువగా ఉంటున్నారు. వేసవిలో వైరస్‌ల ప్రభావం పెద్దగా ఉండదు. కానీ బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. నిల్వ ఆహారాలు తీసుకున్నప్పుడు కలరా, టైఫాయిడ్ వ్యాధుల బారినపడే ప్రమాదముంది. ప్రజలు ఆహారం విషయంలో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి.



-డాక్టర్ రాజారావు,యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్

# భారతీయ రైల్వే సింగిల్ డేలో ఎన్ని వందల కోట్లు సంపాదిస్తుందో తెలుసా..?



భారతీయ రైల్వే సింగిల్ డేలో ఎన్ని వందల కోట్లు సంపాదిస్తుందో తెలుసా..?

సత్యమేవ జయతే - భారతీయ రైల్వే

భారతీయ రైల్వే నిత్యం కోట్లాది మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్నది. ప్రయాణికుల సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకొని భారతీయ రైల్వేలు వేలాది రైళ్లను నడుపుతున్నాయి. ఈ రైళ్లు దేశంలోని దాదాపు ప్రతి ప్రధాన భూభాగాన్ని ఒకదానితో మరొకదాన్ని కలుపుతున్నాయి. ఈ క్రమంలోనే భారతీయ రైల్వే దేశంలో అతిపెద్ద రవాణా వ్యవస్థగా నిలిచింది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థను వేగవంతం చేయడంలోనూ కీలక పాత్ర పోషిస్తున్నది. భారతీయ రైల్వేలు ప్రజా రవాణాకు, సరుకు రవాణాలో ముఖ్య భూమిక పోషిస్తున్నది. దాంతో వ్యాపారులు ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి తక్కువ ఖర్చుతోనే వస్తువులను పంపడం పంపొచ్చు. రవాణా కోసం చాలామంది ఎక్కువ రైళ్లనే ఆశ్రయిస్తుంటారు. ఈ క్రమంలో భారతీయ రైల్వేకు ఒక రోజు ఎంత ఆదాయం వస్తుందో చాలామందికి తెలియదు. మీడియా నివేదికల ప్రకారం.. భారతీయ రైల్వేలు ప్రతిరోజూ రూ.400కోట్లు సంపాదిస్తున్నాయి. సరుకు రవాణాతో భారీగా ఆదాయం సమకూరుతున్నది. భారతీయ రైల్వేల నెలవారీ ఆదాయం దాదాపు రూ.12వేలకోట్లు. భారతీయ రైల్వేలు దేశవ్యాప్తంగా వేల సరుకు రవాణా రైళ్లను నడుపుతున్నాయి. లక్షల టన్నుల వస్తువులను ఒకటి నుంచి మరొకటి చేరవేస్తున్నాయి. గూడ్స్ రైళ్లతో పాటు, ప్యాసింజర్ రైళ్లు కూడా భారతీయ రైల్వేలకు చాలా ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నాయి. గూడ్స్ రైళ్లు, ప్యాసింజర్ రైళ్లతో పాటు, రైల్వేలు జారీ చేసే స్క్రాప్ టెండర్ల నుంచి రైల్వేలు ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నాయి. భారతీయ రైల్వేలు దేశంలో ఉపాధి వనరు. దేశంలో లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నది. ఇందులో రైల్వే ఉద్యోగులతో పాటు తయారీ రంగం, ప్లాట్‌ఫామ్‌లపై, రైల్వే స్టేషన్లలో పలువురు వ్యాపారాలు చేస్తుండగా.. మరికొందరు ఆహార పదార్థాలు, ఇతర వస్తువులు అమ్ముకుంటూ జీవనోపాధి పొందుతున్నారు.

## : సంగారెడ్డి జిల్లాలో గురుకుల విద్యార్థి మృతి.. పాఠశాల సిబ్బందే కారణమా?



సత్యమేవ జయతే - నారాయణఖేడ్

నారాయణఖేడ్ : కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యానికి మరో గురుకుల విద్యార్థి బలయ్యాడు. సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం నల్లవాగు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ నిర్లక్ష్యంతోనే విద్యార్థి మృతిచెందాడని తల్లిదండ్రులు, బంధువులు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని గురుకుల పాఠశాల ముందు ధర్నాకు దిగారు.

వివరాల్లోకి వెళ్తే.. పెద్ద శంకరంపేట మండలం చీలపల్లి గ్రామానికి చెందిన దార నిఖిల్ కుమార్ (14) సిర్గాపూర్ మండలం పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. ఆహారం బాగోలేకపోవడంతో వారం రోజులుగా అతను సరిగ్గా భోజనం చేయడం లేదు. దీంతో విద్యార్థి ఆరోగ్యం విషమించింది. ఈ విషయాన్ని నిఖిల్ తల్లిదండ్రులకు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తెలియజేశాడు. కంగారుపడిపోయిన తల్లిదండ్రులు వెంటనే పాఠశాలకు చేరుకుని.. నిఖిల్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లారు. నారాయణఖేడ్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లగా.. సంగారెడ్డికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. అక్కడ ప్రైవేటు ఆస్పత్రిలో పరీక్షలు చేసిన వైద్యులు.. పరిస్థితి విషమంగా ఉందని.. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తీసుకెళ్లాలని సూచించారు. హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం విద్యార్థి నిఖిల్ మృతిచెందాడు.

గురుకుల పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యంతోనే తమ బిడ్డ మరణించాడని విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు ఆరోపించారు. విద్యార్థి మృతదేహంతో గురుకుల పాఠశాల ముట్టడికి యత్నించారు. దీనిపై పోలీసులకు సమాచారం అందడంతో మార్గమధ్యలోనే వారిని అడ్డుకుని.. పాఠశాల వైపునకు రాకుండా అడ్డుకున్నారు. ఈ క్రమంలో వారు రోడ్డుపైనే బైఠాయించి ధర్నాకు దిగారు. రూ.10లక్షల ఎక్స్‌గ్రేసియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

గురుకులాలపై నిర్లక్ష్యం తగదన్న మాజీ ఎమ్మెల్యే

కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో గురుకులాలు అధ్వాన్నంగా తయారయ్యాయని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆరోపించారు. విద్యార్థి నిఖిల్ తల్లిదండ్రులు, బంధువులు, దళిత సంఘాల నాయకులు చేపట్టిన ధర్నాకు ఆయన మద్దతు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు భోజనం అందించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గురుకులాలు అధ్వాన్నంగా తయారై విద్యార్థుల పాలిట శాపాలుగా మారిపోయాయని ధ్వజమెత్తారు. నిర్లక్ష్యం వహించిన పాఠశాల ప్రిన్సిపల్‌పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా విద్యార్థి కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేసియా చెల్లించి ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబం ఆందోళన గురించి తెలియగానే నారాయణఖేడ్ ఆర్డీవో అశోక చక్రవర్తి నల్లవాగు గురుకుల పాఠశాలకు చేరుకున్నారు. ఘటన గురించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలల ఆర్‌సీవో నిర్మలతో ఫోన్‌లో మాట్లాడారు. దీనికి స్పందించిన ఆమె.. విద్యార్థి అంత్యక్రియల కోసం రూ.50 వేల నగదు అందజేసి, ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో శాంతించి, ధర్నాను విరమించారు.

## కుక్క కాటు బాధితుని పరామర్శించిన బి ఆర్ రాష్ట్ర యువ నాయకులు రాజేందర్ గౌడ్ బాధితుడికి భరోసా ఆర్థిక సహాయం అందజేత...



సత్యమేవ జయతే. వికారాబాద్ జిల్లా.వికారాబాద్ పట్టణ%శీ% లో వీధి కుక్కదాడి చేసిన విషయని తెలుసుకున్న బి ఆర్ రాష్ట్ర నాయకులు రాజేందర్ గౌడ్.వారి ఇంటికి వెళ్లారు

మోతిబాగ్ కాలనిలో వీధి కుక్క కాటుకు గురైన దివ్యాంగుడు బాల్ రాజు గౌడ్ ను రాజేందర్ గౌడ్ పరామర్శించారు, వికారాబాద్

శివరాం నగర్ కాలనీలోని బాధితుడు బాల్ రాజ్ గౌడ్ నివాసానికి వెళ్లి పరామర్శించి వైద్యపరంగా కూడా ఆదుకుంటామని భరోసా ఇచ్చి ఆర్థిక సహాయాన్ని అందజేశారు,

ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ గత సంవత్సరం పైగా వీధి కుక్కల బెడద నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన ప్రభుత్వ యంత్రాంగంలో చలనం లేదని అన్నారు,

వీధి కుక్కల బెడదతో తల్లిదండ్రులు తమ పిల్లలను బయటకు పంపాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు పాలకులు దీనిపై దృష్టి సారించి వీధి కుక్కల నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు

## బ్లిస్ బర్గ్ ఫ్యూచర్ సంస్థ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాల ప్రధానం



సత్యమేవ జయతే - కాచిగూడ

కాచిగూడ : భారతీయ సంప్రదాయాల్లో భారతీయులకు తొలి పండుగ ఉగాది పండుగ అని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి అన్నారు. బ్లీస్ బర్గ్ ఫ్యూచర్ సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షుడు నీలం సుఖేందర్ అధ్యక్షతన శనివారం ఉగాది సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్తలకు ఉగాది పురస్కారాలను అందజేశారు. ముఖ్యఅతిథిగా కుమారస్వామి హాజరై మాట్లాడారు. దేశవ్యాప్తంగా భారతీయులు వైభవంగా జరుపుకునే తొలి పండుగ ఉగాది అని, ఈ ఉగాది పండుగ షడ్రుచులు అయినా తీపి, కారం, ఉప్పు, పులుపు,వగరు, చేదుల కలయికతో ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డైరెక్టర్ వాసు, ఆర్కే జైన్, డాక్టర్ హరికుమార్, డాక్టర్ వినయ్ కుమార్ కు ఉగాది పురస్కారాలు ఆయన అందజేశారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి





సత్యమేవజయతేబినారాయణఖేడ్‌నారాయణఖేడ్ పట్టణంలోని హష్మీ మజీద్లో రంజాన్ పర్వదినం సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసి ఉపవాస దీక్షలు విరమింపజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, మండల మాజీ కోషన్స్ సభ్యులు నవాబ్,మాజీ ఎంపీటీసీ ముజామిల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, నాయకులు ఉబెద్, అబ్బు పటేల్, చింటు నరేష్, సలీం,నాథక్, ముజీబ్, తదితరులు ఉన్నారు

## వైద్యురాలిపై సామూహిక అత్యాచారం జరగలేదు.. ఆర్‌జీకార్ ఘటనపై కోర్టుకు సీబీఐ నివేదిక




సత్యమేవ జయతే - కోల్కతా కోల్కతా : కోల్‌కతా ఆర్‌జీకార్ వైద్య కళాశాల ట్రైనీ డాక్టర్‌పై లైంగిక దాడి, హత్య కేసు దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై విచారణ జరుపుతున్న కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ కోల్‌కతా హైకోర్టుకు తన నివేదికను సమర్పించింది. ఆ నివేదికలో వైద్యురాలిపై సామూహిక అత్యాచారం జరగలేదని పేర్కొంది. దర్యాప్తు సమయంలో సేకరించిన అన్ని ఆధారాలు, నిపుణుల అభిప్రాయాలు వైద్యురాలిపై జరిగింది సామూహిక అత్యాచారం కాదని సూచిస్తున్నాయని స్పష్టం చేసింది.

సీబీఐ తరఫున న్యాయవాది డిప్యూటీ సొలిసిటర్ జనరల్ రాజ్‌దీప్ మజుందార్ ఘటనాస్థలం నుంచి సేకరించిన అన్ని డీఎన్‌ఏ నమూనాలకు ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా ఉన్న వైద్యులతో కూడిన 14 మంది సభ్యుల మెడికల్ బోర్డు ఈ పరీక్ష ఫలితాలను పరీక్షించిందన్నారు. ఏ ఫోరెన్సిక్ ఆధారాలు కూడా సామూహిక అత్యాచారం జరిగినట్లు నిర్ధారించలేదని స్పష్టం చేశారు. డీఎన్‌ఏ ప్రొఫైలింగ్ దోషిగా తేలిన నిందితుడు సంజయ్ రాయ్ ప్రమేయాన్ని మాత్రమే నిర్ధారించినట్లు కోర్టుకు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి సాక్ష్యాలు నాశనం చేయడంతో పాటు పలువురి అధికారుల ప్రమేయం ఉందనే ఆరోపణలపై విచారణ జరుగుతోందన్నారు.కాగా, 2024 ఆగస్టు 9న కోల్‌కతాలోని ఆర్‌జీకార్ ఆసుపత్రిలో సెమినార్ రూమ్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం కాగా ఆర్‌జీకార్ దవాఖాన డాక్టర్లు, వైద్య విద్యార్థులు సుదీర్ఘకాలం ఆందోళనలు నిర్వహించారు. ఘటన అనంతరం ఆసుపత్రి ఆవరణలోని సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా సంజయ్ రాయ్‌ని ఆగస్టు 10న కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఈ కేసును సీబీఐ విచారించింది.

ప్రధాన నిందితుడిగా సంజయ్ రాయ్ పేరును ఛార్జ్‌షీట్‌లో చేర్చి కోర్టుకు సమర్పించింది. దీనిపై విచారణ జరిపిన కోల్‌కతాలోని సీల్దా కోర్టు.. సంజయ్ రాయ్‌ని దోషిగా నిర్ధారించింది. ఈ మేరకు దోషికి శిక్ష ఖరారు చేసింది. అతడికి జీవితఖైదు విధిస్తూ ఈ ఏడాది జనవరి 20న తీర్పు వెలువరించింది. అతడికి రూ.50 వేలు జరిమానా కూడా విధించింది. అంతేకాదు బాధిత కుటుంబానికి రూ.17లక్షల పరిహారం ఇవ్వాలని పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. అయితే, కోర్టు తీర్పుపై బాధిత కుటుంబ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దోషికి మరణశిక్ష విధించాలంటూ వైద్యురాలి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## పాడి రైతుల సమావేశంలో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి గుత్తా అమిత్ రెడ్డి



సత్యమేవజయతేబినారాయణఖేడ్ నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ గ్రామ శివారులో గల విజయ పాల కేంద్రం దగ్గర ఈరోజు తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లి.(విజయ పాలు) పాడి రైతుల సమావేశంలో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి గుత్తా అమిత్ రెడ్డి %ు+ణణజఖీ% లిమిటెడ్ ఛైర్మెన్

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశం లో మరియు మన రాష్ట్రం లో గతంలో కన్న ఇప్పుడు పాల ఉత్పత్తి మరియు పాల యొక్క వినియోగం ఎంతగానో పెరిగిందన్నారు గత కొన్ని నెలలుగా పాడి రైతులకు పాల బకాయిలు విజయ డైరీ చెల్లించేది ఉంటే స్వయంగా నేనే గుత్తా అమిత్ రెడ్డి కి ఫోన్ చేసి మా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని విజయ డైరీ పాడి రైతులకు కొన్ని నెలలుగా బకాయిలు చెల్లించాలని అడగగా గారు వెంటనే స్పందించి బకాయిలను చెల్లించారని దీనికి గాను వారికి మా ప్రాంత పాడి రైతుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మరియు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువవికాస్ పథకం ద్వారా నిరుద్యోగులకు రుణాలను ఇచ్చి వారి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు అదేవిధంగా రాజీవ్ యువవికాస్ ద్వారా డైరీ పార్లర్ లను గానీ పాల ఉత్పత్తి కేంద్రాలను కూడా ఈ పథకం ద్వారా ఏర్పాటు చేసుకోవచ్చు అని ఎమ్మెల్యే తెలిపారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గత కొన్ని నెలల పాల పెండింగ్ బిల్లులను కూడా ముఖ్యమంత్రి ని అడగగానే అప్పటికప్పుడు బిల్లులను చెల్లించారు పాడి రైతులకు మా ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు తదనంతరం పాడి రైతులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే మరియు చైర్మన్ కు విన్నవించగా వారూ ఇరువూరు సానుకూలంగా స్పందించి తప్పకుండా మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు

ఈ కార్యక్రమంలో మాణిక్ రెడ్డి విజయ డైరీ పాల కేంద్రం ఖేడ్ అధ్యక్షులు జీవన్ బోజీ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ చౌహాన్ కాంగ్రెస్ నాయకులు నరసింహ రెడ్డి సీడీసీ మాజీ చైర్మెన్ యాదవ రెడ్డి మాజీ సర్పంచ్ సర్ధార్ నాయక్ మచ్చెందర్ రెడ్డి అశోక్ దుర్గయ్య,మరియు పాడి రైతులు ఖేడ్ నియోజకవర్గ వివిధ గ్రామాల విజయ డైరీ సంఘం సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి కార్యకర్తలను పరామర్శించిన ఎంపీ రఘునందన్ రావు.





సత్యమేవ జయతే/హత్నూర :హత్నూర మండలం రెడ్డి ఖానాపూర్ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తలపై రెండు వర్గాల ఘర్షణలో కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.ఈ నేపథ్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు సంగారెడ్డి జిల్లా కంది జైలును సందర్శించి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జరిగిన ఎమ్మెల్యే,ఎంపీ ఎన్నికలలో బిజెపి పార్టీకి వచ్చిన గణనీయమైన ఓట్లు, బిజెపి పార్టీకి పెరుగుతున్న మద్దతు దృష్ట్యా జీవించుకోలేక స్థానిక ఎస్సైతో కుమ్మక్కై బిజెపి నాయకుల,కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదు చేశారని ఆరోపణలు చేశారు. కార్యకర్తలపై కక్షపూరితంగా కేసులు నమోదు చేయడంపై మండిపడ్డారు. అమాయకులైన యువకులపై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ప్రత్యక్షంగా హత్నూర పోలీస్ స్టేషన్ ముట్టడికి సిద్ధమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, జిల్లా నాయకులు కొండపూర్ జగన్, మండల అధ్యక్షుడు నాగప్రభు గౌడ్,నాయకులు సతీష్, మల్లారెడ్డి, ప్రభాకర్, రాజు, శ్రీశైలం, మల్లేష్, సాయిరాం బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిసి ఎస్ టీ ఎస్ సి లు రాజకీయాలే వృత్తిగా స్వీకరించాలి.సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా బీసీ ఎస్ సి ఎస్ టీ లు ముఖ్యమంత్రి సింహాసనం స్వాధీనం చేసుకోవాలి. బి సి ఎస్ టీ ఎస్ సి రైట్స్ %డ% రాజ్యాధికార సాధన జేపీసీ ఆవిర్భావం




మార్చ్ 31 సోమవారం నాడు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోబీసీ ఎస్ సి ఎస్ టీ లు వేల సంవత్సరాలుగా అగ్రకులాల నాయకత్వంలో అనేక తప్పుడు ఉద్యమాలలో పాల్గొని సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా దోపిడీకి గురవుతున్నారు. బీసీ ఎస్ టీ ఎస్ సి లను "పూలే, అంబేద్కర్, కాన్షీరాం" ల రాజకీయ తాత్విక ఆలోచన పునాదుల మీద "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, పండగల సాయన్న ముదిరాజ్, కొండా లక్ష్మణ్ బాపూజీ, చాకలి ఐలమ్మ, సమ్మక్క, సారక్క" ల యుద్ధ ప్రేరణతో "తెలంగాణ గడ్డ మీద బీసీ ఎస్ టీ ఎస్ సి ల రాజ్య స్థాపన" కోసం వివిధ అగ్రకుల పార్టీల నాయకత్వంలో పని చేస్తున్న నాయకులు, కార్యకర్తలు బహుజన రాజ్యాధికార సాధన కోసం ఒక్క వేదికగా ఏర్పాటు కావాల్సిన సమయం, సందర్భం అనివార్యం. కావున బహుజనులు సింహాల వల్లే సమాజానికి నాయకత్వం వహించి రెడ్డి, రావుల రాజకీయాలను సమాధి చేయడానికి ముందుకు రావాలని, జేఏసీ ఆవిర్భావ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని వికారాబాద్ జిల్లా జేపీసీ తెలియజేయడం జరిగింది

## సబితా రెడ్డి ని కలిసిన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్.



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా ..శనివారం హైదరాబాద్ లోని తన నివాసంలో మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారిని వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కలిసి మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా నియమితులైన వికారాబాద్ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ వికారాబాద్ పట్టణ జనరల్ సెక్రెటరీ గాండ్ల మల్లికార్జున్‌లి, వికారాబాద్ మండల అధ్యక్షులు నారెగూడెం మహిపాల్ రెడ్డివికారాబాద్ మండల కార్యనిర్వాహక అధ్యక్షులు పడిగళ్ళ అశోక్మరియు వికారాబాద్ మండల జనరల్ సెక్రెటరీ శివ కుమార్

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి వికారాబాద్ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## రాజమండ్రిలో అనుమానాస్పద మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ కి క్యాండిల్ ర్యాలీ తో సంతాపం




వరంగల్ ,మార్చి 29 (సత్యమేవ జయతే) ప్రవీణ్ పగడాల తన మృతికి సంతాపం తెలుపుతూ పాస్టర్ మృతికి గల కారణాలపై ప్రభుత్వం దర్యాప్తు ముమ్మరం చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్ పోచమ్మ మైదానం కూడలిలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించిన ట్రై సిటీస్ యూత్ ఫెలోషిప్ క్యాండిల్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను అనిల్ శోభారాణి 18వ డివిజన్ కార్పొరేటర్ వస్కుల బాబు 22వ డివిజన్ కార్పొరేటర్ బసవరాజు కుమార్ త్రినగర క్రైస్తవ యువజన సమాజ్ పాపయ్య పేట ఐ పి సి సంఘం పెద్దలు సభ్యులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఇఫ్తార్ విందు ఇచ్చిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్..







సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ పట్టణంలోరంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యంలో సత్యభారతి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన వికారాబాద్ నియోజకవర్గ స్థాయి ఇఫ్తార్ విందులో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ రంజాన్ పండుగ చేసుకోవడం ఎంతో పవిత్ర మని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి సత్యనారాయణ తస్వార్ అల్లి తదితరులు పాలుగోన్నారు

## కుక్క కాటు బాధితుని పరామర్శించిన బి ఆర్ రాష్ట్ర యువ నాయకులు రాజేందర్ గౌడ్



బాధితుడికి భరోసా ఆర్థిక సహాయం అందజేత... సత్యమేవ జయతే. వికారాబాద్ జిల్లా.వికారాబాద్ పట్టణ%శీ% లో వీధి కుక్కదాడి చేసిన విషయని తెలుసుకున్న బి ఆర్ రాష్ట్ర నాయకులు రాజేందర్ గౌడ్.వారి ఇంటికి వెల్లారు

మోతిబాగ్ కాలనిలో వీధి కుక్క కాటుకు గురైన దివ్యాంగుడు బాల్ రాజు గౌడ్ ను రాజేందర్ గౌడ్ పరామర్శించారు, వికారాబాద్

శివరాం నగర్ కాలనీలోని బాధితుడు బాల్ రాజ్ గౌడ్ నివాసానికి వెళ్లి పరామర్శించి వైద్యపరంగా కూడా ఆదుకుంటామని భరోసా ఇచ్చి ఆర్థిక సహాయాన్ని అందజేశారు, ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ గత సంవత్సరం పైగా వీధి కుక్కల బెడద నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన ప్రభుత్వ యంత్రాంగంలో చలనం లేదని అన్నారు,

వీధి కుక్కల బెడదతో తల్లిదండ్రులు తమ పిల్లలను బయటకు పంపాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు పాలకులు దీనిపై దృష్టి సారించి వీధి కుక్కల నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు

సత్యమేవ జయతే



## ఎడిటోరియల్

### మావోయిస్టులతో చర్చలే పరిష్కారం!



ఒక హక్కును మనం కోరుకోవాలంటే దానికి చట్టంలోనైనా సంప్రదాయంలోనైనా గుర్తింపు ఉండాలి. రెండింటిలోను లేని హక్కు మనకు కావాలంటే రెండింటినీ గుర్తించని వారి అండ కావాలి. (ఆ హక్కు ఇప్పటికున్న చట్టాన్నీ, సంప్రదాయాన్నీ దాటిపోయేది కావచ్చు. లేదా ఏ చట్టమూ ఏ సంప్రదాయమూ ఒప్పుకోజాలనిది కావచ్చు.) అంటారు మానవ హక్కుల నేత డాక్టర్ కే. బాలగోపాల్. ఇది మావోయిస్టులు, పాలకులు ఇరువర్గాలు పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశం. పౌర సమాజం సైతం ఆలోచించాల్సిన అంశం. ఇప్పుడు డాక్టర్ కే. బాలగోపాల్ విశ్లేషణ మరింత చర్చ జరుగాల్సిన సందర్భమిది.ఎందుకంటే క్రమంగా మావోయిస్టుల భావజాలానికి బహిరంగంగా ప్రజలు అండగా నిలిచే పరిస్థితి లేదు. మావోయిస్టులు కోరుకునే వ్యవస్థను ప్రజలు తమ హక్కుగా భావించే పరిస్థితి కూడా లేదు. ఇదే పాలకులకు వరంగా మారి చట్టంలోనూ సంప్రదాయంలోనూ లేని కొత్త హక్కు అన్నట్లుగా ఆపరేషన్ కగార్ పేరుతో ఈ దేశపౌరులపైనే ( మావోయిస్టులు కూడా మనుషులే, ఈదేశ పౌరులే అనే భావంతో చెప్తున్న మాట ఇది ) ఈ దేశ సైన్యంతో యుద్ధం చేయిస్తున్నారు. మరోవైపు తమ భావజాలాన్ని ప్రశ్నించినా లేదా ఏమాత్రం అభ్యుదయంగా ఆలోచించినా వారిని ప్రమాదకరంగా భావించి మేధావులు, జర్నలిస్టులు, రచయితలు, ప్రజాస్వామికవాదులు అనేక మందిపై, ఉపా, దేశద్రోహం చట్టం క్రింద అర్బన్ నక్సలైట్ల పేరుతో జైలుపాలు చేశారు. చేస్తూనే ఉన్నారు.ఇప్పటికీ వారంతా హక్కుల నేపథ్యం, కేవలం ప్రగతిశీల భావాలు కలిగి ఉన్న నేరానికి ఏళ్ళ తరబడి విచారణ ఖైదీలుగా జైళ్ళలో మగ్గుతుండగా, మరి కొందరు కోర్టుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి ఉంది. పాలకులు తమకు వ్యతిరేక భావజాలాన్ని గానీ, తనకు వ్యతిరేక పక్షాలను గానీ సహించలేకపోతుందనే ఆరోపణల్లో నిజం లేకపోలేదు. ఎందుకంటే ప్రజాస్వామ్య భావన పలుసందర్భాల్లో అపహాస్యం చేయబడుతూనే ఉంది. దేశంలో కీలకమైన రైతులు, కార్మికుల విషయంలో తెచ్చిన చట్టాలు కూడా ఇందుకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. మూడుసార్లు ఢిల్లీ సిఎంగా పని చేసిన కేజ్రీవాల్ను తీవ్రవాదుల మద్దతుదారుగా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అర్బన్ నక్సలైట్ గా ముద్రవేయడం ప్రతిపక్షాలను సహించలేని అసహనం నుండి ఉద్భవించిన విమర్శలే. ఇవన్నీ పాలకుల తీరుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.అయితే ముందే చెప్పినట్లుగాఒక హక్కును మనం కోరుకోవాలంటే దానికి చట్టంలోనైనా సంప్రదాయంలోనైనా గుర్తింపు ఉండాలి. రెండింటిలోను లేని హక్కు మనకు కావాలంటే రెండింటినీ గుర్తించని వారి అండ కావాలి. ఈ విషయం సరిగ్గా ఇప్పుడు మావోయిస్టులు, పాలకులు అన్వయించుకున్నప్పుడు ఖచ్చితంగా ఒక ప్రశ్న తలెత్తుతుంది. మావోయిస్టులు చట్టంలోనూ, సంప్రదాయంలోనూ లేని హక్కు కోసం వారి ఆచరణ ఉన్నట్లు పాలకులు భావించినట్లైతే మరి ఏ చట్టంలోను ఏ సంప్రదాయంలో ఉన్న హక్కులాగా ఆపరేషన్ కగార్ పేరుతో పాలకులు మావోయిస్టులపై యుద్దానికి దిగినట్లు..? చట్టంలో ఉన్నహక్కును, ప్రజాస్వామ్యయుతంగా, రాజ్యాంగబద్ధంగా, రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛా హక్కును ఉపయోగించుకునే మేధావులు, జర్నలిస్టులు, రచయితలు, ప్రజాస్వామ్యిక వాధులపై అర్బన్ నక్సల్స్ ముద్రవేసి, ఆ పేరుతో చంపడమో, లేక బంధించడమో, లేక కేసులు పెట్టి భయపెట్టడమో చేస్తున్నారంటే ఏ చట్టంలోని, ఏ సంప్రదాయంలోని హక్కుతో పాలకులు చేస్తున్నట్లు..? ఇప్పటివరకు అధికారిక సమాచారం ప్రకారం 20214 %-% 2022 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా 8719 'ఉపా' కేసులు నమోదయ్యాయంటే అతిశయోక్తి కాదు. అయితే వాటిలో శిక్షలు పడినవి 222 మాత్రమే. ఆ ఎనిమిదేండ్లలో 14,809 మంది ఉపా కింద అరెస్టయితే, 356 మందిపైనే నేరాభి యోగాలు రుజువయ్యాయి. ఉపా కేసుల బనాయింపు పాలకుల కనుసన్నల్లోనే సాగుతోందనడానికి ఈ గణాంకాలే నిదర్శనం. ఈ చర్యలను ప్రజాస్వామ్య పాలనకగా చూడగలమా..?ఇక మావోయిస్టులపై యుద్ధంలో 2000వ సంవత్సరం నుండి 2025 మార్చ్ 21 వరకూ భారత దేశవ్యాప్తంగా 5549 సంఘటనలు నమోదు అయినట్లు ఒక అంచన. ఈ సంఘటనలల్లో పోలిసులు, భద్రత దళాల మరణాల సంఖ్య 2704 కాగా, మావోయిస్టుల మరణాల సంఖ్య 4712 మందిగా ఉన్నది.

## ఎవరి లిమిటేషన్లు వారివి!



నిజానికి రేవంత్ రెడ్డి ఒక జాతీయ రాజకీయ పార్టీకి సంబంధించిన నాయకుడు. కాంగ్రెస్ పార్టీ దక్షిణాదినే కాకుండా ఉత్తరాదిన, మధ్యభారతంలో కూడా తన పార్టీ ప్రయోజనాలను గురించి ఆలోచించవలసిన అవసరం ఉంటుంది. అయిన ప్పటికీ దక్షిణాది సమస్యను తీసుకొని ముందుకు పోవడానికి రేవంత్ ఉద్యుక్తులయ్యారంటే బహుశా కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం కూడా దీనికి అను కూలంగానే ఉండి ఉండవచ్చు. దక్షిణాదిలో ఎలా పాగా వేయాలా అని ఆలోచిస్తున్న భారతీయ జనతా పార్టీకి ఈ డీలిమిటేషన్ వ్యవహారం తల నొప్పిగా తయారు కాబోతున్నది అన్నది స్పష్టం.ఒకవైపు జనాభాను పెంచుకుందామని మాట్లాడుతు న్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డీలిమిటేషన్ విషయం మాత్రం మాట్లాడటం లేదు. ఒకప్పుడు కేంద్రాన్ని, ఉత్తరాది పెత్తనాన్ని ఊగిపోతూ వ్యతిరేకించిన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ అంశం మీద నోరు తెరవడానికి కూడా సిద్ధంగా లేరు. తమ మీద హిందీ రుద్దడాన్ని సహిం చబోమంటూ తమిళనాడులో ఉద్యమం చేయడానికి అక్కడి అధికారపక్షంతో సహా పలు వర్గాలు సిద్ధమవు తున్న తరుణంలో దాన్ని వ్యతిరేకిస్తూ బహిరంగసభల్లో మాట్లాడిన పవన్ కళ్యాణ్ డీలిమిటేషన్ వల్ల దక్షిణాదికి జరగబోతున్న నష్టాన్ని గురించి మాత్రం పల్లెత్తు మాట అనడం లేదు.

ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం ప్రతిపక్షంగా ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక మంచి అవకాశాన్ని జారవిడుచుకున్నారేమో అనిపిస్తోంది. డీలిమిటేషన్ ను జనాభా ప్రాతిపదికన చేయవద్దని ప్రధానమంత్రిని కోరుతూ ఒక లేఖ రాసి ఊరుకు న్నారాయన. ఆయన ఈ అవకాశాన్ని ఉపయోగిం చుకుని ఉంటే రాజకీయంగా బాగుండేది. అలా కా కుండా కేవలం ప్రధానమంత్రికి లేఖ రాసి ఊరుకోవ దంవల్ల ఆయన భారతీయ జనతా పార్టీకి అనుకూలం గా ఉన్నాడనే వాదనకు బలం చేకూర్చినట్టయింది.

జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరపకూడదని, అలా జరిగితే దక్షిణాదికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదిస్తున్న తరుణంలో, మిగతా దక్షిణాది రాష్ట్రాలు ఇదే బాటలో నడవడానికి సంసిద్ధమవుతున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజకీయ పక్షాలు మాత్రం ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో పడ్డట్టు కనిపిస్తున్నది. గత వారం చెన్నైలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ నాయకత్వంలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల రాజకీయ పక్షాల సమావేశానికి కర్ణాటక నుంచి అక్కడి ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్, కేరళ నుంచి ముఖ్యమంత్రి పినరయి విజయన్, తెలంగాణనుంచి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రతిపక్షంనుంచి కెటి రామారావు తదితరులు హాజరై డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా బలమైన గొంతుక వినిపించిన తర్వాత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదుపరి సమావేశం హైదరాబాదులో జరుగుతుందని ప్రకటించి శాసనసభలో ఏకగ్రీవ తీర్మానాన్ని కూడా చేయించి కేంద్రం మీద డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించారు.

నిజానికి రేవంత్ రెడ్డి ఒక జాతీయ రాజకీయ పార్టీకి సంబంధించిన నాయకుడు. కాంగ్రెస్ పార్టీ దక్షిణాదినే కాకుండా ఉత్తరాదిన, మధ్య భారతంలో కూడా తన పార్టీ ప్రయోజనాలను గురించి ఆలోచించవలసిన అవసరం ఉంటుంది. అయినప్పటికీ దక్షిణాది సమస్యను తీసుకొని ముందుకు పోవడానికి రేవంత్ ఉద్యుక్తులయ్యారంటే బహుశా కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం కూడా దీనికి అనుకూలంగానే ఉండి ఉండవచ్చు. దక్షిణాదిలో ఎలా పాగా వేయాలా అని ఆలోచిస్తున్న భారతీయ జనతా పార్టీకి ఈ డీలిమిటేషన్ వ్యవహారం తలనొప్పిగా తయారు కాబోతున్నది అన్నది స్పష్టం.

1976 లోనే శ్రీమతి ఇందిరాగాంధీ ఈ డీలిమిటేషన్‌ను 25 సంవత్సరాలపాటు నిలిపివేస్తూ రాజ్యాంగ సవరణ తీసుకొచ్చారు. ఆ లెక్కన 2001లో జరగాల్సిన డీలిమిటేషన్‌ను మళ్లీ ఎన్‌డిఎ ప్రభుత్వం అటల్ బిహారి వాజ్‌పేయి నాయకత్వంలో మరో 25 సంవత్సరాలపాటు వాయిదావేసింది. లెక్క ప్రకారం ఇక డీలిమిటేషన్ 2026లో జరగవలసి ఉంటుంది. ఈలోగా మరో 25 సంవత్సరాలపాటు డీలిమిటేషన్ వాయిదా వేయాలని కోరుతూ దక్షిణాది రాష్ట్రాలు తీర్మానాలు చేస్తున్నాయి. దీనికి కారణం ఉంది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలుపరిచిన కారణంగా దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తగ్గిపోవడం వల్ల ఈ సమస్య ఎదురవుతున్నదనేది స్పష్టం.

జనాభా లెక్కన గనుక ఇప్పుడు డీలిమిటేషన్ జరిగినట్టయితే దక్షిణాది రాష్ట్రాల్లో పార్లమెంటు స్థానాలు తగ్గడం ఖాయం. అందుకే దక్షిణాది రాష్ట్రాల రాజకీయ పక్షాలు డీలిమిటేషన్‌ను జనాభా ప్రాతిపదికన కాకుండా అభివృద్ధి సూచికల ఆధారంగా జరపాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ విషయంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా మొదలుకొని భారతీయ జనతా పార్టీకి సంబంధించిన ఇతర నాయకులు అనేకమంది మాట్లాడుతున్న మాటలు చాలా అస్పష్టంగా ఉన్నాయి. అవి మరిన్ని అనుమానాలకు దారితీసి దక్షిణాది నెత్తిమీద డీలిమిటేషన్ కత్తి వేలాడుతున్నదనే సందేహానికి మరింత బలం చేకూరుస్తున్నాయి.

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల తమిళనాడులోని కోయంబత్తూరు, తిరువణ్ణామలై, రామనాథపురం ప్రాంతాల్లో బిజెపి పార్టీ కార్యాలయాల ప్రారంభోత్సవానికి హాజరైన సందర్భంగా దక్షిణాది రాష్ట్రాలు డీలిమిటేషన్ వల్ల ఒక్క స్థానం కూడా కోల్పోబోవడం లేదని చెప్పారు తప్ప జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరపబోమనే హామీని మాత్రం ఇవ్వలేదు. మిగతా బిజెపి నాయకులు కూడా ఇదే పద్ధతిలో మాట్లాడుతున్నారు. తెలంగాణకు సంబంధించిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ గాని, ఇతరులు గాని ఇదే మాట చెబుతున్నారు. ఒక్క సీటు కూడా తగ్గబోదు అంటారే తప్ప జనాభా ప్రాతిపదికన జరపబోమనే మాట మాత్రం చెప్పడం లేదు.

కవైపు జనాభాను పెంచుకుందామని మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డీలిమిటేషన్ విషయం మాత్రం మాట్లాడటం లేదు. ఒకప్పుడు కేంద్రాన్ని, ఉత్తరాది పెత్తనాన్ని ఊగిపోతూ వ్యతిరేకించిన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ అంశం మీద నోరు తెరవడానికి కూడా సిద్ధంగా లేరు. తమ మీద హిందీ రుద్దడాన్ని సహించబోమంటూ తమిళనాడులో ఉద్యమం చేయడానికి అక్కడి అధికారపక్షంతో సహా పలు వర్గాలు సిద్ధమవుతున్న తరుణంలో దాన్ని వ్యతిరేకిస్తూ బహిరంగ సభల్లో మాట్లాడిన పవన్ కళ్యాణ్ డీలిమిటేషన్ వల్ల దక్షిణాదికి జరగబోతున్న నష్టాన్ని గురించి మాత్రం పల్లెత్తు మాట అనడం లేదు. భారతీయ జనతా పార్టీతో కలిసి కూటమిగా ఏర్పడి ప్రభుత్వాన్ని నడుపుతున్న కారణంగా తెలుగుదేశం, జనసేన పార్టీలు రెండూ ఆంధ్రప్రదేశ్‌కు నష్టం చెయ్యడానికి సిద్ధమవుతున్నట్టు అర్థమవుతున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ప్రతిపక్షంగా ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక మంచి అవకాశాన్ని జారవిడుచుకున్నారేమో అనిపిస్తుంది. డీలిమిటేషన్‌ను జనాభా ప్రాతిపదికన చేయవద్దని ప్రధానమంత్రిని కోరుతూ ఒక లేఖ రాసి ఊరుకున్నారాయన. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత సర్వస్వతంత్రులు. అటు తెలుగుదేశం, జనసేన పార్టీలకు ఉన్నమిత్రకూటమి సమస్య లేదు. ఇటు రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న జాతీయ పార్టీ కాంగ్రెస్‌కున్న ఉత్తరాది సమస్యలేదు. జగన్ మోహన్ రెడ్డి, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మంచి మిత్రులు. 2019లో జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టినప్పుడు ప్రమాణ స్వీకారోత్సవానికి స్టాలిన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

మొన్న చెన్నైలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల రాజకీయ నాయకుల సమావేశానికి కూడా జగన్ మోహన్ రెడ్డిని కలిసి డిఎంకె పార్టీ నాయకులు స్వయంగా ఆహ్వానించారు కూడా. ఆయన ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఉంటే రాజకీయంగా బాగుండేది. అలా కాకుండా కేవలం ప్రధానమంత్రికి లేఖ రాసి ఊరుకోవడంవల్ల ఆయన భారతీయ జనతా పార్టీకి అనుకూలంగా ఉన్నారనే వాదనకు బలం చేకూర్చినట్టయింది. ఒక విషయం అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్ పాల్గొంటున్న ఏ కూటమిలోనూ ఎటువంటి కార్యక్రమంలో కూడా పాల్గొనడానికి జగన్మోహన్ రెడ్డి ఇష్టపడకపోవచ్చు. ఎందుకంటే పార్టీ ప్రారంభించిన తొలినాటినుంచి కూడా ఆయన కాంగ్రెస్ పట్ల చాలా స్పష్టంగా వ్యతిరేకత ప్రకటిస్తూ వచ్చారు. కాంగ్రెస్ ఆయనకు చేసిన నష్టం అటువంటిది మరి. కానీ అలా అని దక్షిణాది రాష్ట్రాలన్నీ ఒక్కటే ఒక బలమైన నాయకత్వాన్ని ముందుకు తీసుకుపోయే క్రమంలో తానొక ముఖ్యపాత్ర నిర్వహించే అవకాశాన్ని ఆయన కోల్పోయారు.

తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పక్షానికి, ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న భారత రాష్ట్ర సమితికి పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. కానీ ఆ రెండు పక్షాలు డీలిమిటేషన్ అంశం మీద ఒకే రకమైన వాదన వినిపిస్తున్నాయి. చెన్నైలో స్టాలిన్ ఏర్పాటు చేసిన సమావేశానికి అధికార పక్షం నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందంతోపాటు ప్రతిపక్ష ప్రతినిధి బృందానికి మాజీ మంత్రి కెటి రామారావు నాయకత్వం వహించిన విషయం తెలిసిందే. దక్షిణాదికి జరగబోతున్న ఈ అన్యాయాన్ని ఎదిరించడానికి అన్ని రాజకీయపక్షాలు కలిసి ఉంటే కేంద్ర ప్రభుత్వంలోని భారతీయ జనతా పార్టీ వెనక్కు తగ్గే అవకాశాలు ఉండేవేమో. ఇప్పటికైనా దక్షిణాదిన అధికారంలోకి రావాలని ఆశిస్తున్న భారతీయ జనతా పార్టీ డీలిమిటేషన్ విషయంలో పట్టుదలకుపోతుందా అనేది సందేహాస్పదమే.

ప్రస్తుతం లోక్‌సభలో 24 శాతం స్థానాలు ఉన్న దక్షిణాది ఇప్పుడు జనాభా ప్రాతిపదికన గనుక డీలిమిటేషన్ జరిగినట్టయితే 19 శాతానికి పడిపోయే ప్రమాదం ఉన్నది. 24 శాతం స్థానాలు ఉన్నప్పుడే కేంద్రంనుంచి రాష్ట్రాలకు అందుతున్న నిధుల పరిస్థితి ఏమిటో శాసనసభలో రేవంత్ రెడ్డి వివరంగా చెప్పారు. తెలంగాణ రాష్ట్రం కేంద్రానికి పన్నుల రూపంలో ఒక రూపాయి చెల్లిస్తే అక్కడినుంచి తిరిగి 45 పైసలు మాత్రమే తెలంగాణకు వస్తున్నాయి. అదే బీహార్ రాష్ట్రం కేంద్రానికి ఒక రూపాయి చెల్లిస్తే ఆ రాష్ట్రానికి ఆరు రూపాయలు తిరిగి పంపిస్తున్నది కేంద్రం. అదేమంటే జనాభా ఎక్కువ ఉన్న రాష్ట్రాలకు ఎక్కువ ఆర్థిక సాయం అందాల్సిన అవసరం ఉందని కేంద్రం వాదన. పన్నుల రూపంలో మనం చెల్లిస్తున్న డబ్బు మనకు తిరిగి ఇచ్చే విషయంలో జరుగుతున్న ఈ అన్యాయాన్ని ఎదిరించాల్సిన అవసరం ఉందని చెప్పి రాష్ట్రాలు భావిస్తున్నాయి. మరో 25 ఏళ్లపాటు డీలిమిటేషన్ వాయిదా వేసినట్లయితే అప్పటికి జనాభా విషయంలో సమతుల్యత ఏర్పడే అవకాశం ఉంటుందని దక్షిణాది రాష్ట్రాల రాజకీయపక్షాల వాదన.

## చెట్లు నరకడం హత్యకన్నా ఘోరం



చంపడం కన్నా దారుణమని , నరికివేయబడిన ప్రతి చెట్టుకు రూ. లక్ష చొప్పున బాధ్యులకు సుప్రీం కోర్టు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పడం అపూర్వ సంఘటన. కాలుష్యం నుంచి తాజ్‌మహల్‌ను రక్షించడానికి చుట్టూ 10,400 కిలోమీటర్ల విస్తీర్ణంలో చెట్లను అక్రమంగా నరికివేయకుండా జాగ్రత్తలు తీసుకోవడానికి వీలుగా తాజ్ ట్రపీజియమ్ జోన్ ఏర్పాటైంది. దీని పరిధి లోని మథురబృందావన్ లోని దాల్మియా ఫామ్స్‌లో 454 చెట్లు అక్రమంగా నరికి వేయబడ్డాయి. ఈ చెట్ల నరికివేతకు బాధ్యుడైన శశ శంకర్ అగర్వాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం ధర్మాసనం తిరస్కరించింది. . పర్యావరణానికి హాని కలిగించే విషయంలో దయచూపకూడదని ఆగ్రహం వ్యక్తం చేసింది.నరికివేతకు గురైన 454 చెట్ల పచ్చదనాన్ని తిరిగి పునరుద్ధరించాలంటే కనీసం 100 సంవత్సరాలు పడుతుందని హెచ్చరించింది. ఈ తీర్పు ప్రాజెక్టుల పేరుతో అడ్డదిడ్డంగా అడవులను నరికివేస్తున్న ప్రస్తుత ప్రపంచానికి ఒక హెచ్చరిక అని చెప్పక తప్పదు. అడవులు భూమికి ఊపిరితిత్తులు వంటివి. గాలినిశుభ్రం చేయడమే కాదు, వాతావరణ సమతుల్యతను కాపాడుతుంటాయి.ఐక్యరాజ్య సమితి 2010 అంచనా ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ఏటా 16 మిలియన్ల టన్నుల అడవులు ధ్వంసం అవుతున్నాయి. ఇది అమెరికా లోని మిచిగన్ రాష్ట్ర పరిమాణంతో సమానం. దేశ వ్యాప్తంగా 30 మిలియన్ ఎకరాల అడవులు నాశనమవుతున్నాయి. సాధారణంగా ఒక చెట్టు ఒక కిలో కొత్త కలప తయారీకి 1.47 కిలోల కార్బన్‌డైయాక్సైడ్‌ను గ్రహించి 1.07 కిలోల ఆక్సిజన్ అందిస్తుంది.

ఎకరం విస్తీర్ణంలో గల చెట్ల నుంచి 18 మందికి జీవితాంతం సరిపడే ఆక్సిజన్ లభిస్తుంది. ఆఫ్రికా ఖండంలో కోట్ల సంఖ్యలో మొక్కలు నాటే ఉద్యమాన్ని చేపట్టినందుకు ప్రొఫెసర్ వంగరి మథమ్ 2004 లో నోబెల్ బహుమతిని సాధించ గలిగారు. కార్బన్‌డైయాక్సైడ్‌ను గ్రహించడంలో వెదురు వనాలు కీలక పాత్ర వహిస్తాయని పర్యావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. బీమా రకం వెదురు మొక్కల్లో ఒక మొక్క ఒక సంవత్సర కాలంలో 500 కిలోల కార్బన్‌డైయాక్సైడ్‌ను గ్రహించి 350 కిలోల ఆక్సిజన్‌ను విడుదల చేస్తుంది. భూమిపై 33 శాతం అడవులు ఉన్నప్పుడే మనం పీల్చేందుకు గాలి లభిస్తుంది.1739 లో బెంజిమిన్ ఫ్రాంక్లిన్ నేతృత్వంలో ఫిలడెల్ఫియా నగరవాసులు వ్యర్థపదార్థాల నిర్మూలనను ఒక ఉద్యమంగా చేపట్టి పర్యావరణ ఉద్యమానికి అంకురార్పణ చేయగా, 1949లోఆల్డోలియో పాల్డ్ అనే అమెరికా పర్యావరణ వేత్త తన రచనల ద్వారా పర్యావరణ కాలుష్యం వల్ల సమాజం ఎదుర్కొనే సమస్యలను ఎత్తి చూపడం జరిగింది.

1970 ప్రాంతంలో ఉత్తరాంచల్ లోని ఘర్వాల్ జిల్లా లోని గోపటేశ్వర్ అనే గ్రామంలో అడవుల నరికివేతకు వ్యతిరేకంగా నిరక్షరాస్యులైన చాందీ ప్రసాద్ బిట్టా అనే సాధారణ మహిళ తన గ్రామ ప్రజలను చైతన్యపరుస్తూ ప్రారంభించిన నిరసనే పర్యావరణ వాదానికి తొలిమెట్టు గా చెప్పవచ్చు. తరువా త ఉత్తర భారతంలో అడవుల సంరక్షణ కోసం ఎస్. బహుగుణ నేతృత్వంలో చిప్కో ఉద్యమం సాగిన సంగతి తెలిసిందే. మహిళల్లో చిప్కో ఉద్యమం చైతన్యం కలిగించింది. చిప్కో ఉద్యమం మాదిరిగానే నార్వే దేశ పర్యావరణ వేత్త వాంగరీమాతై గ్రీన్‌బెల్ట్ ఉద్యమం చేపట్టి 30 సంవత్సరాల పాటు మహిళల్లో చైతన్యం కలిగించి 3 కోట్ల మొక్కలు నాటించారు. దేశంలో పర్యావరణ సంరక్షణ కోసం పనిచేసే ప్రభుత్వేతర సంస్థలు అనేకం ఉన్నాయి. చెట్లను, అడవులను పరిరక్షించుకోవడం ఎంతో అవసరం. చెట్లు భూసారాన్ని కాపాడుతాయి. సూర్యరశ్మిని అడ్డుకుంటాయి.

నేల పొడిబారి ఎడారి కుండా రక్షిస్తాయి. బొగ్గుపులుసు వాయువులను పీల్చుకుని భూమి ఉష్ణోగ్రతలు అంటే భూతాపం పెరగకుండా చూస్తాయి. వరదలను నియంత్రిస్తాయి.భూగర్భజలాలు పెరిగేలా సహకరిస్తాయి. అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం వల్ల వర్షాలు తగ్గి పర్యావరణంలో అనేక మార్పులు వస్తున్నాయి. 33 శాతం ఉండాల్సిన అడవుల విస్తీర్ణం మనకు 13 శాతం కూడా ఉండడం లేదు. 50 సంవత్సరాల వయస్సు గల ఒక చెట్టు అందించే సేవల విలువ ఎంతో లెక్కగడితే మనం చెట్లు విలువ గమనించగలుగుతాం. పరోక్ష ఉపయోగాలు తెలుసుకోగలుగుతాం.50 సంవత్సరాల్లో ఒక చెట్టు నుంచి 2.50 లక్షల విలువైన ప్రాణవాయువు, ఆక్సిజన్ ఉత్పత్తి లభిస్తుంది. పక్షులు, చిన్న జంతువులు, కీటకాలు, వల్ల అందించే ఉపయోగం విలువ 2.50 లక్షల విలువ చేస్తుందని చెబుతున్నారు. గాలిలో తేమ నియంత్రణ, నీటిని శుభ్రం చేయడం వల్ల 3 లక్షల విలువైన ప్రయోజనం కలుగుతుంది.ఒక చెట్టును నరకడం వల్ల పర్యావరణ సమతుల్యతకు రూ.15.70 లక్షల విలువ నష్టమవుతుంది. మొత్తం మీద ఒక చెట్టు నిజమైన విలువ మొత్తం రూ. 16 లక్షలు అవుతుందని తెలుసుకోవాలి. వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు 50 ఏళ్లకు పైబడిన చెట్లను నరకరాదని 2012లో ఒక నిబంధన ప్రభుత్వాల నుంచి వెలువడింది. దేశంలో చెట్లను పరిరక్షించే చట్టం 1994లో అమలులోకి వచ్చింది. క్రీస్తుపూర్వం 268 లోనే అశోకుడు చెట్లు నాటించాడని శాసనాలు చెబుతున్నాయి.

# షడ్రుచుల సమ్మేళనం 'ఉగాది



తెలుగువారికి ఎంతో ఇష్టమైన ఉగాది పండుగకు ఆ పేరెలా వచ్చిందో తెలుసా? ఉగాది పండుగ జరుపుకోవడం వెనుక ఉన్న పురాణ కథను ఎప్పుడైనా విన్నారా? ఉగాది రోజు మాత్రమే చేసే ఉగాది పచ్చడి, పంచాంగ శ్రవణం విశిష్టతను గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

ఉగాది అంటే యుగానికి ఆది అని అర్థం. అందుకే ఈ పండుగకు యుగంఆది యుగాది లేదా ఉగాది అని పేరు వచ్చింది. తెలుగు పంచాంగం ప్రకారం వచ్చే చైత్ర శుద్ధ పాడ్యమి నాడు కృత యుగం ప్రారంభమైంది కాబట్టి ఆనాటి నుంచి చైత్రశుద్ధ పాడ్యమి రోజున మనం ఉగాదిగా జరుపుకుంటాం. కాలక్రమేణా అదే ఉగాది పండుగ అయింది.

ఉగాది పండుగ వెనుక ఉన్న పురాణ గాధ

శ్రీ మహావిష్ణువు వేదాలను అపహరించిన సోమకుని వధించి ఆ వేదాలను బ్రహ్మ దేవునికి అప్పగించిన శుభ తరుణాన్ని పురస్కరించుకొని విష్ణువు ప్రీత్యర్థం 'ఉగాది' పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వచ్చిందని పురాణప్రతీతి.

**సృష్టికి ఆది ఉగాది**

అలాగే చైత్ర శుక్ల పాడ్యమి నాడు ఈ విశాల విశ్వాన్ని బ్రహ్మ దేవుడు సృష్టించాడు కాబట్టి బ్రహ్మ సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపబడుతుందని కూడా పెద్దలు అంటారు.

ప్రకృతి పండుగ ఉగాది పండుగ

వసంత ఋతువు ప్రారంభంలో వచ్చే ఈ ఉగాది పండుగ ప్రధానంగా ప్రకృతి పండుగ. శిశిరంలో ఆకులు రాలిపోయి మోడుగా మారిన చెట్లన్నీ వసంతం రాగానే కొత్త చిగుళ్లు తొడిగి ప్రపంచమంతా పచ్చగా మారి ప్రకృతి కాంత పరవశించే సమయంలో జరుపుకునే పండుగ ఈ ఉగాది.

**ఉగాది పండుగ శోభ**

ఉగాది పండుగ రోజు వేకువనే నిద్ర లేచి అభ్యంగన స్నానం చేసి నూతన వస్త్రాలు ధరించాలి. మామిడి తోరణాలు, పూల మాలలతో ఇంటి గుమ్మాలను అలంకరించాలి. పూజామందిరాన్ని శుభ్రం చేసుకుని గణపతి, లక్ష్మీదేవిని, ఇష్టదైవాన్ని, కుల దైవాన్ని ప్రతిష్ఠించుకోవాలి. దీపారాధన చేసి అష్టోత్తర శతనామాలతో ఇష్టదైవాన్ని పూజించాలి. ఈసారి ఉగాది ఆదివారం వచ్చింది కాబట్టి ఈ రోజు సూర్యునికి అర్ఘ్యం ఇవ్వడం, ఆదిత్య హృదయం పారాయణ చేయడం వలన మంచి ఆరోగ్యం చేకూరుతుందని విశ్వాసం.

**షడ్రుచుల ఉగాది పచ్చడిలో అంతరార్థం**

ఉగాది పండుగలో ప్రధానమైనది ఉగాది పచ్చడి. తీపి, కారం, చేదు, పులుపు, వగరు, ఉప్పు వంటి షడ్రుచుల సమ్మేళనమే ఈ ఉగాది పచ్చడి. ఇందులో తీపి కోసం బెల్లం, వగరు కోసం అప్పుడే వస్తున్న లేత మామిడి పిందెలు, పులుపు కోసం చింతపండు, రుచి కోసం ఉప్పు, చేదు కోసం లేత వేప పువ్వులు, కారం కోసం పచ్చి మిరపకాయలు వేసి ఈ ఉగాది పచ్చడిని తయారు చేస్తారు. ఇలా పచ్చడి చేసుకోవడం వెనుక గల అంతరార్థం ఏమిటంటే ఈ సంవత్సరమంతా మన జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను సమానంగా స్వీకరించగల స్థిత ప్రజ్ఞతను సాధించడమే! ఉగాది పచ్చడిని దేవుని వద్ద ఉంచి పూజ చేసి, పిండి వంటలు, మహా నైవేద్యం సమర్పించాలి. అనంతరం కుటుంబ సభ్యులంతా మొదటగా ఉగాది పచ్చడి స్వీకరించాలి. అనంతరం బంధుమిత్రులతో కలిసి విందు భోజనాన్ని ఆరగించాలి.

**ఉగాది పచ్చడిలోని శాస్త్రీయత**

మన పండుగలు, ఆచారాలు సంప్రదాయాల వెనుక ఎంతో శాస్త్రీయత దాగి ఉంటుంది. ఆరోగ్యపరంగా చూస్తే వసంత ఋతువు ప్రారంభంలో వచ్చే కొన్ని రకాల వ్యాధులకు విరుగుడు ఈ వేపపువ్వు వేసి చేసిన ఉగాది పచ్చడి.

**వసంత ఋతువుకు శోభనిచ్చే కోకిల గానం**

మామిడి చెట్టుకు కొత్తగా వస్తున్న మావి చిగురులు తిని కమ్మగా గానం చేసే కోయిల గానం వసంత ఋతువు ఆరంభాన్ని తెలుపుతుంది.

సకల పాపహరణం పంచాంగ శ్రవణం

ఇక ఉగాది సాయంత్రం తెలుగు రాష్ట్రాలలోని అన్ని ఆలయాల్లో పంచాంగ శ్రవణం కన్నుల పండుగగా జరుగుతుంది. పంచాంగ శ్రవణం ద్వారా నూతన సంవత్సరంలో గ్రహగతులు ఎలా ఉన్నాయి, దేశంలో పంటలు ఎలా పండుతాయి, వర్షాలు ఎలా కురుస్తాయి, దేశంలో యుద్ధాలు వంటివి జరిగే అవకాశాలు ఉన్నాయా వంటివి తెలుసుకోగలుగుతాం. అలాగే మన వ్యక్తిగత గోచార ఫలితాలు, గ్రహగతులు వంటి విషయాలను కూడా తెలుసుకోగలుగుతాం. ఇలా తెలుసుకోవడం వలన ఏవైనా గ్రహాలకు పరిహారం చేయించాల్సి వచ్చినా ముందుగా చేయించుకోవడం వల్ల గ్రహగతుల వలన కలిగే బాధల నుంచి ఉపశమనం పొందవచ్చు.

**ఆకట్టుకునే కవి సమ్మేళనం**

ఇక మన తెలుగు రాష్ట్రాలలో ఉగాది పండుగ రోజు సాయంత్రం కవి సమ్మేళనం అద్భుతంగా జరుగుతుంది. ఈ రోజున కవులను, పండితులను ప్రభుత్వం వారు తగు రీతిలో సత్కరిస్తారు. ఇక అష్టావధానం, శతావధానం, సహస్రావధానం వంటి కార్యక్రమాలు కూడా కన్నుల పండుగగా, వీనులవిందుగా జరుగుతాయి. శ్రీనివాసుని సన్నిధిలో కొలువు

తిరుమల శ్రీనివాసుని ఆలయంలో ఈరో ఉగాది కొలువును ప్రత్యేకంగా నిర్వహిస్తారు.

పండుగలు, సంప్రదాయాలు మర్చిపోవద్దుపండుగలు మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలు. అంతేకాదు పండుగ పది గండాలను పోగొడుతుందని పెద్దలు అంటారు. మనకు ఉన్నంతలో ప్రతి పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవడం ద్వారా మన పిల్లలకు ఏ పండుగ ఎలా జరుపుకోవాలో తెలపాలి. మన భావితరాలకు మన సంస్కృతి సంప్రదాయాలను భద్రంగా అందించాలి. ఈ ఉగాది అందరి ఇంట ఆనందాలు నింపాలని కోరుకుంటూ మరోసారి అందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు.

తెలుగు ప్రజల కాలపట్టిక ప్రకారం నూతన సంవత్సరాది ఉగాది. ఇది చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వస్తుంది. ఉగాది అనే పదం "యుగాది" నుండి ఉద్భవించింది, దీని అర్థం "యుగానికి ఆది" లేదా కొత్త సంవత్సరానికి ఆరంభం. పురాణాల ప్రకారం, బ్రహ్మదేవుడు సృష్టిని ఈ రోజున ప్రారంభించాడని నమ్ముతారు. శాలివాహన చక్రవర్తి ఈ రోజున పట్టాభిషేకం చేయించుకున్నాడన్న చారిత్రక వాదన కూడా ఉంది. ఉగాది రోజున పంచాంగ శ్రవణం చేయడం ఒక ముఖ్యమైన ఆచారం, దీనివల్ల భవిష్యత్తులో ఎదురయ్యే పరిస్థితులను తెలుసుకోవచ్చని మన పురాతన గ్రంథాలు చెబుతున్నాయి.

**ఉగాది పండుగ వెనుక కథ**

పురాణాల ప్రకారం, మత్స్యావతారం ధరించిన విష్ణువు, సోమకాసురుడి చెర నుంచి వేదాలను రక్షించి బ్రహ్మదేవునికి అప్పగించిన రోజుగా ఉగాదిని భావిస్తారు. అలాగే, ఈ రోజున వసంత రుతువు ప్రారంభమవుతుంది. ప్రకృతి మొత్తం కొత్త దుస్తులు ధరించినట్లు పచ్చదనంతో కళకళలాడుతుంది. కొత్త ఆరంభానికి సూచకంగా చెట్టుకు కొత్త ఆకులు వస్తాయి, మామిడి చెట్లు ముక్కలతో, వేప చెట్లు పువ్వులతో ప్రకృతి అందాన్ని మరింత పెంచుతాయి. అందుకే ఉగాది పండుగను కొత్త ఆశయాల ప్రారంభ దినంగా భావిస్తారు. ఉగాది పచ్చడి ప్రత్యేకత ఏమిటంటే, ఇది షడ్రసాల సమ్మేళనం. ఇది మన జీవితంలో ఎదురయ్యే అనేక అనుభవాలను ప్రతిబింబిస్తుంది. ఇందులోని ప్రతి పదార్థం ఒక ప్రత్యేక భావానికి ప్రతీకగా నిలుస్తుంది. బెల్లం తీపిని సూచిస్తూ ఆనందాన్ని తెలియజేస్తుంది. వేప పువ్వు చేదుగా ఉండి, జీవితంలోని కష్టనష్టాలను సూచిస్తుంది. ఉప్పు జీవితం సాగించేందుకు అవసరమైన ఉత్సాహానికి సంకేతం. చింతపండు పులుపుగా ఉండి, మనం తెలివిగా వ్యవహరించాల్సిన పరిస్థితులను గుర్తుచేస్తుంది. పచ్చి మామిడి వగరు రుచి కలిగి ఉండటం, కొత్త సవాళ్లను సూచిస్తుంది. కారం మనకు సహనం కోల్పోయే విధమైన పరిస్థితులను సూచిస్తుంది. ఉగాది రోజున తెలుగువారు కొత్త దుస్తులు ధరించి, దేవాలయాలను దర్శించి ప్రత్యేక పూజలు చేస్తారు. ఇంటిని మామిడి తోరణాలతో అలంకరించడం, రంగవల్లులు వేయడం ఆనవాయితీ. ఈ రోజున భవిష్యత్తును శ్రద్ధగా ఆలోచిస్తూ కొత్త ఆశయాలతో జీవితం ప్రారంభించేందుకు ప్రజలు సంకల్పిస్తారు. అలాగే, కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, కవితల పోటీలు, సంగీత కచేరీలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మరాఠీలు 'గుడిపద్వా'గా, తమిళులు 'పుత్తాండు'గా, మలయాళీలు 'విషు'గా, బెంగాలీలు 'పోయ్ లా బైశాఖ్'గా ఈ పండుగను జరుపుకోవడం విశేషం. ఈ విధంగా ఉగాది ఉత్సవం తెలుగు సంస్కృతి మరియు సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రదర్శిస్తుంది.

తెలుగు రాష్ట్రాల ప్రజలకు అత్యంత ముఖ్యమైన పండుగలలో ఉగాది ఒకటి. ఈ పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది ఉగాది పచ్చడి, పంచాంగ శ్రవణం. ఇవొక్కటే కాదు. ఉగాది రోజున తప్పక చేయాల్సిన పనులు ఎన్నో ఉన్నాయి.

తెలుగు పంచాంగం ప్రకారం తెలుగు ప్రజలు కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టేది ఉగాది పండగతోనే. అందుకే ఈ పండుగకు ఎంతో ప్రాధాన్యత ఉంది. పురాణాల ప్రకారం చైత్రశుద్ధ పాడ్యమినాడే ఈ సృష్టి ప్రారంభమైందని నమ్ముతారు. శాలివాహన శకం మొదలైంది కూడా ఉగాది రోజు నుంచే. ఈ పండగను తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక ప్రజలు ఉగాది పేరుతోనే జరుపుకుంటారు. అలాగే మహారాష్ట్ర, గోవాల్లో గుడిపడ్వా పేరుతో నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతారు.

వసంత కాలంలో వచ్చే ఉగాదిని యుగాది అని కూడా అంటారు. అంటే కొత్త యుగానికి ఆరంభం అని అర్థం. చాంద్రమాన క్యాలెండర్ ప్రకారం ఈ సారి ఉగాది మార్చి 30వ తేదీన జరుపుకోనున్నారు. ఈ సారి తెలుగు వారు శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అడుగుపెడుతున్నారు. ఈ రోజున తెలుగువారంతా వేకువజామునే నిద్రలేచి ఇళ్లు, వాకిళ్లు శుభ్రపరచుకుంటారు. ఇంటిల్లిపాదీ తలస్నానం చేసి కొత్త బట్టలను ధరిస్తారు. ప్రతి తెలుగు లోగిలి మామిడి తోరణాలతో వెలిగిపోతూ ఉంటుంది. ఇష్టదేవతలకు పూజల చేసి రకరకాల పిండివంటకాలు చేసుకుని ఉగాది పండగనాడు తెలుగువారు ఉల్లాసంగా, సంతోషంగా గడుపుతారు. ముఖ్యంగా ఉగాది పచ్చడి తినకుండా, కొత్త ఏడాదిలో తమ భావి జీవితం ఎలా ఉంటుందో చెప్పే పంచాంగా శ్రవణం వినకుండా ఈ పండగ పూర్తి కానే కాదు.

ఉగాది పచ్చడిలోని షడ్రుచులు (ఆరు రుచులు) జీవితంలో ఎదురయ్యే వివిధ అనుభవాలకు సంకేతాలు. కొత్త ఏడాదిలో అడుగుపెట్టిన తర్వాత మంచి, చెడు ఇలా ప్రతి అనుభవాన్ని సమానంగా స్వీకరిస్తూ ముందుకెళ్లాలనేదే ఉగాది పచ్చడి తినడం వెనక ఉన్న పరమార్థం.

ఉగాది పచ్చడిని తప్పకుండా కుటుంబసభ్యులతో కలిసి తినాలని పురాణాలు చెబుతున్నాయి. మామిడికాయ, చింతపండు, బెల్లం, వేపపువ్వు, ఉప్పు, కారం కలిపి ఉగాది పచ్చడిని తయారుచేస్తారు.

బ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించిన రోజునే కొత్త పనులు మొదలుపెడితే శుభం చేకూరుతుందని ప్రజల విశ్వాసం. యుగానికి నాంది పలికిన ఈ రోజునే శ్రీ మహావిష్ణువు మత్స్యావతారమెత్తి వేదాలను సోమకుడి నుంచి రక్షించి బ్రహ్మదేవుడికి ఇచ్చారని పురాణాలు చెబుతున్నాయి.

ఉగాది రోజున కుటుంబసమేతంగా పంచాంగ శ్రవణం వినడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సారి తెలుగువారు అడుగుపెడుతున్న శ్రీ విశ్వావసు నామ సంవత్సరం విశ్వానికి సంబంధించినది. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఈ సంవత్సరం అన్ని రంగాల వారికి శుభసూచకం. కరవు కాటకాలు లేకుండా ప్రతి ఒక్కరూ భోగభాగ్యాలతో తులతూగుతారని, పంటలు బాగా పండేలా వాతావరణం అనుకూలిస్తుందని పంచాంగ నిపుణులు భావిస్తున్నారు.

తెలుగు పంచాంగం ప్రకారం, ప్రతి ఏడాది ఛైత్ర మాసం శుక్ల పక్షం పాడ్యమి తిథి నాడు తెలుగు నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. ఈ ఏడాది మార్చి 30వ తేదీ ఆదివారం రోజున ఉగాది పండుగ జరుపుకోనున్నారు. ఈసారి వచ్చే ఏడాదిని శ్రీ విశ్వావసు నామ సంవత్సరం అంటారు. అంటే దీనర్థం విశ్వానికి సంబంధించింది. ఈ కాలంలో ఆదాయం పుష్కలంగా లభించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈ కొత్త ఏడాదిలో అనేక మందికి శుభ ఫలితాలు రానున్నాయి. ముఖ్యంగా వ్యాపారులకు మంచి లాభాలు వచ్చే అవకాశం ఉంది. మీ కుటుంబ జీవితంలోనూ సంతోషంగా ఉంటుంది. దేశాల మధ్య వైరం, యుద్ధ వాతావరణం నుంచి ఉపశమనం లభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పండితులు చెబుతున్నారు. ఈ సందర్భంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సరం గురించి, ఉగాది పండుగ ప్రాముఖ్యత గురించి కొన్ని ఆసక్తికరమైన విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం...

శుభ ముహూర్తం..

ఛైత్ర శుద్ధ పాడ్యమి తిథి రోజున 30 మార్చి 2025 ఆదివారం రోజున ఉగాది పండుగను జరుపుకోనున్నారు. ఈరోజున శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ప్రారంభం కానుంది. ఈ పండుగ వేళ ఉదయం 5 గంటల నుంచి ఉదయం 7:30 గంటల వరకు పూజ చేసుకునేందుకు శుభప్రదంగా ఉంటుంది. అంతేకాదు ఉదయం 9 గంటల నుంచి ఉదయం 11:30 గంటలకు కొత్త బట్టలు ధరించి.. ఉగాది పచ్చడి తయారు చేసుకుని తినడానికి శుభ సమయం అని పండితులు చెబుతున్నారు. అంతేకాదు ఉగాది రోజున ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 3 గంటల మధ్యలో పసుపు, బెల్లం, చింతపండు, బంగారం, వెండి తదితర శుభప్రదమైన వస్తువులను కొనుక్కోవచ్చు.

శాస్త్రాల ప్రకారం, "ఉగ" అంటే నక్షత్ర గమనం లేదా జన్మ, ఆయుష్ అనే అర్థాలు కూడా ఉన్నాయి. వీటికి ఆది ఉగాది. అంటే విశ్వంలోని జీవకోటి రాశుల ఆయుష్షుకు తొలి రోజు ఉగాది. ఇంకో కథనం ప్రకారం, 'యుగం' అంటే రెండు లేదా జంట అని అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయణాల మధ్య సంయుతం యుగం(ఏడాది)కాగా, ఈ యుగానికి ఆది ఉగాది అవుతుందని పండితులు చెబుతున్నారు. అంతేకాదు ఉగాది నుంచే వసంత ఋతువు ప్రారంభమవుతుంది. పురాణాల ప్రకారం, నారదుడి 60 మంది పిల్లలు 60 సంవత్సరాలుగా కాలచక్రంలో తిరుగుతుంటారని విష్ణువు వరం ఇస్తారు. ఆ 60 మంది పిల్లలే తెలుగు సంవత్సరాలని చెబుతారు. శ్రీ విశ్వవాసు నామ సంవత్సరం 39వది. ఈ సమయంలో విశేష ధనం లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. ఇవి ప్రభవ, విభవ, శుక్లా ఇలా ప్రారంభమై, చివరకు అక్షయ సంవత్సరంతో ముగిసిపోతాయి.

పురాణాల ప్రకారం విశ్వావసు అంటే ఒక గంధర్వుడి పేరు. ఒక సంగీతకారుడిగా పండితులు చెబుతున్నారు. అంతేకాదు ఈ విశ్వావసును కబంధుడు అని కూడా పిలుస్తారు. కబంధుడు అంటే ఒక రాక్షసుడి పేరు. విశ్వవాసు శాపం వల్ల గంధర్వుడు కబంధుడిగా మారిపోయాడు. రామాయణంలో కబంధుని ప్రస్తావన వస్తుంది.

పురాణాల ప్రకారం, ఛైత్ర మాసం శుక్ల పక్షం శుద్ధ పాడ్యమి తిథి నాడు అంటే ఉగాది రోజున సృష్టి ప్రారంభమైనట్లు పండితులు చెబుతారు. వేదాలను తస్కరించిన సోమకుడిని హతమార్చి మత్స్యావతారంలో ఉండే విష్ణువు వేదాలను బ్రహ్మ దేవుడికి అప్పగించిన శుభ తరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం "ఉగాది"ఆచరణలోకి వచ్చిందని చాలా మంది నమ్ముతారు. ఛైత్ర శుక్ల పాడ్యమి తిథి నాడే ఈ విశాల ప్రపంచాన్ని బ్రహ్మదేవుడు సృష్టించినట్లు పండితులు చెబుతారు. అందుకే సృష్టి ఆరంభానికి సంకేతంగా ఉగాది పండుగను జరుపుకుంటారు. ఉగాది పండుగ వేళ శిశిర ఋతువుకు వీడ్కోలు పలికి.. వసంత ఋతువుకు స్వాగతం పలుకుతాం. ఈ సమయంలోనే చెట్లు చిగురించడం ప్రారంభమవుతాయి. కోయిల రాగాలు వినిపిస్తాయి. తెలుగు వారి నూతన సంవత్సరం కూడా ఉగాది నుంచే ప్రారంభమవుతుంది. అందుకే దీన్ని తెలుగు వారి తొలి పండుగ అంటారు. ఈ పవిత్రమైన రోజున రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఉదయాన్నే తలస్నానం చేసి, ఇంటిని మామిడాకులతో అలంకరించి, కొత్త బట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు.

**ఉగాది పచ్చడి రుచులలో దాగి ఉన్న ఆరోగ్య రహస్యాలు !**

%ఖస్త్రుుఎఅ% : కొత్త సంవత్సరానికి నాంది పలుకుతూ, ఆధ్యాత్మికతను పెంపొందించుకునే పండుగ ఉగాది. ఈ పండుగ రోజు చేసుకునే ఉగాది పచ్చడి షడ్రుచులతో కూడి ఆరోగ్యానికి మేలు చేస్తుందట. షడ్రుచుల కలయిక.. మనలోని భావోద్వేగాలకు ప్రతీక ఈ పచ్చడి. ఉగాది పండగ రోజున ప్రతీ ఒక్కరు ఉగాది పచ్చడిని సేవించడం ఆనవాయితీ. పంచాంగ శ్రవణం ద్వారా గ్రహాల ప్రభావాన్ని అర్థం చేసుకోవాలని శాస్త్రాలు చెబుతున్నాయి. ఉగాది పచ్చడి ఈ పండుగకు గుండెకాయ. బెల్లం (తీపి), చింతపండు (పులుపు), ఉప్పు, వేపపుష్పం (చేదు), మామిడికాయ (వగరు), మిరియాలు (కారం) కలిపి రుచుల సమ్మేళనంగా తయారవుతుంది. ఇది జీవితంలోని ఆరు రుచులను సూచిస్తుంది. కొత్త ఏడాదిలో సుఖదుఃఖాలను సమతుల్యంగా స్వీకరించే సందేశం ఇస్తుందని హైదరాబాద్‌కు చెందిన సాంస్కృతిక నిపుణుడు చెప్పారు. ఆయుర్వేద నిపుణుల ప్రకారం, వేపపుష్పం రక్తశుద్ధి చేస్తుంది, చింతపండు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, మామిడి విటమిన్ సి అందిస్తుంది. వసంత ఋతువులో వచ్చే వ్యాధులను నివారించడానికి ఇది సహజ ఔషధంగా పనిచేస్తుంది.

వేపపుష్పం ప్రత్యేకంగా తినడం కూడా సంప్రదాయంలో భాగం. చేదు రుచి ఉన్నా, ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. డయాబెటిస్, చర్మ సమస్యలను తగ్గిస్తుందని విజయవాడకు చెందిన ఆయుర్వేద వైద్యుడు ఒకరు వివరించారు. అలాగే, కొత్త మామిడికాయలతో చేసే పులుసు లేదా పచ్చడి కూడా ఉగాది రోజు తప్పనిసరి. ఇది శరీరానికి చల్లదనాన్ని, విటమిన్లను అందిస్తుంది. స్థానికంగా, ఈ సంప్రదాయం పట్ల ఉత్సాహం స్పష్టంగా కనిపిస్తుంది. ప్రతి ఏడాది ఉగాది పచ్చడి తినకపోతే ఏదో తప్పినట్టు అనిపిస్తుంది. నేటి యువత కూడా ఈ రుచుల వెనుక ఉన్న శాస్త్రీయతను గుర్తిస్తోంది. వేప చేదుగా ఉంటుంది. కానీ దాని ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే ఆశ్చర్యం వేస్తుందని బెంగళూరుకు చెందిన ఐటీ ఉద్యోగి ఒకరు అన్నారు. ఈ ఉగాది, కేవలం ఆచారాల కోసం కాక, ఆరోగ్యం కోసం కూడా ఈ రుచులను ఆస్వాదించండి. సంప్రదాయం ఆధునికతను కలుసుకునే ఈ క్షణం, కొత్త ఏడాదిని సమతుల్యంగా ప్రారంభించే సందేశాన్ని అందిస్తుంది. కాగా, చాంద్రమానం అనుసరించే తెలుగువారి సంవత్సరాది ఉగాది. సంస్కృత పదమైన 'యుగాది' కాలక్రమంలో 'ఉగాది' అయింది. 'ఉ' అంటే నక్షత్రం, 'గ' అంటే గమనం. అలా ఉగాది చాంద్రమాన నక్షత్ర గమనంతో రూపుదిద్దుకున్నదనేది ఖగోళ, జ్యోతిష శాస్త్ర ప్రమాణం. ఇదే విషయాన్ని హేమాద్రి పండితుడు 'చతుర్వర్గ చింతామణి' గ్రంథంలో ప్రస్తావిస్తూ%ొా% బ్రహ్మ సృష్టిని ప్రారంభించిన రోజుగా దీన్ని పేర్కొన్నాడు. అఖండ దేవుడు తన 'స్మృతి కౌస్తుభం' గ్రంథంలో "చాంద్రమాన సంవత్సరంలోని తొలి మాసమైన చైత్రమాసంలో%ొా% తొలి తిథి అయిన పాడ్యమి– ఉగాది" అని తెలిపాడు. ఈ రోజునుంచి వసంత ఋతువు ఆరంభమవుతుంది.



# గుజరాత్‌దే గెలుపు.. బోణీ కొట్టిన టైటాన్స్..







ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ అదిరిపోయే బోణీ కొట్టింది. తమ తొలి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌పై పోరాడిన గుజరాత్...మలి పోరులో మాజీ చాంపియన్ ముంబై ఇండియన్స్‌ను మట్టికరిపించింది. సొంతగడ్డపై సమిష్టి ప్రదర్శన కనబరుస్తూ ఈసీజన్‌లో తొలి విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ అదిరిపోయే బోణీ కొట్టింది. తమ తొలి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌పై పోరాడిన గుజరాత్%ౌ%మలి పోరులో మాజీ చాంపియన్ ముంబై ఇండియన్స్‌ను మట్టికరిపించింది. సొంతగడ్డపై సమిష్టి ప్రదర్శన కనబరుస్తూ ఈసీజన్‌లో తొలి విజయాన్ని ఖాతాలో వేసుకుంది. సాయి సుదర్శన్ సాధికారిక అర్ధసెంచరీతో పోరాడే స్కోరు అందుకున్న టైటాన్స్.. నిలకడైన బౌలింగ్‌తో ముంబైని కట్టడి చేసింది. ప్రసిద్ధ్ కృష్ణ, సిరాజ్ విజృంభణతో గుజరాత్ భారీ విజయాన్ని అందుకుంది. అహ్మదాబాద్: గుజరాత్ టైటాన్స్ జూలు విదిల్చింది. శనివారం సొంతగడ్డపై ఆఖరి వరకు ఆసక్తికరంగా సాగిన మ్యాచ్‌లో గుజరాత్ 36 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌పై ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 196/8 స్కోరు చేసింది. ఓపెనర్ సాయి సుదర్శన్(41 బంతుల్లో 63, 4ఫోర్లు, 2సిక్సలు) అర్ధసెంచరీకి తోడు బట్లర్(39), కెప్టెన్ గిల్(38) రాణించారు. ముఖ్యంగా గత సీజన్ ఫామ్‌ను తిరిగి కొనసాగిస్తూ సుదర్శన్ అహ్మదాబాద్‌లో గత ఆరు ఇన్నింగ్స్‌లో ఐదు అర్ధసెంచరీలు సాధించాడు. హార్దిక్‌పాండ్యా(2/29) రెండు వికెట్లు తీశాడు. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన ముంబై 160/6 స్కోరు చేసింది. ప్రసిద్ధ్ కృష్ణ(2/18), సిరాజ్(2/34) ముంబై పతనంలో కీలకమయ్యారు. పిచ్ పరిస్థితులను తమకు అనుకూలంగా మలుచుకుంటూ అటు పేసర్లతో పాటు స్పిన్నర్లు రాణించడంతో గుజరాత్ విజయం నల్లేరు నడక అయ్యింది. ప్రసిద్ధ్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.మొదట టాస్ గెలిచిన ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్యా..గుజరాత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. ఓపెనర్లు సుదర్శన్, గిల్..గుజరాత్‌కు మెరుగైన శుభారంభం అందజేశారు. గిల్ బౌండరీల ఖాతా తెరువగా, సుదర్శన్..బౌల్ట్ వేసిన ఇన్నింగ్స్ 3వ ఓవర్‌లో రెండు ఫోర్లతో టచ్‌లోకి వచ్చాడు. బౌలింగ్ మార్పుగా వచ్చిన ముజిబ్ ఐదో ఓవర్‌లో సుదర్శన్ ఓ ఫోర్, సిక్స్‌తో చెలరేగితే..గిల్ ఫోర్ అరుసుకోవడంతో 15 పరుగులు వచ్చి చేరాయి. అదే దూకుడు కొనసాగిస్తూ చాహర్ బౌలింగ్‌లో గిల్ సిక్స్, ఫోర్ కొట్టడంతో పవర్‌ప్లే ముగిసే సరికి ముంబై వికెట్ కోల్పోకుండా 66 పరుగులు చేసింది.ఈ సీజన్‌లో పవర్‌ప్లేలో ఒక జట్టు వికెట్ కోల్పోకపోవడం ఇది తొలిసారి. పవర్‌ప్లే తర్వాత ఇన్నింగ్స్ మందగించగా, హార్దిక్ 9వ ఓవర్‌లో నమన్ క్యాచ్ ద్వారా గిల్ ఔట్ కావడంతో తొలి వికెట్‌కు 78 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఆ తర్వాత బట్లర్ వచ్చి రావడంతోనే సిక్స్, ఫోర్‌తో విరుచుకుపడ్డాడు. సుదర్శన్, బట్లర్‌ర వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలతో స్కోరుబోర్డును ముందుకు నడిపించారు. ఇన్నింగ్స్ జోరందుకుంటున్న తరుణంలో బట్లర్‌ను ఔట్ చేయడం ద్వారా గుజరాత్‌కు ముజిబ్ బ్రేక్‌లు వేశాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా..సుదర్శన్ సమయోచితంగా వ్యవహరిస్తూ అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. 50 పరుగుల తేడాతో చివరి ఆరు వికెట్లు కోల్పోయింది. షారుఖ్(9), సుదర్శన్, తెవాటియా(0), రూథర్‌ఫర్డ్(18), రషీద్‌ఖాన్(6), సాయికిషోర్(1) వెంటవెంటనే ఔటయ్యారు.



ముంబై ఢీలా:

లక్ష్యఛేదనలో ముంబైకి ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. సిరాజ్ తొలి ఓవర్‌లో ఓపెనర్ రోహిత్‌శర్మ(8) క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. స్వింగ్‌ను సరిగ్గా అర్థం చేసుకోని రోహిత్ తొలి వికెట్‌గా వెనుదిరిగాడు. రికల్టన్(6)కూడా సిరాజ్‌కు వికెట్ ఇచ్చుకున్నాడు. దీంతో 35 పరుగులకే ముంబై ఓపెనర్లను కోల్పోయింది. ఈ దశలో తిలక్‌వర్మ(39), సూర్యకుమార్(48) ఆదుకునే ప్రయత్నం చేశారు. వీరిద్దరు మూడో వికెట్‌కు 62 పరుగులు జోడించారు. ప్రసిద్ధ్ బౌలింగ్‌లో తిలక్, సూర్య వెనుదిరిగారు. ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన రాబిన్ మింజ్(3) ఘోరంగా నిరాశపరిచాడు ఆఖర్లో కెప్టెన్ పాండ్యా(11), నమన్ ధీర్(18 నాటౌట్), సాంట్నర్(18 నాటౌట్) పోరాడినా లాభం లేకపోయింది. గుజరాత్ కట్టుదిట్టమైన బౌలింగ్‌తో సాధించాల్సిన రన్‌రేట్ అంతకంతకూ పెరగడంతో ముంబై ఓటమి ఎదుర్కొవాల్సి వచ్చింది.

సంక్షిప్త స్కోర్లు

గుజరాత్: 20 ఓవర్లలో 196/8(సుదర్శన్ 63, బట్లర్ 39, హార్దిక్ 2/29, రెహమాన్ 1/28),

ముంబై: 20 ఓవర్లలో 160/6(సూర్యకుమార్ 48, తిలక్ 39, ప్రసిద్ధ్ 2/18, సిరాజ్ 2/34)

## పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | పా | ర.రే |
|---|---|---|---|---|---|
| బెంగళూరు | 2 | 2 | 0 | 4 | 2.26 |
| లక్నో | 2 | 1 | 1 | 2 | 0.96 |
| గుజరాత్ | 2 | 1 | 1 | 2 | 0.62 |
| పంజాబ్ | 1 | 1 | 0 | 2 | 0.55 |
| ఢిల్లీ | 1 | 1 | 0 | 2 | 0.37 |
| హైదరాబాద్ | 2 | 1 | 1 | 2 | -0.12 |
| కోల్‌కతా | 2 | 1 | 1 | 2 | -0.30 |
| చెన్నై | 2 | 1 | 1 | 2 | -1.01 |
| ముంబై | 2 | 0 | 2 | 0 | -1.16 |
| రాజస్థాన్ | 2 | 0 | 2 | 0 | -1.88 |

నోట్: జ- జట్టు, మ్యా. మ్యాచ్, గె-గెలుపు, ఓ-ఓటమి, పా-పాయింట్లు, ర.రే-రన్‌రేట్

# సత్యమేవ జయతే



### ఈ ఆహారాలను తింటే మీకు గుండె పోటు అసలు రాదు.. గుండె ఆరోగ్యంగా ఉంటుంది..



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు
ప్రస్తుతం చిన్న వయస్సులో ఉన్నవారు కూడా హార్ట్ ఎటాక్ బారిన పడి ప్రాణాలు విడుస్తున్న విషయం తెలిసిందే. కోవిడ్ మహమ్మారి వచ్చి వెళ్లిన తరువాత చాలా మంది హార్ట్ ఎటాక్‌ల బారిన పడుతుండడం అందరినీ కలవర పెడుతోంది. అప్పటి వరకు యాక్టివ్‌గా, చురుగ్గా, ఆరోగ్యంగా ఉన్నవారు కూడా సడెన్‌గా గుండె పోటుతో ప్రాణాలు విడుస్తున్నారు. అయితే ఇలా సడెన్ హార్ట్ ఎటాక్ వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. కానీ కొన్ని రకాల ఆహారాలను తింటుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుందని, హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చని వారు సూచిస్తున్నారు. గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో టమాటాలు ఎంతో అద్భుతంగా పనిచేస్తాయి. టమాటాల్లో అనేక పోషకాలు ఉంటాయి.

టమాటా..

టమాటాల్లో లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ అధికంగా ఉంటుంది. ఇది గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. టమాటాలను ఏ రకంగా తరచూ తీసుకున్నా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. టమాటాల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. వీటిల్లో ఉండే విటమిన్ సి, ఇ, ఫ్లేవనాయిడ్స్, పొటాషియం గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. హార్ట్ ఎటాక్ రాకుండా నివారిస్తాయి. మీకు బ్రొకలీ తెలిసే ఉంటుంది. ఇది చూసేందుకు కాలిఫ్లవర్ మాదిరిగా ఉంటుంది. కానీ ఆకుపచ్చని గుత్తుల పువ్వులు ఉంటాయి. ఇది మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీన్ని గ్రీన్ కాలిఫ్లవర్ అని కూడా పిలుస్తారు. ఇందులో కెరోటినాయిడ్స్, ఇండోల్స్ తదితర సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ కణాలు ఉత్పత్తి కాకుండా చూస్తాయి.

దానిమ్మ పండ్లు..

బ్రొకలీలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఇ, క్యాల్షియం, విటమిన్ బి2, ఐరన్ గుండెను సంరక్షిస్తాయి. రక్తసరఫరా మెరుగు పడేలా చూస్తాయి. బ్రొకలిని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. దీని వల్ల రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. ఇక గుండె ఆరోగ్యానికి దానిమ్మ పండ్లు కూడా ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లను తింటే కొలెస్ట్రాల్ తగ్గుతుంది. వీటిల్లో ఉండే విటమిన్ బి12 ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయం చేస్తుంది. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. తరచూ దానిమ్మ పండ్లను తింటున్నా, దాని జ్యూస్‌ను సేవిస్తున్నా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. బీపీ తగ్గుతుంది.

గుమ్మడికాయలు..

గుమ్మడికాయల్లో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇది కంటి చూపును మెరుగు పరచడంతోపాటు కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే చేపలను తింటున్నా కూడా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. వీటిల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు రక్తనాళాల్లో ఏర్పడే అడ్డంకులను తొలగిస్తాయి. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. అదేవిధంగా బెర్రీలను కూడా తినాలి. చెర్రీలు, రాస్ప్ బెర్రీలు, స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీ వంటి బెర్రీ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. గుండె పోటు రాకుండా నివారిస్తాయి. అంజీర్ పండ్లను ఆహారంలో భాగం చేసుకున్నా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ఈ పండ్లలో ఉండే పోషకాలు గుండె పోటు రాకుండా అడ్డుకుంటాయి. ఇలా పలు రకాల ఆహారాలను తరచూ తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నిరోధించవచ్చు. (నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## ఈ ఆహారాలు నాచురల్ పెయిన్ కిల్లర్స్‌లా పనిచేస్తాయి.. ట్యాబ్లెట్లను వాడాల్సిన పనిలేదు..



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు
ఏదైనా చిన్న అనారోగ్య సమస్య వచ్చిందంటే చాలు.. చాలా మంది మెడికల్ షాపుకు వెళ్లి మెడిసిన్‌ను కొనుగోలు చేసి డాక్టర్ సహాయం లేకుండానే మందులను వాడుతారు. అయితే ఇలా చేయడం వల్ల అప్పటికప్పుడు ప్రయోజనం కలిగినా వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇలా స్వయంగా మందులను వాడడం అసలు మంచిది కాదు. దీర్ఘకాలంలో ఇది తీవ్ర అనారోగ్య సమస్యలను కలగజేస్తుంది. అయితే చాలా మందికి వచ్చే నొప్పులకు గాను పెయిన్ కిల్లర్లను ఎక్కువగా వాడుతుంటారు. ఇవి దీర్ఘకాలంలో కిడ్నీలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి. కిడ్నీలు డ్యామేజ్ అయ్యేలా చేస్తాయి. కనుక పెయిన్ కిల్లర్లను డాక్టర్ సలహా లేకుండా వాడకూడదు. అయితే మనకు మన ఇంట్లో లభించే కొన్ని పదార్థాలే సహజ సిద్ధమైన పెయిన్ కిల్లర్లుగా పనిచేస్తాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

పెరుగు..

పెరుగులో లాక్టోబాసిల్లస్ అసిడోఫిలస్, లాక్టోకోకస్ లాక్టిస్ అనే బ్యాక్టీరియా ఉంటుంది. ఇది మంచి బ్యాక్టీరియా. మన శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ముఖ్యంగా కడుపు నొప్పి ఉన్నవారు పెరుగును తింటే ఈ బ్యాక్టీరియా జీర్ణాశయంలో వృద్ధి చెందుతుంది. దీంతో కడుపు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు ఉన్నా కూడా పెరుగును తింటే విముక్తి లభిస్తుంది. పెరుగును ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఇది నాచురల్ పెయిన్ కిల్లర్‌గా పనిచేస్తుంది. నొప్పుల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. ఏదైనా హెర్బల్ టీని సేవిస్తున్నా కూడా నాచురల్ పెయిన్ కిల్లర్‌గా పనిచేస్తుంది. నొప్పుల నుంచి రిలీఫ్ లభిస్తుంది. గ్రీన్ టీ ఇదే జాబితాకు చెందుతుంది.గ్రీన్ టీలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి నొప్పులు తగ్గేలా చేస్తాయి. కాబట్టి మీకు ఏదైనా నొప్పి ఉంటే గ్రీన్ టీని తాగడం అలవాటు చేసుకోండి. అలాగే చెర్రీ పండ్లు కూడా నొప్పిని తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారు చెర్రీ పండ్లను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పుల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. రాత్రి పూట చెర్రీ పండ్లను తింటే చక్కగా నిద్ర పట్టడమే కాదు, నొప్పులు కూడా తగ్గిపోతాయి. అదేవిధంగా రోజూ మనం వంటల్లో వాడే పసుపు కూడా నొప్పులను తగ్గిస్తుంది. దీంట్లోనూ యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. రాత్రి పూట పాలలో పసుపు కలిపి తాగుతుంటే ఎలాంటి నొప్పి నుంచి అయినా సరే రిలీఫ్ లభిస్తుంది. పసుపు సహజసిద్ధమైన పెయిన్ కిల్లర్‌గా పనిచేస్తుంది.

చేపలు..కీళ్లు, మోకాళ్ల నొప్పులు ఉన్నవారు అల్లం రసం సేవిస్తుంటే ఎంతో మేలు జరుగుతుంది. రోజూ ఉదయం, సాయంత్రం భోజనానికి ముందు 1 టీస్పూన్ అల్లం రసం తాగుతుండాలి. అల్లంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పుల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. అల్లం రసం తాగితే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం కూడా మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. జీర్ణశక్తి పెరుగుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం తగ్గుతాయి. అలాగే చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి సహజసిద్ధమైన పెయిన్ కిల్లర్‌గా పనిచేస్తాయి. చేపలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే నొప్పులు తగ్గిపోతాయి. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎముకలకు బలాన్ని ఇస్తాయి. దీంతో మెడ, వెన్ను నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా ఆయా ఆహారాలను తీసుకుంటే భిన్న రకాల నొప్పులను తగ్గించుకోవచ్చు. దీంతో పెయిన్ కిల్లర్ ట్యాబ్లెట్లను వాడాల్సిన అవసరం ఉండదు.

## కొడంగల్ లో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లాకొడంగల్ ప్రజలు నాకు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించే శక్తినిచ్చారు
కొందరికి వాళ్ల కుర్చీ పోయిందని దుఃఖం ఉండొచ్చు.. వాళ్లను పట్టించుకోవద్దు
నేనేం చేస్తానో%ొ% ఏం చేయనో మీకంటే ఎక్కువగా ఎవరికీ తెలియదు
వక్ఫ్ బిల్లు అంశాన్ని అక్బరుద్దీన్ కంటే మొదటగా లేవనెత్తింది నేను
ఆనాటి నుంచి ఇప్పటివరకు ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ
కొడంగల్ లో ముస్లింల అభివృద్ధికి ఎమ్మెల్యే నిధుల నుంచి 25 శాతం మంజూరుచేశాం
ఒక్క సంతకంతో కొడంగల్ కు అన్నీ వస్తాయి%ొ% మీరు వెళ్లి ఎవరినో అడగాల్సిన పని లేదు
చిట్టీ రాసిస్తే చాలు నేను కొడంగల్ కు వచ్చి అన్నీ పూర్తి చేయిస్తా%ొ%అని అన్నారు..

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి





సత్యమేవ జయతే. వికారాబాద్ జిల్లా.తాండూర్ పట్టణం లోని సమద్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్షలను విరమింప చేసిన పట్నం మహేందర్ రెడ్డి గారు ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం, పండగ పవిత్రమైందని అన్నారు. ఈ మాసంలో జరుపుకునే ఇఫ్తార్ విందులలో అన్నివర్గాల ఆత్మీయ కలయిక, మతసామరస్యతను చాటుతుందన్నారు. ఏ పండుగల సారమైన శాంతి సౌభ్రత్వమే అన్నారు. అందరు కలిసి మెలసి సొదర భావంతో ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ముస్లిం ఆడపడుచులకు రంజాన్ కిట్ ను అందజేశారు. హిందు ముస్లిం సోదరులకు ముందస్తుగా ఉగాది మరియు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో
షరీఫ్ ఖాన్, యూసఫ్ ఖాన్, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కమల్ అత్తర్, మాస్కటి అలీ అబ్దుల్ రావుఫ్,ముస్తఫా పటేల్,నయీమ్ అప్పు అడ్వకేట్ ఫరీద్, సాజిద్ భాయ్,షరీఫ్, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద పటేల్,సీనియర్ నాయకులు రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయ కర్త కరణం పురుషోత్తం రావు, గడ్డలి పరిమళ రవీందర్,బీదర్ రాజశేఖర్,అబ్దుల్ ఖవి, బిర్కెట్ రఘు,శివానంద్ మడపతి,భగవాన్,సిద్ధూ అయ్యా,సంకేత్,ఆనంద్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నాగల్ గిద్ద ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





సత్యమేవజయతేబినాగల్ గిద్ద నాగలిగిద్ద మండల కేంద్రంలోని మజీద్ లో రంజాన్ పర్వదినం సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసి ఉపవాస దీక్షలు విరమింపజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి ఖేడ్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్, మోసిన్, దిగంబర్, పండరి, చింటూ నరేష్, సునీల్ పటేల్, శ్రీకాంత్, వెంకట్, యాదవ్, రహీం, మక్సుద్, సత్తార్, మైను, అలీ, మైబూబ్, అక్బర్, రషీద్ తదితరులు ఉన్నారు.

## నేపాల్ మాజీ రాజుకు భారీ జరిమానా

### మాజీ రాజు జ్ఞానేంద్ర షా పిలుపుతో కాఠ్‌మాండూలో హింసాత్మకంగా మారిన నిరసనలు

### ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు ధ్వంసం

### మాజీ రాజుకు 7,93,000 నేపాలీ రూపాయలను పరిహారంగా చెల్లించాలంటూ నోటీసులు

నేపాల్‌లో రాచరికాన్ని పునరుద్ధరించాలంటూ జరిగిన ఆందోళనలు హింసాత్మకంగా మారిన విషయం విదితమే. ఆ ఘర్షణల్లో ప్రజా ఆస్తులు ధ్వంసమైన ఘటనకు సంబంధించి మాజీ రాజు జ్ఞానేంద్ర షాకు జరిమానా విధించడం జరిగింది. జరిమానాకు సంబంధించిన నోటీసులను కాఠ్‌మాండూ మేయర్ పంపించారు.
నేపాల్‌లో దాదాపు రెండున్నర శతాబ్దాల రాచరిక పాలన 2008లో అంతమై, ప్రజాస్వామ్య పాలన ఆరంభమైంది. అయినప్పటికీ రాజకీయ అస్థిరతతో అనేక ప్రభుత్వాలు మారాయి. వీటిపై ప్రజల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో మాజీ రాజు జ్ఞానేంద్ర షా తనకు మద్దతు ఇవ్వాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు వీడియో విడుదల చేశారు.అప్పటి నుంచి రాచరిక అనుకూల ఉద్యమం రాజుకుంది. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం మాజీ రాజు జ్ఞానేంద్ర షా పిలుపు మేరకు ఆయన మద్దతుదారులు కాఠ్‌మాండూలో నిరసనలు చేపట్టారు. ఇవి హింసాత్మకంగా మారాయి. అనేక ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల విధ్వంసానికి కారణమయ్యాయి. ఈ హింసలో ఇద్దరు మృతి చెందగా, 110 మందికి పైగా గాయపడ్డారు.

## ఒక బైక్... రెండు హెల్మెట్లు.. కేంద్రం కీలక నిర్ణయం!

### ద్విచక్ర వాహన ప్రమాద మరణాలు తగ్గించేందుకు కేంద్రం చర్యలు

### ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేసే ప్రతి ఒక్కరికి రెండు ఐఎస్ఐ సర్టిఫైడ్ హెల్మెట్లతో విక్రయించాలని ఆదేశాలు



ఈ మేరకు కీలక ప్రకటన విడుదల చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దేశ వ్యాప్తంగా ఏటా 69 వేలకు పైగా ద్విచక్ర వాహన ప్రమాద మరణాలు సంభవిస్తున్నాయి. వీటిలో 50 శాతం హెల్మెట్ లేకపోవడం వల్ల జరుగుతున్నాయని గుర్తించారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ద్విచక్ర వాహన చోదకులు విధిగా హెల్మెట్ ధరించాలని ఆదేశాలు జారీ చేసింది.

ఈ క్రమంలోనే కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ద్విచక్ర వాహన విక్రేతలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అన్ని ద్విచక్ర వాహనాలను తప్పనిసరిగా రెండు ఐఎస్ఐ సర్టిఫైడ్ హెల్మెట్లతో విక్రయించాలని ప్రకటించారు.

మంత్రి ప్రకటనకు టూ వీలర్స్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (టీహెచ్ఎంఏ) సంపూర్ణ మద్దతు తెలియజేసింది. తాజా నిర్ణయంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసే ఇద్దరూ హెల్మెట్లు ధరించాల్సి ఉంటుంది. దీంతో ద్విచక్ర వాహన విక్రేతలు నూతన బైక్ కొనుగోలు సమయంలోనే రెండు హెల్మెట్‌లను విక్రయించనున్నారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతి కేసు: సీసీ టీవీ ఫుటేజి విడుదల చేసిన పోలీసులు

### అనుమానాస్పద స్థితిలో మరణించిన పాస్టర్ ప్రవీణ్ కుమార్

### రోడ్డు పక్కన విగతజీవుడిగా కనిపించిన వైనం

### దర్యాప్తు కొనసాగిస్తున్న ఏపీ పోలీసులు

సికింద్రాబాద్ కు చెందిన పాస్టర్ పగడాల ప్రవీణ్ రాజమండ్రికి వస్తుండగా అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం సంచలనం సృష్టించింది. రోడ్డు పక్కన ప్రవీణ్ రాయల్ ఎన్ ఫీల్డ్ బైకు పడిపోగా, దాని పక్కనే ఆయన మృతదేహం పడి ఉంది. అయితే, ఆయన మృతికి కారణాలు ఏంటన్నది పోస్టుమార్టంకు సంబంధించిన పూర్తి నివేదిక వచ్చిన తర్వాత చెప్పగలమని ఏపీ పోలీసులు అంటున్నారు.